Estd 1938

ఆంధ్రప్రభ

www.prabhanews.com

Journalism first!

సంపుటి: 64 • సంచిక: 7 • సోమవారం 21 జనవరి 2019 •విజయవాడ ❋ పేజీలు: 24 • వెల: 5.00 •Published from: Vijayawada | Kurnool | Hyderabad | Guntur | Rajahmundry | Visakhapatnam | Tirupati | Karimnagar | Suryapet | Anantapur | Nellore | Nizamabad

Lalithaa

లలితా జ్యువెల్లరి
మన విజయవాడలో

36 ఏళ్లకు పైగా, నగల సామ్రాజ్యంలో ఉన్నత సంప్రదాయాలతో, హస్తవాసికి ప్రతిరూపంగా నిలుస్తూ..
దక్షిణ భారతదేశంలోనే అగ్రగామిగా భాసిల్లుతున్న లలితా జ్యువెల్లరి మీ శుభాశిస్సులతో అడుగిడుతోంది.

విజయవాడలో మా కొత్త షోరూంకు సుస్వాగతం.
ప్రపంచంలోనే అతిపెద్ద షోరూంలలో ఒకటి!

Lalithaa®

ప్రారంభోత్సవంలో పాల్గొనే మా ఆత్మీయ అతిథులు



గౌ॥ శ్రీ. కేసినేని శ్రీనివాస్ (నాని) గారు,
ఎంపీ, విజయవాడ


గౌ॥ శ్రీ. కోనేరు శ్రీధర్ గారు,
మేయరు, విజయవాడ నగర పాలకసంస్థ


గౌ॥ గద్దె అనురాధ గారు,
జిల్లా పరిషత్ చైర్‌పర్సన్



గౌ॥ శ్రీ. గోకరాజు గంగరాజు గారు,
ఎంపీ, నర్సాపురం


గౌ॥ శ్రీ. గద్దె రామమోహనరావు గారు,
ఎమ్మెల్యే, విజయవాడ ఈస్ట్



గౌ॥ శ్రీ. బోండా ఉమామహేశ్వరరావు గారు,
ఎమ్మెల్యే, విజయవాడ సెంట్రల్


గౌ॥ శ్రీ. జలీల్‌ఖాన్ గారు,
ఎమ్మెల్యే, విజయవాడ వెస్ట్


గౌ॥ శ్రీ. మాగుంట శ్రీనివాసులు రెడ్డి గారు,
ఎమ్మెల్సీ


గౌ॥ శ్రీ. జాస్తి సాంబశివరావు గారు,
కార్పొరేటర్


గౌ॥ డాక్టర్ చదలవాడ సుధ గారు,
మెడికల్ ప్రాక్టీషనర్


గౌ॥ శ్రీ. ఏ. రంగప్రసాద్ గారు,
ఎండీ, జీఈవీ ప్రాజెక్టులు


గౌ॥ శ్రీ. సజ్జ కిశోర్‌బాబు గారు, చైర్మన్,
పవర్‌మెక్ గ్రూపు సంస్థలు



గౌ॥ శ్రీ.కనుమూరి రఘురామకృష్ణంరాజు గారు,
పారిశ్రామికవేత్త



గౌ॥ శ్రీ. అంబికాకృష్ణ, చైర్మన్ గారు,
ఆంధ్రప్రదేశ్ ఫిలిం, టెలివిజన్,
థియేటర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్


గౌ॥ శ్రీ. కె.టి.శ్రీనివాసరాజు గారు,
ఎండీ, అడయార్ ఆనందభవన్


గౌ॥ శ్రీ. డాక్టర్ ఐసరి కె.గణేశ్ గారు,
చైర్మన్, వేల్స్ విశ్వవిద్యాలయం


గౌ॥ శ్రీ. సుందర్ ఆర్ముగం గారు,
ఎండీ, భూమి బిల్డర్స్


గౌ॥ శ్రీ. దిలీప్ చాబ్రియ గారు, చైర్మన్,
డీసీ డిజైన్


గౌ॥ శ్రీ. సి.శివశంకరన్ గారు,
ఏఐడబ్ల్యూఓ లిమిటెడ్.


గౌ॥ శ్రీ. కె. కరుణామూర్తి గారు,
పారిశ్రామికవేత్త

అధిక V.A. నుంచి స్వేచ్ఛ !

మీరు మునుపెన్నడూ చూడని ఆకట్టుకునే లక్షలాది డిజైన్లతో లెక్కలేనన్ని కౌంటర్లు.
అన్నీ తయారీ ధరకే! వేలాది, లక్షలాది రూపాయలు ఆదా చేసుకోవచ్చు.!
బంగారం, వజ్రం, వెండి మరియు ప్లాటినం.. అంతులేని కలెక్షన్లు!
మీ కష్టార్జితానికి పూర్తిస్థాయి విలువనిచ్చే అపూర్వమైన 'నగల కొనుగోలు పథకం', 'అడ్వాన్స్ నగల బుకింగ్' పథకాలు!



లలితా జ్యువెల్లరి మార్ట్ ప్రై. లిమిటెడ్

100% నాణ్యత - BIS 916 హాల్‌మార్క్
లక్షలాది డిజైన్లు!

విజయవాడ : 60-9-10, పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్, సిద్ధార్థ నగర్,
సిద్ధార్థ క్యాటరింగ్ కాలేజ్ ఎదురుగా. ఫోన్: 0866-2481133 / 91332 98333 / 91332 98444.

వైజాగ్ : 29-1-75/1, ఆర్‌టీసీ బస్టాండ్, ద్వారకా నగర్. ఫోన్: 0891-6600001.
తిరుపతి : 481/482, రెడ్డి అండ్ రెడ్డి కాలనీ, మాస్కరోడ్, (V.V. మహల్‌రోడ్) ఫోన్: 0877-666 0505 / 0606 / 7888.
హైదరాబాద్ : 6-3-883, SBR సౌక్, రాజీవ్‌గాంధీ విగ్రహం ఎదురుగా, సోమాజిగూడ సర్కిల్. ఫోన్: 040 - 6748 6677.

నగలు కొనడం ఎలా?..
అన్న విషయంపై
రూపొందించిన పుస్తకం మా షోరూంలో
ఉచితంగా లభ్యమవుతుంది.

చెన్నై • తిరువళ్లూరు • మదురై • తిరుచ్చి • పుదుచ్చేరి • కుంభకోణం • బెంగళూరు • రామనాథపురం • కోయంబత్తూరు • సేలం • నాగర్‌కోవిల్ • ఈరోడ్


www.lalithaajewellery.com

Estd 1938
ఆంధ్రప్రభ
www.prabhanews.com
Journalism first!

సంపుటి: 64 • సంచిక: 7 • సోమవారం 21 జనవరి 2019 • విజయవాడ ❋ పేజీలు: 24 • వెల: 5.00 • Published from: Vijayawada | Kurnool | Hyderabad | Guntur | Rajahmundry | Visakhapatnam | Tirupati | Karimnagar | Suryapet | Anantapur | Nellore | Nizamabad

సంక్షేమాస్త్రం!

ఎక్కుపెట్టిన బాబు



● నేడు కేబినెట్ భేటీ ● రైతు-రక్షపై కీలక చర్చ ● డ్వాక్రా మహిళలకు రూ.10 వేలు ● ఉద్యోగులకు పీఆర్సీ ● విద్యుత్ చార్జీల తగ్గింపు? ● ఆటోలపై జీవితకాలపు పన్ను ఎత్తివేత?

అమరావతి, ఆంధ్రప్రభ : అమరావతిలో నేడు జరగనున్న కేబినెట్ భేటీ రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇప్పటి వరకూ అనేక భేటీలు జరిగినప్పటికీ ఇప్పుడు జరగబోయే సమావేశం కీలకం కానుంది. ఒకవైపు సార్వత్రిక ఎన్నికలు ముంచుకొస్తున్న వేళ ఈ భేటీకి అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. మరోవైపు రాష్ట్రంలో చేపట్టబోయే అభివృద్ధి, సంక్షేమ పథకాలపై చర్చించి పలు కీలక నిర్ణయాలు వెల్లడించనున్నారు. ప్రధానంగా ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని భారీగా సంక్షేమ పథకాలను, నజరానాలను ప్రకటించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. దీనిలో భాగంగా 93 లక్షల డ్వాక్రా మహిళలకు పసుపు-కుంకుమ కింద రూ. 10 వేలు ఇచ్చేందుకు నిర్ణయం తీసుకోనున్నారు. ఈమేరకు మంత్రివర్గ సమావేశంలో ఆమోదముద్ర వేసే అవకాశాలు ఉన్నాయి. అదేవిధంగా అన్నదాతను ఆదుకునేందుకు రైతు సహాయ నిధి ఏర్పాటుపై మంత్రిమండలి ఒక నిర్ణయం తీసుకోనుంది. ఇందుకోసం రూ. 25 వేల కోట్ల వరకూ ఖర్చయ్యే అవకాశం ఉండటంతో ఈ నిధులను ఏ విధంగా సమకూర్చుకోవాలన్న అంశంపై మంత్రివర్గం చర్చించనుంది. మరోవైపు ప్రతి కుటుంబానికి ఒక స్మార్ట్ ఫోన్ ఇస్తామని ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించారు. తొలిదశలో డ్వాక్రా మహిళలందరికీ స్మార్ట్‌ఫోన్లు అందించాలన్న యోచనలో సర్కారు ఉంది. దీనిపై కూడా మంత్రివర్గ సమావేశంలో ప్రధానంగా చర్చ జరగనుంది. తాజాగా పింఛన్ల పెంపునకు సంబంధించి పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. వచ్చేనెల మొదటి వారంలో పింఛనుదారులందరికీ భోజనం పెట్టి మరీ ఈ పింఛన్లు అందించాలని నిర్ణయించారు. ఈ అంశంపై కూడా ముఖ్యమంత్రి మంత్రులకు దిశానిర్దేశం చేయనున్నారు. మరోవైపు ప్రధాన సమస్యగా ఉన్న అగ్రిగోల్డ్ అంశంపై కూడా మంత్రివర్గం చర్చించనుంది. చిన్నమొత్తాల పొదుపుదారులకు సొమ్ము చెల్లించే అంశంపై కూడా చర్చ జరిగే అవకాశాలున్నాయి.

గడచిన నాలుగున్నరేళ్లుగా ఒక్క పైసా కూడా విద్యుత్ ఛార్జీలు పెంచని రాష్ట్రప్రభుత్వం తాజాగా గృహ వినియోగదారులతోపాటు చిన్న తరహా పరిశ్రమలకు కూడా విద్యుత్ బిల్లులు తగ్గించే అంశంపై సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని ఇటీవలే ఆ శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే వ్యవసాయానికి ప్రస్తుతం ఇస్తున్న 7 గంటల విద్యుత్తును 9 గంటలపాటు ఇచ్చేలా చూడాలని, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను కూడా పెండింగ్‌లో లేకుండా చూడాలని సీఎం ఆదేశించిన సంగతి విధితమే. ఈ నేపథ్యంలో సోమవారం జరగబోయే మంత్రివర్గ సమావేశంలో ఈ అంశాలపై కూలంకుశంగా చర్చించి ఒక నిర్ణయం తీసుకునే అవకాశముందని చెబుతున్నారు. ఇప్పటికే అధికారులు ఈమేరకు అవసరమైన నివేదికలు సిద్ధం చేసినట్లు తెలిసింది. ఇదిలా ఉంటే ఈనెల 30 నుండి ఫిబ్రవరి 7వ తేదీ వరకు జరగనున్న అసెంబ్లీ సమావేశాలపై కూడా మంత్రివర్గంలో చర్చించనున్నారు. ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను మూడు నెలలకే పరిమితం చేయాలా లేక ఐదారు నెలలకు పెంచాలా అనే అంశంపై ఒక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. మరోవైపు ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో అత్యంత కీలకమైన ఉద్యోగులకు కూడా నజరానాలు అందించా లని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా వివిధ శాఖల్లో పనిచేసే ఉద్యోగులకు, అదే విధంగా రాజధాని అమరావతిలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఇళ్ల స్థలాల కేటాయింపుపై సూత్రప్రాయంగా ఒక నిర్ణయం ➪ 7వ పేజీలో...



మన్యంతో మమేకం!

గిరిపుత్రులకు భరోసా కల్పించేందుకు జనసేనాని వ్యూహం

● 23 నుంచి 25 వరకు విశాఖలో మకాం ● పాడేరులో భారీ బహిరంగ సభ

విశాఖపట్టణం, అమరావతి, ఆంధ్రప్రభ: జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ ఇక మన్యం బాట పట్టనున్నారు. ఇప్పటికే పార్టీనీ క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు వివిధ జిల్లాల నాయకులు, కార్యకర్తలతో సమీక్షా సమావేశాలు నిర్వహించిన జనసేనాని గిరిజనుల సంక్షేమం కోసం ప్రత్యేకించి కసరత్తు చేస్తున్నారు. అందులో భాగంగా ఈనెల 23 నుంచి 25వ తేదీ వరకు విశాఖపట్నంలో మకాం వేసి, మిగిలిపోయిన జిల్లాల నాయకులు, కార్యకర్తలతో వరుస భేటీలు జరపనున్నారు. మన్యం గిరిజన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్య లపై ఒక క్లారిటీతో ఉన్న జనసేనాని వారికి మరింత చేరువయ్యేందుకు ఈనెల 23న శ్రీకాకుళం జిల్లా నాయకులు, కార్యకర్తలతో భేటీ అయి, దిశానిర్ధేశం చేయనున్నారు. అదేరోజు పాడేరులో భారీ ఎత్తున జరిగే బహిరంగసభలో పవన్ కల్యాణ్ పాల్గొని మాట్లాడతారు. సభ విజయవంతానికి క్షేత్రస్థాయిలో ఇప్పటికే జనసేన నేతలు సమష్టి కృషి చేస్తున్నారు. అదే విధంగా ఈనెల 24న విజయనగరం, 25న విశాఖపట్నం జిల్లాల సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు. మన్యం ప్రాంతాలపై జనసేనాని ప్రత్యేక ప్రణాళికతో ఉన్నారు. అందులో భాగంగానే ప్రత్యేకించి, ఆయన ఈ ➪ 7వ పేజీలో...

నేడు జనసేనలోకి ఆకుల

4 లో

● పార్టీ మారతారని ప్రచారం ● ఆయన్ని పిలవకుండా మంత్రి ఆది సమావేశం ● నిరసన తెలిపిన మల్లిఖార్జునరెడ్డి వర్గీయులు ● మేడా కంటే బలమైన అభ్యర్థిని నిలబెడతామన్న ఆది ● సీఎంను కలుస్తానన్న మేడా ● రాజంపేట తెదేపాలో రచ్చరచ్చ

కడపలో మేడా కలకలం



కడప, ప్రభన్యూస్ బ్యూరో : కడప జిల్లా తెలుగుదేశం పార్టీలో రాజంపేట ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ మేడా మల్లికార్జునరెడ్డి అలజడి రేగుతోంది. ఆయన తెలుగుదేశం పార్టీని వీడి వైసీపీలో చేరుతారని ఐదారు రోజులుగా జోరుగా ప్రచారం సాగుతోంది. ఇలాంటి వార్తలను పెద్దగా ఖండించకపోవడం ఈ ప్రచారానికి మరింత బలం చేకూరింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి కూడా ఈ సమాచారం వెళ్ళడంతో ఆయన రాజంపేటలో ప్రత్యామ్నాయంపై దృష్టిపెట్టాలని జిల్లా నేతలకు సూచించినట్లు సమాచారం. దీంతో జిల్లా మంత్రి ఆదినారాయణరెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డితోపాటు పలువురు ముఖ్యనేతలు ఆదివారం రాజంపేటలో మేడా మల్లికార్జునరెడ్డితో సంబంధం లేకుండానే సమావేశం ➪ 4వ పేజీలో...



వంగవీటి సంచలనం

అమరావతి, ఆంధ్రప్రభ : సార్వత్రిక ఎన్నికల వేళ కృష్ణా జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఎదురుదెబ్బ తగిలింది. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త వంగవీటి రాధాకృష్ణ ఆపార్టీ ప్రాథమిక సభ్యత్వానికి ఆదివారం రాజీనామా చేశారు. ఈమేరకు రాజీనామా లేఖను పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డికి పంపారు. గత కొద్దిరోజులుగా ఆయన పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వస్తున్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో విజయవాడ తూర్పు నుండి పోటీచేసిన రాధా ఈసారి సెంట్రల్ నియోజకవర్గం కావాలని అడిగి తీసుకున్నారు. తదనంతరకాలంలో ఆయన నియోజకవర్గ కార్యక్రమాల్లో అడపాదడపా పాల్గొంటూ వచ్చారు. ఈ నేపథ్యంలోనే వైకాపా సర్వేకోసం నియమించుకున్న పీకే టీమ్ రాధాకృష్ణకు ➪ 4వ పేజీలో...

● వైకాపాకు రాధా గుడ్‌బై! ● జగన్‌కు రాజీనామా లేఖ ● బెడిసికొట్టిన బొత్స రాయబారం ● తెదేపాలో చేరేందుకు సన్నాహాలు? ● రెండు రోజుల్లో నిర్ణయం ప్రకటిస్తానని వెల్లడి



పావుగంటలో పాస్‌బుక్ ఏదీ? ఎక్కడ?!

● రెవెన్యూ అలసత్వం ● అమలుకు నోచని అద్భుత పథకం ● దరఖాస్తు చేసి నెలరోజులైనా అతీగతీ లేదు ● రైతన్నల గగ్గోలు.. ఫిర్యాదులు కోకొల్లలు

అమరావతి, ఆంధ్రప్రభ : రాష్ట్రంలోని రైతులకు ఇకపై పట్టాదార్ పాస్ పుస్తకాలను కేవలం 15 నిమిషాల్లోనే జారీ చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన 'రెవెన్యూ' హామీకి ఆశాఖ ఉన్నతాధికారులు, ఉద్యోగులు తూట్లు పొడుస్తున్నారు. రైతులు తమ భూములకు సంబంధించిన పట్టా పుస్తకాల విషయంలో గతంలో ఆశాఖ అధికారులు చేసిన తప్పిదాలే ఇప్పటికీ పునరావృతం కావడం ➪ 7వ పేజీలో...

పెట్టుబడులే లక్ష్యం!

నేడు దావోస్‌కు మంత్రి లోకేష్ బృందం



అమరావతి, ఆంధ్రప్రభ : దేశంతోపాటు ప్రపంచంలోని పలు నగరాల్లో పర్యటించిన మంత్రి లోకేష్ ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను తీసుకొచ్చేందుకు శతవిధాలా ప్రయత్నిస్తున్నారు. మంత్రి లోకేష్ చొరవతో ఇప్పటికే కాడ్యుయెంట్, టీసీఎల్, అదాని డేటా పార్క్, రిలయన్స్ జియో, ఫ్లెక్స్‌ట్రానిక్స్ వంటి కంపెనీలు ఏపీలో పెట్టుబడులు పెట్టగా డిక్సన్, ఫాక్స్కాన్, సెల్కాన్ వంటి సంస్థలను ఏపీకి రప్పించారు. ఐటీ, ఎలక్ట్రానిక్స్‌లో జీరో ఉన్న ఆంధ్రప్రదేశ్‌ని అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రయత్నిస్తున్న మంత్రి లోకేష్ సోమవారం దావోస్ బయలుదేరి వెళ్లనున్నారు. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరిగే ప్రపంచ ఆర్థిక వేదిక వార్షిక సదస్సులో ఏపీ ప్రభుత్వం పరిశ్రమలకు, కంపెనీలకు ఇస్తున్న రాయితీలను వివరించి నవ్యాంధ్రకి కంపెనీలను ఆహ్వానించనున్నారు. మూడు రోజులపాటు దావోస్‌లో పర్యటించనున్న మంత్రి లోకేష్ బృందం పలు కంపెనీల ప్రతినిధులతో భేటీ కానున్నారు. ప్రధానంగా డెలాయిట్, ప్రోక్టర్ అండ్ గేంబల్, విప్రో, పెగా ➪ 4వ పేజీలో...

ఔరా..!




పవర్‌ఫుల్ సేవింగ్స్

● 20 నుంచి 22 శాతం విద్యుత్ ఆదా ● దక్షిణాదిన ఈసీబీసీ అమలు ఏపీలోనే ● ఏటా 15 వేల మిలియన్ యూనిట్ల పొదుపు ● చట్టంలో చేరుస్తూ త్వరలో జీవో ● ప్రధాన కార్యదర్శి అనిల్‌చంద్ర పునేఠ



4 లో



జనసేనలోకి నేడు ఆకుల

● పవన్ కల్యాణ్ సమక్షంలో పార్టీలో చేరిక



అమరావతి, ఆంధ్రప్రభ : రాజమండ్రి శాసనసభ్యుడు డాక్టర్ ఆకుల సత్యనారాయణ సోమవారం జనసేన పార్టీలో చేరనున్నారు. విజయవాడ లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ సమక్షంలో ఆయన పార్టీలో చేరతారని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. ఉదయం 11 నుంచి 12 గంటల మధ్యలో ఆయన పార్టీ రాష్ట్ర కార్యాలయానికి చేరుకుంటారు. ఆయన గత ఎన్నికల్లో బీజేపీ పార్టీ తరపున పోటీ చేసి, జనసేన మద్దతుతో గెలుపొందిన సంగతి తెలిసిందే. ఆయన భార్య లక్ష్మీ పద్మావతి ఇప్పటికే జనసేనలో చురుకైన పాత్ర పోషిస్తున్నారు. ఆకుల ముందుగా బీజేపీకీ, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి, పవన్‌కల్యాణ్ సమక్షంలో పార్టీలో చేరతారని అంటు న్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడతారని పార్టీ వర్గాలు పేర్కొ న్నాయి. ఆయనతో పాటు మరికొంత మంది జనసేనలో చేరతారని సమాచారం. ఆయన సోమవారం ఉదయం రాజమండ్రి నుంచి నేరుగా జనసేనాని స్వగృహానికి చేరుకుని, భేటీ అవుతారు. అనంతరం అక్కడి నుంచిపార్టీ రాష్ట్రకార్యాలయానికి చేరుకుంటారని పార్టీ వర్గాలు తెలిపాయి.

జనసేనతోనే సుపరిపాలన

● తోట చంద్రశేఖర్

అమరావతి, ఆంధ్రప్రభ : అనునిత్యం ప్రజా సంక్షేమం కోసం తపించే పవన్ కల్యాణ్ నేతృత్వంలోని జనసేనతోనే సుపరిపాలన సాధ్యమవుతుందని జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోట చంద్రశేఖర్ స్పష్టం చేశారు. ఆదివారం గుంటూరులో జనసేన జెండా దిమ్మెను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ తామే బ్రతకాలి, తమ చుట్టూ ఉన్నవారే మరింత సంపాదించాలి అనే లక్ష్యాలతో ముందుకు సాగుతున్న అధికార, ప్రతిపక్ష పార్టీలతో ఆంధ్ర రాష్ట్ర ప్రజలు విసిగిపోయారని చెప్పారు. ప్రజలు మార్పును కోరుకుంటున్నారని, నేడు ప్రజల చూపంతా జనసేన వైపే ఉందన్నారు. సమ సమాజ స్థాపన, కులరహిత పాలన, అవినీతిలేని పాలన, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కేవలం జనసేనతోనే సాధ్యమనే భావన ప్రజల్లో బలంగాఉందని చెప్పారు.

పవర్‌ఫుల్ సేవింగ్స్

● దక్షిణాదిన ఈసీబీసీ అమలు ఏపీలోనే ● 20 నుంచి 22 శాతం విద్యుత్ ఆదా ● ఏటా 15 వేల మిలియన్ యూనిట్ల పొదుపు ● చట్టంలో చేరుస్తూ త్వరలో జీవో ● ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అనిల్‌చంద్ర పునేఠ



అమరావతి, ఆంధ్రప్రభ: ప్రపంచ శ్రేణి గ్రీన్‌ఫీల్డ్ రాజధాని నిర్మాణంతోపాటు రాష్ట్రాన్ని ఇంధన సామర్థ్య రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ఆంధ్రప్రదేశ్ ఇంధన సంరక్షణ బిల్డింగ్ కోడ్ (ఏపీఈసీబీసీ)- 2017 అమల్లో ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసిందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అనిల్‌చంద్ర పునేఠ అన్నారు. ఈ విషయమై పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ త్వరలోనే జీవో జారీ చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. ఇంధన, పురపాలక శాఖల అధికారులతో ఆదివారం సీఎస్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా పునేఠ మాట్లాడుతూ, దక్షిణ భారత దేశంలో ఈసీబీసీని చట్టంలో చేర్చనున్న తొలి రాష్ట్రం ఏపీనే అని చెప్పారు. రాష్ట్రంలో తప్పనిసరిగా ఈసీబీసీని అమలు చేయాలని నిర్ణయించామని, దీనివల్ల 20 నుండి 22 శాతం విద్యుత్ పొదుపు అవుతుందన్నారు. ఫలితంగా ఏపీ విద్యుత్ రంగం బలోపేతం అవుతుందన్నారు. అమరావతిని ప్రపంచ శ్రేణి గ్రీన్ ఫీల్డ్ రాజధానిగా నిర్మిస్తున్నందున మొత్తం రాజధాని ప్రాంతమంతా బ్లూ, గ్రీన్, అత్యంత ఇంధన సామర్థ్య ప్రాంతంగా ఉండాలని ముఖ్యమంత్రి కోరుకుంటున్నారన్నారని తెలిపారు. రాజధాని నగర పరిధిలోని వాణిజ్య భవనాలన్నీ ఈసీబీసీ - 2017 నిబంధనలకు అనుగుణంగా నిర్మించాలన్నారు. దీనివల్ల సామాన్యులకు, సమాజానికి, పర్యావరణానికి లబ్ధి చేకూరుతుందన్నారు. సంప్రదాయ భవనాలతో పోల్చితే ఈసీబీసీ నిబంధనల ప్రకారం నిర్మించిన భవనాలతో 20 నుండి 22 శాతం విద్యుత్ ఆదా అవుతుందన్నారు. దానివల్ల రాష్ట్రానికి ఇంధన భద్రత చేకూరుతుందన్నారు. రాజధాని అభివృద్ధి వల్ల రాష్ట్రంలో రాబోయే ఐదేళ్లలో వాణిజ్య భవనాలు 10 శాతం వృద్ధి చెందుతాయన్నారు.

ఇంధన భద్రతపై మరింత దృష్టి పెట్టాలని సీఎం చంద్రబాబు ఆదేశించినట్లు సీఎస్ తెలిపారు. విద్యుత్ రంగాన్ని బలోపేతం చేయడంతోపాటు నిరంతర విద్యుత్ సరఫరా చేయడానికి అవసరమైన చర్యలన్నీ చేపట్టాలని స్పష్టం చేశారు. వాస్తవానికి దేశంలో మొత్తం విద్యుత్ వినియోగంలో భవనాల వాటానే 31 శాతం ఉందని, 2030 నాటికి ఇది మరింత పెరుగుతుందని సీఎస్ వివరించారు. ఏపీలో వార్షిక విద్యుత్ అవసరం 52 వేల మిలియన్ యూనిట్లు కాగా 13 నుండి 15 వేల మిలియన్ యూనిట్లు ఆదా చేయాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఈసీబీసీ అమలు సహా ఇంధన సామర్థ్యం వల్ల ఈ లక్ష్యం చేరుకోవచ్చని తెలిపారు. అన్ని ప్రభుత్వ విభాగాలను సమన్వయం చేసుకుని ఈసీబీసీ అమలు సహా ఇంధన సామర్థ్య చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి స్పష్టం చేసినట్లు తెలిపారు. వరసగా నాలుగోసారి జాతీయ ఇంధన సంరక్షణ అవార్డును గెలుచుకున్నందుకు ఇంధన శాఖను అభినందించారని తెలిపారు.

భవన నిర్మాణాల్లో ఇంధన సంరక్షణ చర్యల వల్ల భారీగా లబ్ధి కలుగుతుందని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి కరికల వలలవన్ చెప్పారు. ఈ క్రమంలో ఈసీబీసీ - 2017 ముసాయిదా జీవోలకు మంత్రి పి. నారాయణ ఆమోదముద్ర వేశారని, త్వరలోనే ఈ జీవో విడుదల చేస్తామన్నారు. పురపాలక శాఖ ఇప్పటికే ఆన్లైన్ డెవలప్‌మెంట్ పర్మిషన్ మేనేజ్‌మెంట్ వ్యవస్థ (డీపీఎంఎస్)ను ప్రారంభించిందన్నారు. వెయ్యి చదరపు మీటర్లు, అంతకంటే ఎక్కువ భూమిలో 2 వేల చదరపు మీటర్లు అంతకంటే ఎక్కువ నిర్మిత ప్రాంతం ఉన్న వాణిజ్య భవనాలకు ఈసీబీసీ తప్పనిసరి అని స్పష్టం చేశారు. ఇక మల్టీప్లెక్స్‌లు, ఆసుపత్రులు, హోటళ్లు వంటి వాటికైతే నిర్మిత ప్రాంతంతో సంబంధం లేకుండా ఈసీబీసీ తప్పనిసరిగా ఉండాల్సిందేనని తెలిపారు. ఈసీబీసీ భవనాలకు మంచి డిమాండ్ ఉన్నందున బిల్డర్లకు కూడా లబ్ధి చేకూరుతుందన్నారు. ఈసీబీసీ అమలు వల్ల వేలాది గ్రీన్ ఉద్యోగాల కల్పనతోపాటు కార్బన్‌డయాక్సైడ్ వంటి ఉద్గారాలు తగ్గి పర్యావరణానికి మేలు జరుగుతుందన్నారు. ఈసీబీసీ అమలు వల్ల నేరుగా 35 శాతం ఇంధన సంరక్షణ సాధ్యమవుతుందని, విద్యుత్ బిల్లులు కూడా తగ్గుతాయని ఇంధన, ఐ అండ్ ఐ, ఏపీసీఆర్డీయే ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీ ట్రాన్స్‌కో సీఎండీ కే విజయానంద్, సీఆర్డీయే కమిషనర్ చెరుకూరి శ్రీధర్, ప్రత్యేక కమిషనర్ రామమోహన్ రావు, అదనపు కమిషనర్ షాన్ మోహన్, ఏపీటిడ్కో ఎండీ బీఎం దివాన్ మైదీన్, విద్యుత్ శాఖ సలహాదారు కే రంగనాథం, ట్రాన్స్‌కో జేఎండీలు దినేష్ పరుచూరి, ఉమాపతి, డిస్కంల సీఎండీలు ఎంఎం నాయక్, హెచ్‌వై దొర తదితరులు పాల్గొన్నారు.

రేడియోధార్మిక వస్తువుల్తో ప్రమాదం లేదు

● నిర్ధారించిన ఏఈఆర్‌బీ ● ఓఎన్‌జీసీ అధికారుల వివరణ

రాజమహేంద్రవరం, ప్రభన్యూస్, ప్రతినిధి: రేడియోధార్మిక వస్తువు కారణంగా ఎలాంటి ప్రమాదం సంభవించదని, ఈ అంశంపై ప్రజలు ఎలాంటి భయాందోళనలు చెందవద్దని ఓఎన్‌జిసి సంస్థ అసెట్ మేనేజర్ డి.ఎం.ఆర్.శేఖర్ వివరణ ఇచ్చారు. ఇటీవల రాజమహేంద్రవరంలో కలకలం రేపిన ఓఎన్‌జిసికి చెందిన రేడియోధార్మిక పదార్థం మాయమవడంపై ఓఎన్‌జిసి సంస్థ అసెట్ మేనేజర్ డి.ఎం.ఆర్.శేఖర్ ఆదివారం ఓఎన్‌జిసి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తమ సంస్థలో అనివార్యకారణాలవల్ల మాయమైన సిసిఎం 137 కారణంగా ఎలాంటి ప్రమాదం లేదని జాతీయ అటామిక్ రెగ్యురేటరీ బోర్డు సైతం నిర్ధారించిందన్నారు. కనిపించకుండా పోయిన 27లక్షల విలువచేసే రేడియోధార్మిక పదార్ధంపై బొమ్మూరు పోలీసులు దర్యాప్తుచేస్తున్నారన్నారు. ఓఎన్జీసీ, రాజమండ్రి అసెట్, లాగింగ్ యూనిట్ నుండి తప్పిపోయిన రేడియోధార్మిక మూలం సిసిఎం137 (2.5 క్యూరీ) లాక్ చేయబడిన కంటైనర్లో ఉంచబడుతుందని, కంటైనర్ యొక్క బరువు 27కేజీల యూనిట్ గామా కిరణాలను ప్రసరిస్తుంది, దీంట్లోపేలుడు పదార్థాలు లేవుని, ఏ పరిస్థితుల్లోనైనా పేలుడు సంభవించదన్నారు. యూనిట్ కంటైనర్ లోపల ఉన్నప్పుడు, విడుదలైన అన్ని గామా కిరణాలు ప్రధాన షీల్డ్ ద్వారా శోషించబడతాయని, మరియు చాలా సురక్షితంగా ఉంటాయన్నారు.



ఓఎన్‌జిసి అసిస్టెంట్ మేనేజర్ శేఖర్

యూనిట్ ఉద్దీపన మరియు గామా కిరణాలు ఒకే దిశలో ప్రసారం చేయబడతాయి మరియు అన్ని దిశలలో కాకుండా, పరికరం కంటైనర్ లోపల ఉన్నంత కాలం, ఇది చాలా సురక్షితం మరియు వీటి ప్రభావం ఏమి ఉండదని వివరించారు. యూనిట్ కంటైనర్ నుండి తీసినప్పుడు, విడుదలయ్యే గామా కిరణాలు సుమారు 2 మీటర్ల దూరం వరకు ప్రభావితం చూపుతాయన్నారు. యూనిట్ నుండి 2మీటర్లు దాటి, దాని ప్రభావం ఏమి వుండదని లాగిన్ సెక్షన్ హెడ్ ఆంజనేయులు వివరించారు. ఇది ఎఈఆర్‌బి (అటామిక్ ఎనర్జీ రెగ్యులేటరీ బోర్డ్) వెబ్ సైట్‌లో కూడా ప్రచురించబడిందని, రేడియోధార్మిక మూలాలను సాధారణంగా ఆయిల్ లాగింగ్‌కు వాడటం, ఎఈఆర్‌బి ద్వారా వారి భద్రత కోసం నియంత్రించ బడుతున్నాయన్నారు. రేడియోధార్మిక మూలం ఒక పెద్ద మేరకు క్షీణించినందున ఎఏఆర్బి కూడా వారి వెబ్ సైట్ ద్వారా ప్రజలకు తెలియజేందన్నారు. ఇది భారీగా కవచించిన దృఢమైన కంటైనర్లో ఉంచబడుతుంది మరియు అందుచేసులభంగా తిరిగి పొందలేము.

అంతేకాక, ఈ యూనిట్ ఒక చెదరగొట్టే రూపంలో ఉంటుందని ఆయన అన్నారు.

ఆరోగ్య సమస్యలకు సంబంధించి, ఓఎన్జిసి అధికారులు ఈ మూలాన్ని రెగ్యులర్ ఆధారంతో 20 ఏళ్లకు పైగా ఎటువంటి దుష్ప్రభావాలు లేకుండా వినియోగిస్తున్నారని, సంస్థ ఈ విషయాన్ని చాలా తీవ్రంగా తీసుకుంటుందని ఓఎన్జిసికి హామీ ఇస్తుందన్నారు. దాని మూల రూపంలో వనరులను తిరిగి పొందటానికి భద్రతా సంస్థలు మరియులతో పాటుగా ఏ రాయిని తిప్పికొట్టకుండా పోతుందన్నారు. కోల్పోయిన మూలం కప్పబడిన మూలం మరియు పదార్థం వాతావరణంలోకి కలపకూడదని, అందువల్ల ఓఎన్జిసి ఈ పుకార్లను ఖండిస్తుందన్నారు. ఎఈఆర్‌బి (అటామిక్ ఎనర్జీ రెగ్యులేటరీ బోర్డ్) యొక్క ప్రకటన, తప్పి పోయిన మూలం అపాయకరం కాదని వెబ్ సైట్ లో చూడవచ్చని తెలిపారు.

బీసీల అభ్యున్నతికి నివేదికలు

అమరావతి, ఆంధ్రప్రభ : తెలుగు దేశం పార్టీకి మొదటి నుంచి వెన్నుదన్నుగా నిలిచిన బీసీల కోసం టీడీపీ రాష్ట్ర నాయకత్వం జయహో బీసీ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఇందుకోసం రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో జయహో బీసీ కార్యక్రమాన్ని నిర్వహించి బీసీలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించి, బీసీల ఆర్థికాభివృద్ధికి తగిన సూచనలు, సలహాలను నివేదిక రూపంలో తయారుచేసి రాష్ట్ర టీడీపీ నాయత్వానికి అందిచనున్నారు. ముఖ్యంగా బీసీల కులవృత్తులకు ఇస్తున్న ఆదరణ పనిముట్ల పనితీరు, ఆర్థికంగా బలపరిచే రుణ సదుపాయం, ఆర్థికాభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించి నియోజకవర్గానికి ఒక నివేదిక తయారు చేయనున్నారు. జనవరి 27న రాజమండ్రిలో జరిగే రాష్ట్రవ్యాప్త జయ హో బీసీ కార్యక్రమంలో చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. ప్రాంతాలను బట్టి బీసీల అవసరా లకు అనుగుణంగా వారి సూచనలు మేరకు టీడీపీ సంక్షేమ పథకాలను అమలుచేయనుంది.నాలుగేళ్లల్లో దాదాపు రూ.37 వేల కోట్లు ఖర్చుచే యటంతోపాటు ఆదరణ పథకం ద్వారా 8లక్షల మందికి పనిముట్లు అందజేశారు.

జనసేన సభలో ఉద్రిక్తత

● హైపర్ ఆది కారు అద్దాలు ధ్వంసం చేసిన వైకాపా కార్యకర్తలు

తిరుపతి, ప్రభన్యూస్ : చిత్తూరు జిల్లా సోమల మండలం కందూరులో జనసేన నిర్వహించిన సభ ఘనంగా జరిగింది. ఈ సభ విజయవంతంలో జిల్లా నాయకులు పసుపులేటి హరిప్రసాద్, కిరణ్‌రాయల్, శివకుమార్ తదితరులు కీలకపాత్ర పోషించారు. సభ ఊహించిన దానికంటే భారీగానే జరిగింది. జిల్లా వ్యాప్తంగా ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో జన సైనికులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జబర్‌దస్త్ ఫేమ్ హైపర్ ఆది తన మాటల తూటాలతో సభను రక్తి కట్టించారు. జన సైనికుల్లో ఉత్సాహం నింపారు. కార్యక్రమం ఆద్యంతం దిగ్విజయంగా జరిగింది. జిల్లా నాయకులు ఏకతాటిపై వచ్చి కందూరులో కథం దొక్కారు. కార్యక్రమాన్ని రక్తికట్టించారు. సభలో పవన్ కళ్యాణ్, జనసేన నినాదాలతో మారుమోగింది. ఇదంతా ఒక ఎత్తయితే సభ విజయవంతాన్ని ఓర్చుకోలేని కొందరు వైకాపాకు చెందిన కార్యకర్తలుగా భావిస్తున్న వ్యక్తులు సభలో గందరగోళం సృష్టించడానికి ప్రయత్నించారు. ఒకానొక సమయంలో హైపర్ ఆది ప్రసంగిస్తుండగా అడ్డు తగిలారు. ఆ సమయంలో ఆది తమ్ముళ్లు గొడవలు చేయకండి, పవన్ కళ్యాణ్‌కు గొడవలంటే నచ్చవు. మేము క్రమశిక్షణకు పేరెన్నికగల జన సైనికులం మీరేదన్నా చెప్పదలిస్తే సభా వేదికపైకి వచ్చి మీ అభిప్రాయం తెలపండంటూ ఆఅల్లరి మూకలకు స్వాగతం పలికారు. అయితే వారు మారు మాట్లాడక కొంత సమయం పాటు సభలో గందరగోళం సృష్టించేందుకు ప్రయత్నంచేసి వారు తిరిగి వెళ్లే సమయంలో హైపర్ ఆది కారు అద్దాలు ధ్వంసం చేసి వెళ్లారు. ఈసంఘటనతో జన సైనికులు ఆవేశంతో ఊగిపోతున్నారు. ఇంతలో సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని అల్లరి మూకలను సభా ప్రాంగణం నుంచి బయటకు పంపించారు. అయితే ఈ సంఘటనపై ఇప్పటివరకు ఎటువంటి ఫిర్యాదులం దలేదని పోలీసులు పేర్కొన్నారు.

తెదేపాలోకి హాస్యనటుడు ఆలీ?

● ముఖ్యమంత్రి చంద్రబాబుతో మళ్లీ భేటీ



అమరావతి, ఆంధ్రప్రభ : ప్రముఖ హాస్యనటుడు ఆలీ రాజకీయ రంగ ప్రవేశానికి రంగం సిద్ధం చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఏదో ఒక పార్టీ నుంచి ఆయన పోటీ చేసేందుకు అడుగులు వేస్తున్నారు. ఇప్పటికే ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పాటు వైకాపా నేత జగన్, జనసేనాని పవన్ కల్యాణ్‌లతో భేటీ అయ్యారు. దీంతో ఆలీ రాజకీయ రంగ ప్రవేశం హాట్ టాపిక్‌గా మారింది. తాజాగా ఆదివారం ఆలీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును ఉండవల్లిలోని ఆయన నివాసంలో కలిశారు. సుమారు 20 నిమిషాలపాటు ఏకాంతంగా సీఎం చంద్రబాబుతో ఆలీ సమావేశమయ్యారు. దీంతో టీడీపీలో ఆలీ చేరడం ఖాయమన్న ప్రచారం జోరుగా సాగుతుంది. గుంటూరు నుంచి పోటీ చేయడానికి ఆలీ ఆసక్తిని కనపరుస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉంటే ఇప్పటివరకు ఈ అంశంపై ఆలీ ఎక్కడా తన అభిప్రాయాన్ని వెల్లడించలేదు. తాజాగా ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసింది మర్యాదపూర్వకంగానేనని, ఫిబ్రవరిలో తన ఇంట్లో నిర్వహించనున్న ఒక వేడుకకు ఆయన్ని ఆహ్వానించినట్లు ఆలీ చెబుతున్నారు.

పెట్టుబడులే లక్ష్యం!


(మూడో పేజీ తరువాయి)

సిస్టమ్స్, ఆర్సెలార్ మిట్టల్, నెస్లే, ఏటీ అండ్ టీ, ఇన్వెస్కో కంపెనీ తదితర ప్రముఖ కంపెనీల ప్రతినిధులతో సమావేశం కానున్నారు. ప్రపంచంలోని దాదాపు 100పైగా దేశాలు పాల్గొంటున్న ఈ ఆర్థిక వేదిక వార్షిక సదస్సుకు అత్యంత సంపన్న, శక్తివంతమైన దేశాలకు చెందిన ప్రభుత్వ నేతలు, పెట్టుబడిదారులు, వాణిజ్యవేత్తలు, ఆర్థికవేత్తలతోపాటు దాదాపు 1000కి పైగా ప్రముఖ కంపెనీల ప్రతినిధులు హాజరుకానున్నారు.

మంత్రి లోకేష్ 23వ తేదీన ఎజైల్ గవర్నెన్స్, డిజిటల్ గవర్నెన్స్, ఇండియా 4.0 అంశాలపై, 24న సస్టైనబుల్ మ్యానుఫ్యాక్చరింగ్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ వంటి అంశాలపై కీలక ప్రసంగం చేయనున్నారు. దావోస్ పర్యటనకు మంత్రి లోకేష్ బృందంలో ఇంధనం, మౌలిక, పెట్టుబడుల శాఖ ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్, వైద్య, ఆరోగ్యశాఖ ముఖ్యకార్యదర్శి పూనం మాలకొండయ్య, వ్యవసాయ రంగం ప్రభుత్వ సలహాదారుడు టి.విజయ్‌కుమార్, ఏపీఈడీబీ సీఈఓ జాస్తి కృష్ణకిషోర్, పరిశ్రమలశాఖ కార్యదర్శి ఆరోక్య రాజ్, ఏపీఐఐసీ ఎండీ అహ్మద్ బాబు, సమాచార శాఖ కార్యదర్శి బి. రామాంజనేయులు, వైద్యశాఖ సలహాదారుడు డాక్టర్‌జితేందర్ శర్మ, ఐటీ ఓఎస్డీ కిరణ్ గుప్తా, ఐటీ జీఎం శ్రీనివాస్ తదితరులు ఉన్నారు. దావోస్ పర్యటనకు ముఖ్యమంత్రి చంద్రబాబు వెళ్లాల్సివుండగా గణతంత్ర వేడుకలు, ఇతర ముఖ్య సమావేశాల నేపథ్యంలో తన పర్యటనను రద్దు చేసుకున్న విషయం తెలిసిందే.

వంగవీటి సంచలనం!

(మూడో పేజీ తరువాయి)



సెంట్రల్ నియోజకవర్గంలో గెలుపు అవకాశాలు లేవనే నివేదిక ఇవ్వడంతో ఆయన్ను నియోజకవర్గ బాధ్యతల నుండి తప్పించారు. అక్కడ మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణును నియమించారు. రాధాకృష్ణ తండ్రి దగ్గర పనిచేసిన విష్ణుకు ఈ టిక్కెట్టు ఇవ్వడం రాధాకృష్ణ జీర్ణించుకోలేక పోతున్నారు. కావాలనే గతంలో సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్తగా ఉన్న ప్రస్తుత ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పూనూరు గౌతమ్ రెడ్డిని తప్పించి బాధ్యతలు తీసుకుంటే ఇప్పుడు తనకు రాజకీయ ప్రత్యర్థిగా ఉన్న వ్యక్తికి తనను తప్పించి ఆ బాధ్యతను కట్టబెట్టడం పట్ల రాధాకృష్ణ ఆది నుండి అభ్యంతరం వ్యక్తంచేస్తూ వస్తున్నారు. అయితే, రాధాకృష్ణను అవనిగడ్డ నియోజకవర్గానికిగానీ, లేదా బందరు పార్లమెంటుకుగానీ పోటీచేయాలని అదిష్టానం ఆదేశించింది. దీనికి ససేమీరా అన్న రాధాకృష్ణ దాదాపుగా ఐదారు నెలలుగా పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉంటూ వస్తున్నారు. ఈ నేపథ్యంలోనే పార్టీ అధిష్టానం వైవీ సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి, పేర్ని నాని, కొడాలి నాని వంటి వారిని దూతలుగా పంపింది. కానీ వీరందరి దౌత్యాలు విఫలమ య్యాయి. చివరిగా ఆదివారం రాధాకృష్ణ రాజీనామా ప్రకటిస్తారని విషయం తెలుసుకున్న పార్టీ అధిష్టానం సీనియర్‌నేత బొత్స సత్యనారాయణను మరోసారి రాయబారం పంపింది. సుమారు గంట సేపు బొత్స, రాధా మధ్య చర్చలు నడిచాయి. అవికూడా ఫలించలేదు. ఆదివారం మధ్యాహ్నం రాధాకృష్ణతన రాజీనామా లేఖను మీడియాకు విడుదల చేశారు. అయితే, ఏ పార్టీలో చేరేది స్పష్టం చేయలేదు.

28న టీడీపీలోకి?

వైకాపాకు గుడ్‌బై చెప్పిన రాధా ఈనెల 28న టీడీపీలో చేరే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాధాకు ఒక స్థానాన్ని కట్టబెట్టేందుకు టీడీపీ ఆఫర్ చేసినట్లు తెలిసింది. ఈ మేరకు ఆయన సన్నిహిత వర్గాలతో చర్చించిన అనంతరమే రాజీనామా నిర్ణయాన్ని ప్రకటించినట్లు తెలిసింది. అయితే, ముఖ్యమంత్రి నుండి స్పష్టమైన హామీ వచ్చిన తరువాతే ఆయన రాజీనామా చేసినట్లు ఆయన సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. ఈ తంతు అంతా బెజవాడలోని మరో ఎమ్మెల్సీ నిర్వహించినట్లు ప్రచారం జరుగుతోంది.

రెండు రోజుల్లో నిర్ణయం ప్రకటిస్తా

ఆదివారం సాయంత్రం వంగవీటి రాధాకృష్ణ ఎట్టకేలకు తన రాజీనామా అంశంపై స్పందించారు. మరో రెండు రోజుల్లో తన నిర్ణయాన్ని ప్రకటిస్తానని వెల్లడించారు. తన రాజీనామాకు గల కారణాలను కూడా వెల్లడిస్తానని పేర్కొన్నారు.

మోడల్ సెగ్మెంట్‌గా దర్శి

● మంత్రి శిద్దా రాఘవరావు

అమరావతి, ఆంధ్రప్రభ: దర్శి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఒక ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని మంత్రి శిద్దా రాఘవరావు అన్నారు. ఆదివారం ఒంగోలులోని ఆయన నివాసంలో తాళ్ళూరు మండలం తూర్పు గంగవరం, హరిదాస్‌నగర్‌కు చెందిన 200 మంది వైకాపా కార్యకర్తలు మంత్రి శిద్దా రాఘవరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఎంతో ఆర్థిక లోటును ఎదుర్కొంటున్నప్పటికీ రూ.3వేల కోట్లతో దర్శి నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామన్నారు. దర్శి నుంచి చీమకుర్తి రోడ్డు మార్గానికి రూ.90 కోట్లు వెచ్చించనున్నట్లు తెలిపారు. అదే విధంగా నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో సీసీ, బీటీ రోడ్లను వేశామని చెప్పారు. దర్శిలో రూ.18 కోట్లతో అంతర్జాతీయ డ్రైవింగ్ స్కూల్‌ను ఏర్పాటు చేశామన్నారు. కురిచేడులో రూ.30 కోట్లతో సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలను ఏర్పాటు చేశామని వెల్లడించారు. నియోజకవర్గ పరిధిలో దాదాపు 90 శాతం సీసీ రోడ్లు పూర్తి చేశామని, త్వరలో ప్రతి ఇంటికీ కుళాయిని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. తన సొంత నిధులతో రూ.5 కోట్ల వ్యయంతో ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేశామన్నారు. తూర్పు గంగవరం చెరువు అభివృద్ధికి అవసరమైతే తన సొంత నిధులను కేటాయిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్య క్రమాలు అందిస్తున్న సంక్షేమాన్ని ప్రజలు ఆదరించి టీడీపీకి మద్దతుగా నిలవాలని కోరారు. కార్యక్ర మంలో తాళ్ళూరు మండలా నికి చెందిన టీడీపీ నేతలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



కడపలో మేడా కలకలం

(మూడో పేజీ తరువాయి)

ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి వచ్చిన జిల్లా నాయకులను మేడా వర్గీయులు అడ్డుకొని నిరసన తెలిపారు. రాజంపేటలోని కొందరు నేతలు, మేడా వర్గీయులు జిల్లా నాయకుల మధ్య వాగ్వివాదం చోటుచేసుకోవడం, నిరసనలు తెలపడంతో పోలీసుల జోక్యం అనివార్యమైంది. ఆ తర్వాత జిల్లా నాయకులు సమావేశం బదులు విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి మేడాపై విమర్శలు చేశారు.

ముందుగానే అప్రమత్తం

రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి వై సీపీలో చేరుతున్నట్లు ప్రచారం చేస్తుండటంతో తెలుగుదేశం పార్టీ అధిష్టానం ముందుగానే అప్రమత్తమైంది. ముఖ్యమంత్రి కూడా మేడా పార్టీని వీడుతారన్న భావనతో వున్నట్లు తెలుస్తోంది. ఈ కారణంగానే మంత్రి ఆదినారాయణరెడ్డి, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి జిల్లా నేతలతో కలసి రాజంపేటలో తెలుగుదేశం పార్టీ శ్రేణులతో సమావేశం ఏర్పాటుచేసేందుకు వెళ్ళారు. ఎమ్మెల్యేకు, మాకు సమాచారం ఇవ్వకుండా ఎలా సమావేశం పెడతారని దేశం నాయకులు, మేడా వర్గీయులు వారిని అడ్డుకోవడం వాగ్వివాదానికి దారి తీసింది. అయితే మేడా మల్లికార్జునరెడ్డికి సమాచారం ఇచ్చామని వారు చెప్పినా దానిని పట్టించుకోలేదు. సమాచారం ఇవ్వకుండానే మీటింగ్ జరుపుతారా అంటూ నిరసన తెలిపారు.

బలమైన అభ్యర్థిని నిలబెడతాం: ఆది

రాజంపేటలో మేడా మల్లికార్జునరెడ్డి కంటే బలమైన అభ్యర్థిని నిలబెడతామని మంత్రి ఆదినారాయణరెడ్డి పేర్కొన్నారు. ఆయన జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డితో కలసి విలేఖరులతో మాట్లాడారు. మేడా మల్లికార్జునరెడ్డి పార్టీ మారితే హుందాగా బయటకు వెళ్ళాలని నైతిక విలువలు లేకుండా చేసి వెళ్ళడం తగదని విమర్శించారు. మేడా బయటకు వెళితే అంతకన్నా బలమైన అభ్యర్థిని ఎన్నికల్లో పోటీకి దింపుతామని పేర్కొన్నారు. మేడా మల్లికార్జునరెడ్డికి టీడీపీలో సముచిత స్థానం కల్పించామని, నిధులు కూడా అత్యధికంగా విడుదల చేశామని తెలిపారు. మేడాకు ప్రభుత్వ విప్‌గా కూడా అవకాశం కల్పించిందని ఆయన తండ్రి రామకృష్ణారెడ్డికి టీటీడీ బోర్డు మెంబర్‌గా అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశానికి ఆయన ఆహ్వానించినా రాలేదని పేర్కొన్నారు. 36 ఏళ్ళ సుదీర్ఘ చరిత్ర కలిగిన టీడీపీ ఇలాంటి బెదిరింపులకు లొంగదన్నారు. ఒకరిద్దరు పోయినంత మాత్రాన పార్టీకి నష్టం జరగదని తెలిపారు. ఈ నెల 28న ముఖ్యమంత్రి వద్ద రాజంపేట నేతలు కార్యకర్తలతో సమావేశం జరుగుతుందని పేర్కొన్నారు.



నేను దొడ్డిదారిన పార్టీలోకి రాలేదు : మేడా

మంత్రి ఆదినారాయణరెడ్డి నాకు చెప్పడానికి ఆయన ఎవరని ఆయనలాగా నేను దొడ్డిదారిన పార్టీలోకి రాలేదని ప్రజల ఓట్లతో తెలుగుదేశంలో గెలిచానని రాజంపేట ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ మేడా మల్లికార్జునరెడ్డి ఆదినారాయణరెడ్డిపై ఫైర్ అయ్యారు. ఆదినారాయణరెడ్డి, శ్రీనివాసరెడ్డిలు రౌడీయిజం చేసుకుంటే అక్కడ చేసుకోవచ్చని ఇక్కడ కుదరదని పేర్కొన్నారు.

వైఎస్ఆర్‌తో వారే కుమ్మక్కయారని ఒకటి రెండు రోజుల్లో తాను సీఎంను కలుస్తానని, ఆ తర్వాత కార్యకర్తలతో మాట్లాడి భవిష్యత్ నిర్ణయం ప్రకటిస్తానని విలేఖరులతో మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ నేతలు కొందరు తనపై పచ్చి అబద్ధాలు చెబుతున్నారని తనకు రాజంపేట సమావేశం గురించి సమాచారం లేదని పేర్కొన్నారు. టీడీపీకి వ్యతిరేకంగా పనిచేసే వారితో కలసి వారు సమావేశం నిర్వహించారని మాట్లాడారు.

తాను చిత్తశుద్ధితో పార్టీ కోసం పని చేస్తున్నానని నా కుటుంబాన్ని కూడా త్యాగం చేశానని అయినా దేశం నేతలు కుట్రలు చేస్తున్నా రన్నారు. జమ్మలమడుగులో ఆదినారా యణరెడ్డి కంటే నేనే రాజంపేటలో అత్యధికంగా పార్టీ సభ్యత్వం చేశానన్నారు. సీఎంతో సమావేశమై కార్యకర్తలు ఎలా నిర్ణయిస్తే అలా భవిష్యత్ కార్యచరణను ప్రకటిస్తానని, ఇలాంటి ఉడత బెదిరింపులకు బెదరనని అన్నారు. ఒక వైపు మేడా కంటే బలమైన నాయకున్ని రాజంపేట అభ్యర్థిగా నిలబెడతామని మంత్రి ఆది చెప్పడం, తాను సీఎంను కలుస్తానని, టీడీపీ నేతలు కుట్రలు చేస్తున్నారని మేడా మాట్లా డుతుండటంతో రాజంపేట తెలుగుదేశం పార్టీ కార్యకర్తల్లో అయోమయం, జిల్లా తెలుగుదేశం పార్టీలో అలజడి నెలకొంది.

అభ్యర్థి కోసం ఆరా

మేడా మల్లికార్జునరెడ్డి వైసీపీలోకి వెళతారన్న స్పష్టమైన అభిప్రాయంతో వున్న టీడీపీ నేతలు రాజంపేటకు ప్రత్యామ్నాయంగా బలమైన అభ్యర్థిని బరిలోకి దింపేందుకు ఆరా తీస్తున్నారు. మాజీ ఎమ్మెల్సీ చెంగల్రాయుడు, ప్రస్తుతం వైసీపీలో వున్న ఆకేపాటి మురళీరెడ్డి పేర్లతో పాటు రెడ్ బస్ అధినేత చమర్తి చరణ్‌రాజ్ పేర్లు వినబడుతున్నాయి. వీరితో పాటు మాజీమంత్రి పసుపులేటి బ్రహ్మయ్య, కడపకు చెందిన జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి హరిప్రసాద్, మహిళానాయకురాలు కుసుమకుమారిలు కూడా టికెట్ ఆశావహుల్లో వున్నారు.



ఐక్య నినాదం ఎంతవరకు..?

◆ మహాకూటమి మంత్రం ఫలించేనా? ◆ ప్రధాని అభ్యర్థిపై ఎవరి మదిలో ఏముంది? ◆ మోడీ అభివృద్ధి మంత్రం ముందు.. విపక్షాల మోడీ హఠావో నినాదం పనిచేసేనా? ◆ ఎన్నికల వరకు కలిసి ఉండేదెందరు?

న్యూఢిల్లీ: లోక్‌సభ ఎన్నికలు ముంచుకొస్తున్నకొద్దీ అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. మోడీ వర్సెస్ ప్రతిపక్షాలు అన్నట్లుగా జరగబోతున్న సార్వత్రిక ఎన్నికల్లో... గెలుపు కోసం ఇరు వర్గాలు సర్వశక్తులు ఒడ్డుతున్నాయి. మోడీని గద్దెదించడమే లక్ష్యంగా విపక్ష పార్టీలన్నీ ఏకతాటిపైకి వచ్చి కోల్‌కతా వేదికగా ఐక్యతా భారత్ ర్యాలీ నిర్వహించిన వేళ.. ఎవరి వ్యూహం ఏంటనేదానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. కొల్‌కతా ర్యాలీలో 23 ప్రతిపక్షాల పార్టీల నాయకులు ఒక్కోసింహంలా గర్జించినా..నిన్న, మొన్నటి వరకు వైరి వర్గాలుగా ఉన్న పార్టీలు మోడీ కోసం క్షేత్రస్థాయి కేడర్‌ను ఏకతాటిపై నిలబబెడుతాయా అన్నదే అందరిమదిలో తొలుస్తున్న ప్రశ్న. పార్టీ సిద్ధాంతాలను పక్కనబెట్టి మోడీ.. హఠావో.. దేశ్ బచావో అంటూ ప్రతిపక్షాల నేతలు నినదించినా ఎన్నికల నాటికి ఎవరి బంధం ఎలా ఉండబోతుందోనన్న సందేహం నెలకొంది. మహాకూటమి ప్రధాని అభ్యర్థి ఎవరనేది మాకు ముఖ్యంకాదు..మోడీని గద్దె దించడమే మా ఏకైక లక్ష్యం అంటూ అన్ని ప్రతిపక్షాలు ముక్తకంఠంతో గర్జిస్తున్నా.. అది ఆచరణ సాధ్యమేనా అనేది చర్చనీయాంశమైంది.

సామాన్యుడి మదిలో ఏముంది

దేశ రాజకీయాలను నిశితంగా పరిశీలిస్తున్న సగటు ఓటరు రెండు వర్గాల కదలికలు గుర్తెరి ఉంటాడు. 2016 లో పాత పెద్దనోట్ల రద్దు, 2017 లో ఒకే దేశం-ఒకే పన్ను పేరుతో జీఎస్టీని అమలులోకి తెచ్చిన విధానాలు తమను తీవ్ర ఇబ్బందులు పాలు చేశాయని తెలిసినా.. దేశానికి కాబోయే భావి ప్రధాని ఈ మహాకూటమిని ఉన్నారా.. అని తనను తాను ప్రశ్నించుకుంటున్నాడు. మనసులో మోడీ విధానాలను తీవ్రంగా వ్యతిరేకించే ఓటరు కూడా మోడీని ఎదుర్కొని దేశాన్ని అభివృద్ధి భాటలో నడిపించగల సత్తా ఉన్న నాయకుడు ఈ మహాకూటమిలో అసలున్నాడా..? అని పరిపరి విధాలుగా ఆలోచిస్తున్నాడు. మోడీ వర్సెస్ ఆల్ గా చెప్పుకునే లోక్‌సభ ఎన్నికల్లో ఓటువేసే సగటు ఓటరు మదిలోఉన్న ఈ ప్రశ్నలకు సమాధానం ఇచ్చుకోవాల్సింది కూడా అతడే. యూపీఏ హయాంలోని 10 ఏళ్ల పాలనలో కుంభకోణాలు, లంభకోణాలను చూసిన వాడిగా.. నీచ రాజకీయాలపై రోతపుట్టి.. 2014 లో మోడీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వానికి అధికారం కట్టబెట్టిన ఓటరు.. 2019 లో ఈవీఎం మెషన్ పై వేసే వేలిముద్ర ప్రభావం ఎలా ఉంటుందోనని ముందుగానే ఆలోచించుకుంటున్నాడు. ఈ నేపథ్యంలో ఒక్క కోల్‌కతా ర్యాలీలో విపక్షాలు సిద్ధాంత వైరుధ్యాలను పక్కనబెట్టి ఏకతాటిపైకి వచ్చాయని విశ్వసిస్తాడా..? అనేది కూడా సందేహమే.

భావి ప్రధానిపై తలోమాట

మహాకూటమి ప్రధాని అభ్యర్థి ఎవరనేది ముఖ్యం కాదు.. మోడీని గద్దెదించడమే ముఖ్యమని కోల్‌కతా ర్యాలీలో కీలక నాయకులంతా నినదించారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రధాని ఎవరని ముందుగా ప్రకటించడం అసలు ఆనవాయితీయే కాకపోయినా.. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో అదే అనివార్యమైంది. దేశప్రయోజనాలను కాపాడే వ్యక్తి.. ప్రపంచ దేశాల్లో భారత కీర్తిని చాటే నాయకుడు.. స్నేహశీలి.. దౌత్యవేత్త



> కోల్‌కతా వేదికగా జరిగిన మహాకూటమి ర్యాలీలో నేతలంతా ముక్తకంఠంతో.. హృదయాలు కలవకపోయినా..కనీసం చేతులు కలుపుదాం అని నినదించారు. పార్టీల మధ్య ఉన్న వైరుధ్యాలను పక్కనబెట్టి.. ఏకసంకల్పంతో మోడీని గద్దెదించుదాం అంటున్నారు. ఇది ఒక ర్యాలీలోని మాటా.. లేక వారి మదిలోని మాటా.. అనేది సామాన్యుడి ప్రశ్న.
>
> **కూటమి నేతల మదిలో ఏముంది**
>
> మాజీ ప్రధానులు, మాజీ ముఖ్యమంత్రులు, కేంద్ర మాజీ మంత్రులు,కీలక నేతలు ఒక్కొక్కరుగా మోడీ హఠావో నినాదం ఇచ్చినా...క్షేత్రస్థాయిలో కేడర్‌ను ఒప్పించగలరా.. నిన్న,మొన్నటి వరకు విరోధులుగా ఉన్న పార్టీల నేతలు, కార్యకర్తలు మోడీని గద్దెదించేందుకు ఏకమౌతారా..? లేక పైపైకి నినాదాలతో సరిపెట్టుకుని మోడీకే మేలు చేస్తారా..? అనేది చర్చనీయాంశమైంది.

అయిన వ్యక్తే ప్రధాని అయితే పోటీ ప్రపంచంలో మనకు మంచిరోజులుంటాయన్నది అందరిమాట. ఈ నేపథ్యంలోనే మహాకూటమి ప్రధాని అభ్యర్థి ఎవరనే ప్రశ్న సామాన్యుడి మదిలోనూ ఉద్భవించింది. స్టాలిన్ లాంటి నాయకులు రాహుల్‌గాంధీయే భావి ప్రధాని అంటూ చెప్పుకుంటున్నారు. మరికొందరు మోడీని మించిన ఘనపాటి చంద్రబాబేనంటూ కీర్తిస్తున్నారు. ఇంకొందరు మమతా బెనర్జీయే ఢిల్లీని శాసిస్తారు అని ప్రచారం చేసుకుంటున్నారు. ఈ ముగ్గురే కాదు మహాకూటమిలోని 23 మంది నాయకుల్లో డజను మంది ప్రధాని పదవికి పోటీపడుతున్నావారే. పైపైకి మేమేంటే ఒక్కటే.. మోడీ హఠావోయే మా నినాదం అని చెప్పుకుంటున్నా.. అంతర్గతంగా మాత్రం ప్రధాని కావాలన్న ఆశ కీలక నాయకుల్లో ఉంది. ఈ నేపథ్యలో మరో మూడు నెలల్లో ఎవరెలా మారుతారో అన్న సందేహాలు నెలకొన్నాయి.

తెలంగాణ సీన్ రిపీటయ్యేనా..?

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలకు ముందు తెలంగాణలో ప్రజాకూటమిగా జతకట్టినా పార్టీల ఏకైక నినాదం కేసీఆర్ హఠావో.. తెలంగాణ బచావో.. వారసత్వ రాజకీయాలను తరిమికొడదాం.. కూటమికి అధికారం కట్టబెడదాం అంటూ ప్రజా కూటమి నేతలు నినదించారు. ఎన్నికలకు వారం పది రోజుల ముందు నుంచి పేపర్లు, టీవీల్లో ప్రకటనలో ఊదరగొట్టారు. క్షేత్రస్థాయి పర్యటనలు చేయకుండా హోటళ్లు, ఆఫీసుల్లో మీటింగులు పెట్టుకుని.. పుణ్యకాలాన్ని వృథా చేశారు. సీట్ల సర్దుబాటులో నాన్చుడు ధోరణితో బోల్తాపడ్డారు. ఈ విషయాన్నింటినీ ముందుగానే పసిగట్టిన కేసీఆర్ దాదాపు మూడు నెలల ముందే అభ్యర్థులను ప్రకటించి.. నియోజక వర్గాలన్నింటినీ చుట్టేశారు. ప్రతిపక్షాల నినాదం కేసీఆర్ హఠావో అయితే.. కేసీఆర్‌ది అభివృద్ధి నినాదం.. నాలున్నరేళ్లలో చేసిన అభివృద్ధిని చూడండి.. ఓటేయండి అని సెంటిమెంట్‌తో దూసుకుపోయారు. ప్రజల మనసు గెలిచి అనుకున్నది సాధించారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కూడా సరిగ్గా ఇదే ఫార్ములాను ఫాలో అవుతోంది. తెలంగాణలో రాష్ట్రంలో విజయవంతమై ప్రజల ఆదరాభిమానాలను చూరగొన్న రైతుబంధు, రైతు బీమా లాంటి పథకాలకు శ్రీకారం చుట్టబోతోంది. మోడీ కూడా తన

ప్రసంగాల్లో మహాకూటమి నేతలను ఇదే రీతిలో ఎద్దేవా చేస్తున్నారు. విమర్శలు సంధిస్తున్నారు. ఎమర్జెన్సీ సమయంలో జైల్లో పెట్టించిన నేతలు...జైలు శిక్ష అనుభవించిన నేతలు ఏకతాటిపైకి రావడం నమ్మదగిన విషయమేనా.. రాజరికం.. సామ్రాజ్యవాదం కోసమేగా వారి ప్రయత్నాలు అని తిప్పికొడుతున్నారు.

అభివృద్ధి మంత్రంతో మోడీ దూకుడు

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నాలుగున్నరేళ్లలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు.. సంక్షేమ పథకాలనే ప్రచారాస్త్రాలుగా వాడుకుని ప్రజల్లోకి వెళ్తోంది. ప్రధాని మోడీయే స్వయంగా రంగంలోకి దిగి ప్రతిపక్షాలన్నింటినీ ఏకిపారేస్తున్నారు. విపక్షాలు జతకట్టిన మహాకూటమి సామ్రాజ్యవాదం కోసం ప్రయత్నిస్తుంటే.. తాము సాధికారత కోసం కృషి చేస్తున్నామని ప్రజలను చైతన్య పరిచే ప్రయత్నం చేస్తున్నారు. రాజరికమే ప్రతిపక్షపార్టీల లక్ష్యమంటూ వాగ్బాణాలను సంధిస్తూ దూసుకుపోతున్నారు. బూత్ లెవల్ బీజేపీ కార్యకర్తలను చైతన్యం చేయడం ద్వారా బీజేపీ లక్ష్యాలు.. దేశ ప్రయోజనాలు ప్రజలకు వివరించడం.. ప్రతిపక్షాల రాజకీయ దురుద్దేశం వంటివి మోడీ ప్రసంగాల్లో ప్రధానంగా ప్రస్ఫూటిస్తున్నాయి. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో దేశంలో రెండు రకాల రాజకీయాలు నడుస్తున్నాయని చెబుతూనే... తాము అభివృద్ధి ఎజెండాతో ఎన్నికలకు వెళ్తుంటే.. ప్రతిపక్షాలు అధికారమే లక్ష్యంగా అవకాశవాద ధోరణితో కూటమిగా ఏర్పడ్డాయని చురకలంటిస్తున్నారు. ఉప్పు-నిప్పులా ఉండే పార్టీలు.. కూడా లోపాయికారి ఒప్పందాలతో జనాన్ని బురిడీ కొట్టిస్తున్నాయని ప్రతిపక్షాలపై మోడీ దుమ్మెత్తిపోస్తున్నారు.

పెద్దన్న కాంగ్రెస్సేనా..?

మహాకూటమి ర్యాలీకి కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ, యూపీఏ ఛైర్ పర్సన్ సోనియా గాంధీ హాజరుకాకపోయినప్పటికీ తమ నేతలతో వారు సందేశాలు పంపించారు. వచ్చే లోక్‌సభ ఎన్నికలు సాధారణమైనవి కావు.. ప్రజాస్వామ్యంపై దేశానికి ఉన్న విశ్వాసాన్ని పునరుద్ధరించేవి.. లౌకిక విలువల్ని పరిరక్షించుకునేవి అంటూ సోనియా పంపిన సందేశ సారాంశం మోడీని ఇంటికి పంపడమే. అయితే ప్రస్తుత లోక్‌సభలో అత్యధిక స్థానాలను కలిగిన ప్రతిపక్ష పార్టీగా ఉన్న కాంగ్రెస్ పార్టీ భావి ప్రధాని రాహుల్ గాంధీయే అంటూ ఊదరగొడుతోంది. ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో ఎవరికి వారే బరిలోకి దిగిన నేతలంతా..లోక్‌సభ ఎన్నికలు జరిగేంతవరకు ఏకతాటిపైన ఉంటారా.. ఉన్నా కాంగ్రెస్‌కు పెద్దన్న బాధ్యతను అప్పగిస్తారా అనేది అనుమానమే. గతంలో కాంగ్రెస్ పార్టీకి బయటినుంచి మద్దతిచ్చిన వామపక్ష పార్టీలు కోల్‌కతా ర్యాలీకి హాజరుకాకపోవడం కూడా ప్రతిపక్షాల బలాన్ని తగ్గించడమే అవుతుందన్నది విశ్లేషకుల మాట. ఈ నేపథ్యంలో రాహుల్ నాయకత్వాన్ని ప్రతిపక్షాలన్నీ అంగీకరిస్తాయా.. అనేది చర్చనీయాంశమైంది.

వారిది అవినీతి, అస్థిర కూటమి

◆ ఈబీసీలకు రిజర్వేషన్లతో నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు ◆ ప్రతిపక్షాలపై ప్రధాని మోడీ విమర్శలు



మర్గోవా: కోల్‌కతా వేదికగా ప్రతిపక్ష పార్టీలన్నీ ఏకమైన వేళ ప్రధాని మోడీ మరోసారి వైరి వర్గాలపై నిప్పులు చెరిగారు. ప్రతిపక్షాల మహాకూటమి అవినీతి, అస్థిరత, ప్రతికూల కలయికగా అభివర్ణించిన మోడీ.. వారిది మనీ పవర్ నినాదమైతే.. బీజేపీది పీపుల్ పవర్ నినాదమని చమత్కరించారు. లోక్‌సభ ఎన్నికలు సమీ పిస్తున్న వేళ బీజేపీ కేడర్‌ను చైతన్యపరుస్తున్న మోడీ.. ఆదివారం మహారాష్ట్ర, దక్షిణ గోవాలోని కొల్హాపూర్, హట్కానాన్గిల్, మధా, సతర పార్లమెంట్ నియోజక వర్గాల బీజేపీ బూత్‌లెవల్ కార్యకర్తలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంభా షించారు. అవినీతి, అక్రమాలు ఎరిగిన నేతలంతా కోల్‌కతా ర్యాలీలో డజనుకు పైగా పార్టీలు ఏకమై మోడీని గద్దె దించడని, ఈవీఎం బదులు బ్యాలెట్ పేపర్ పద్ధతి పెట్టాలని నినదించారని దుయ్యబట్టారు. బోఫోర్స్ కుంభకోణానికి పాల్పడిన నేతలతో వేదికను పంచుకున్న పార్టీలు ఏ లక్ష్యంతో ముందుకెళ్తున్నాయని ఎద్దేవా చేశారు. నిజం ఎన్నటికీ దాగి ఉండబోదన్న మోడీ.. పెట్టుబడిదారులు, అవినీతి రాయుళ్లు, కుంభకోణాలు చేసిన వాళ్లే మహాకూటమిగా ఏర్పడ్డారని మండి పడ్డారు.125 కోట్ల మంది ప్రజల కలలు, ఆశయాలను నిజం చేసే వారితోనే బీజేపీ జతకడుతుందని మోడీ చెప్పుకొచ్చారు. కోల్‌కతా ర్యాలీ వేదికను పంచుకున్న వారిలో వారసత్వ రాజకీయాలను పెంచిపోషించే వారే ఎక్కువని విమర్శించారు. అలాంటి వారికి రాజ్యాంగ వ్యవస్థలపై విశ్వాసం ఉండబోదన్న మోడీ.. ఇలాంటి ప్రమాదకర క్రీడలు దేశ భవిష్యత్‌కుమంచివి కాదని ఉద్బోధించారు. ఇటీవల కేంద్రం తీసుకొచ్చిన ఈబీసీ రిజర్వేషన్లతో ప్రతిపక్ష నాయకులు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారని విమర్శించారు.

'అమరావతి నిర్మాణంపై పర్యవేక్షణకు కొత్త వ్యవస్థ'

అమరావతి, ఆంధ్రప్రభ : అమరావతి రాజధాని నగర నిర్మాణ పనుల పురోగతిని పర్యవేక్షించేందుకు ప్రత్యేక ఫలితాల ఆధారిత పర్యవేక్షణ మదింపు వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు ఏపీసీఆర్డీయే అధికారులు కసరత్తు ప్రారంభించారు. గతంలో జరిగిన సిఆర్డీయే సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ తరహా వ్యవస్థను ఏర్పాటు చేయాలని సిఆర్డీయే అధికారులను ఆదేశించారు. ఈ వ్యవస్థతో రోజువారీ నిర్మాణ పనులు పురోగతి పరిశీలనతో పాటు క్లిష్టమైన అంశాలను గుర్తించి వాటి ప్రభావాన్ని విశ్లేషించుకునే అవకాశం ఏర్పడుతుంది. అందుకు అనుగుణంగా కార్యాచరణను రూపొందించుకునే వెసులుబాటు కలుగుతుంది. భవనాల నిర్మాణం, సామాజిక మౌలిక సదుపాయాలు వంటి వివిధ అంశాలను సమన్వయం చేసుకుంటే అపుడే ఏకకాలంలో వాటిని పూర్తి చేసే అవకాశం ఉంది. ఈసరి కొత్త వ్యవస్థతో ఫలితాలు, ప్రభావంపై ప్రత్యేకంగా దృష్టిసారించే అవకాశం ఏర్పడుతుంది. క్లిష్టమైన అంశాలను గుర్తించడం లోనే కాక క్షేత్ర స్థాయిలో ఎదురయ్యే సమస్యలు, విధానపరమైన నిర్ణయాలకు సంబంధించిన అంశాల్లో రోజువారి విశ్లేషణకు ఈ కొత్త వ్యవస్థ దోహదపడుతుందన్న ముఖ్యమంత్రి సూచనలకు అనుగుణంగా సిఆర్డీఏ అధికారులు ప్రయత్నాలు ప్రారంభించారు. దీనివల్ల సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండగలుగుతారన్నది ఉన్నతాధికారుల అభిప్రాయంగా ఉంది. మొత్తం మీద ఈ వ్యవస్థ పరిష్కార యంత్రాంగంలో ఒక భాగంగా ఉండే అవకాశం ఉంది. ప్రభుత్వం అమరావతిలో రోడ్లు, గృహ నిర్మాణ ప్రాజెక్టులు, ప్రైవేటు యూనివర్సిటీలు, హోటళ్ల ఏర్పాటు వంటి మౌళికసదుపాయాల కల్పనతో రాజధానిలో స్థానిక ఆర్థిక వ్యవస్థ కొంతమేర వృద్ధి చెందుతోందన్న విషయాన్ని అధికారులు అంగీకరిస్తున్నారు.

హోదా ఊసెత్తని బాబు: పార్థ సారథి

అమరావతి, ఆంధ్రప్రభ: ఫెడరల్ ఫ్రంట్ అంశంపై వైకాపా అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మాట్లాడిన ప్రతి మాటలోనూ స్పష్టత ఉందని, కానీ కోల్‌కతాలో చంద్రబాబు చేసిన ప్రసంగంలో ప్రత్యేక హోదా, విభజన చట్టాల గురించి పల్లెత్తి మాట కూడా మాట్లాడలేదని... అదే జగన్, చంద్రబాబుల మధ్య తేడా అని వైకాపా రాష్ట్ర అధికార ప్రతినిధి కొలుసు పార్థసారథి అన్నారు. విజయవాడ రాష్ట్రపార్టీ కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ప్రత్యేక హోదా గురించి జగన్ మోహన్ రెడ్డికి ఉన్న చిత్తశుద్ధి, పోరాట పటిమ దీని ద్వారా అర్థమౌతుందన్నారు. నాలుగున్నరేళ్లపాటు బీజేపీతో పొత్తులో ఉన్న చంద్రబాబు కనీసం అంశాలను లేవనెత్తలేకపోయారని విమర్శించారు.

ముగిసిన బెలూన్ ఫెస్టివల్


అరకులోయ, (విశాఖపట్నం), ప్రభ న్యూస్ : విశాఖ మన్యంలో నిర్వహిస్తున్న బలూన్ ఫెస్టివల్-2019 ఆదివారంతో విజయవంతంగా ముగిసింది. రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక శాఖ ఆధ్వర్యంలో అందాల అరకులోయలో మూడు రోజుల పాటు నిర్వహించిన అరకు బెలూన్ ఫెస్టివల్ 15 దేశాలకు చెందిన సభ్యులు ప్రాతినిధ్యం వహించారు. పర్యాటకులను, సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంది. ఆదివారం గిరిజన సంక్షేమ శాఖ మంత్రి కిడారి శ్రావణ్‌కుమార్ తల్లి పరమేశ్వరి, సోదరి, సీతంపేట ఐటిడిఎ పీవో లోతేటి శివశంకర్‌లు బెలూన్లల్లో ఎక్కి గగనతలంలో విహరించారు. ఈ కార్యక్రమంలో సమాచార శాఖ ఉప సంచాలకుడు వి.మణిరాం, ఏపీవో పి.వెంకటరాజ్‌గౌడ్, టూరిజం అధికారులు పాల్గొన్నారు.

ఐక్యతా ప్రతిమను సందర్శించిన ఉపరాష్ట్రపతి



న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ : సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ విగ్రహం భారతదేశ ఐక్యతకు చిహ్నమని, ఆయన దూరదృష్టికి భారత జాతి కృతజ్ఞతా భావం కలిగి ఉంటుందని ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. గుజరాత్ పర్యటనలో ఉన్న ఆయన కేవడీయ వద్ద ఉన్న ఐక్యతా ప్రతిమను (స్టాట్యూ ఆఫ్ యూనిటి) సందర్శించి, సర్దార్ పటేల్ స్మృతికి నివాళులు అర్పించారు. అనంతరం ఆనంద్ జిల్లా కరంసద్‌లోని పటేల్ బాల్యం గడిచిన ప్రాంతాన్ని, ప్రాథమిక విద్యనభ్యసించిన పాఠశాల ఉన్న వల్లభభాయ్ పటేల్ మెమోరియల్‌ను ఉపరాష్ట్రపతి సందర్శించారు. పటేల్ ట్రస్టుకు ఐదు లక్షల రూపాయల విరాళాన్ని ప్రకటించారు. తానెంతో అభిమానించే సర్దార్ పటేల్ స్మారకాలను సందర్శించడం ఎంతో ఆనందంగా ఉందని వెంకయ్య నాయుడు హర్షం వ్యక్తం చేశారు. స్వరాజ్య సంగ్రామ చరిత్రలో పటేల్ వంటి ఎంతో మంది మహనీయుల పాత్రను సరైన విధంగా ఆవిష్కరించలేదని, ఐక్యతా విగ్రహం అటువంటి అసమతౌల్యతను సరి చేస్తుందని అభిప్రాయపడ్డారు. భారతదేశాన్ని ఒక్కటి చేయడంలో సర్దార్ పటేల్ చూపిన చొరవ, దేశ నిర్మాణంలో వారి దూరదృష్టి మరిచి పోలేనివని కొనియాడారు. స్టాట్యూ ఆఫ్ యూనిటి సందర్శన అనంతరం దేశ చరిత్ర, ఉన్నతమైన భారతమాత పుత్రుడి గురించి తెలుసుకోవడానికి ప్రతి ఒక్కరూ ఈ విగ్రహాన్ని సందర్శించాలని సందర్శకుల పుస్తకంలో తన అభిప్రాయాన్ని ఉప రాష్ట్రపతి రాశారు. వల్లభ్‌భాయ్ పటేల్ బాల్యం గడిచిన ప్రదేశాన్ని చూస్తూ భావోద్వేగానికి లోనయ్యానని అదే విధంగా కరంసద్‌లో సందర్శకుల పుస్తకంలో తన భావాలను పొందుపరిచారు.చారిత్రక ఐక్యతా ప్రతిమను సందర్శించడం ఎంతో ఆనందంగా ఉంది. 182 మీటర్ల ఎత్తైన ఈ విగ్రహం భారతదేశ ఏకత్వాన్ని సాకారం చేసిన సర్దార్ వల్లభ భాయ్ పటేల్ స్మృతి చిహ్నం అని కొనియాడరు.

రిసార్ట్‌లో కొట్టుకున్న ఎమ్మెల్యేలు



బెంగళూరు: కర్నాటకలో క్యాంప్ రాజకీయాలు రిసార్ట్ డ్రామాలు నేతల మధ్య కుమ్మలాటలకు వేదికయ్యాయి. బీజేపీ ఆకర్ష్ మంత్రానికి లోనైనట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న కాంగ్రెస్ ఎమ్మెల్యే మరో ఎమ్మెల్యేపై పిడిగుద్దుల వర్షం కురిపించారు. అంతటితో ఆగకుండా మద్యం బాటిల్‌లో తలపై బాదారు.. బల్లారి జిల్లాకు చెందిన విజయనగర ఎమ్మెల్యే ఆనంద్ సింగ్,కాంపి ఎమ్మెల్యే గణేష్ మధ్య మాటమాటా పెరగడంతో ఘర్షణకు దిగారు. గణేష్ పార్టీ పిరాయింపులకు పాల్పడి బీజేపీలోకి వెళ్లే యోచనలో ఉన్నారని.. ఆనంద్ పదేపదే మాట్లడటంతో ఘర్షణ జరిగినట్లు తెలుస్తోంది. దాడిలో గాయపడిన ఆనంద్‌ను సహచర ఎమ్మెల్యేలు సమీప ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇద్దరు ఎమ్మెల్యేల మధ్య ఘర్షణపై కాంగ్రెస్ అధికార ప్రతినిధి మధుయాష్కిగౌడ్ మాట్లాడుతూ.. వారిద్దరూ ఒకే జిల్లాకు చెందిన వారు కావడంతో బిజినెస్ వ్యవహారాల్లో వచ్చిన తేడాతోనే వాగ్యూద్ధానికి పాల్పడి ఉంటారని పేర్కొన్నారు. వారి గొడవతో రాజకీయాలకు సంబంధం లేదని అన్నారు. కర్నాటకలో సంకీర్ణ ప్రభుత్వానికి ముప్పు వాటిల్లే ప్రమాదముందని ముందు జాగ్రత్తపడిన కాంగ్రెస్ తమ ఎమ్మెల్యేలను రెండ్రోజులగా బెంగళూరు సమీపంలో ఈగల్టన్ రిసార్ట్‌లో ఉంచింది. నలుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు బీజేపీ గాలం వేసిందన్న సమాచారంతో మరింత మంది చేజారకుండా కాంగ్రెస్ వారందరినీ రిసార్ట్‌కు తరలించింది.

చంద్రబాబు బండారాన్ని బయటపెడతాం


జీవీఎల్ నరసింహారావు

అమరావతి, ఆంధ్రప్రభ : కేంద్ర పథకాలను తన పథకాలుగా చెప్పుకుంటూ అంతులేని అవినీతికి పాల్పడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు బండారాన్ని త్వరలో బయటపెడతామని బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి జీవీఎల్ నరసింహారావు హెచ్చరించారు. ఆదివారం గుంటూరులోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన బీజేపీ రాష్ట్రస్థాయి సమావేశం అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏపీలోని చంద్రబాబు ప్రభుత్వం అవినీతి, ఆర్భాటం, ప్రచారాలకు నిలువెత్తు నిదర్శనంగా మారిందన్నారు. చంద్రబాబు రాష్ట్రాభివృద్ధికి చేసింది ఏమీలేదని, రాజకీయాలకు అతీతంగా ఏపీకి వేలాది కోట్లను ప్రధాని మోడీ కేటాయిస్తున్నారని చెప్పారు. టీడీపీ పాలకులు తమ అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు కేంద్రంపై రోజుకొక విమర్శ చేస్తూ పబ్బం గడుపు కుంటున్నారని, సాక్ష్యాత్తు దేశ ప్రధాని మోడీపై చేస్తున్న వారి వ్యాఖ్యలను ప్రజలు అసహ్యించుకుంటున్నారని తెలిపారు.

నేడు సంపూర్ణ చంద్రగ్రహణం

అమరావతి, ఆంధ్రప్రభ : ఈనెల 21న సంపూర్ణ చంద్రగ్రహణం ఏర్పడనుంది. ఇది ఈ శతాబ్దపు తొలి మహాద్భుతపు సంపూర్ణ చంద్రగ్రహణంగా దీనిని జ్యోతిష్య పండితులు అభివర్ణిస్తున్నారు. భారత కాలమానం ప్రకారం ఈనెల 21వ తేదీ దుయం 9.04 గంటల నుండి మధ్యాహ్నం 1.51 గంటలకు ఖగోళంలో కర్కాటక రాశిలో పుష్యమి నక్షత్రంలో రాహు గ్రస్త చంద్రగ్రహణం సంభవించనుంది. సుమారు 62 నిమిషాలపాటు జరిగే ఈ సంపూర్ణ చంద్రగ్రహణం పింగళ (రాగి) వర్ణంతో ఉంటూ ఉత్తర అమెరికా, దక్షిణ అమెరికా, యూరప్ ప్రాంతాల్లో కనబడుతుందని, భారత దేశంలో మాత్రం కనబడదని భారత ప్రభుత్వ ఆమోద గణిత పంచాగ కర్త పొన్నలూరి శ్రీనివాస గార్గేయ వెల్లడించారు. ఈమేరకు ఆయన ఆంధ్రప్రభతో మాట్లాడుతూ, చంద్రుడు సూపర్ బ్లడ్ మూన్‌గా కనబడుతూ అనేక విపత్తులు వస్తాయని ప్రజలు తెలిసీ తెలియక అపోహపడుతున్నారని, భూమికి చంద్రుడు దగ్గరగా వచ్చినప్పుడు పెద్ద పరిమాణంలో కనబడుతూ 30 శాతం అధిక కాంతితో ఉండటాన్ని సూపర్ మూన్ అంటారని ఆయన పేర్కొన్నారు. సూపర్ మూన్ వచ్చే సందర్భాల్లో సంపూర్ణ గ్రహణం వస్తే రాగి రంగులో చంద్రుడు కనపడినందున ఆందోళన చెందాల్సిన అవసరం లేదని గార్గేయ సిద్ధాంతి పేర్కొన్నారు. ఈ ఏడాది జనవరి, ఫిబ్రవరి, మార్చి మూడు మాసాల్లో జాబిల్లి పెద్ద పరిమాణంలో కనబడుతుందన్నారు.శతాబ్దానికి కేవలం నాలుగు సార్లు మాత్రమే గురు, శుక్రుల మహా దర్శనం వృశ్చిక రాశిలో జరుగుతుందన్నారు ఇది ఈ శతాబ్దపు తొలి మహాద్భుత గురు శుక్రుల దివ్వ దర్శనమని, కనుక ఈ శుభ గ్రహాల దివ్య దర్శనాన్ని వీక్షిస్తూ శ్రీ లలితాదేవిని ప్రార్థిస్తే, ప్రజలకు శాంతి కలుగుతుందన్నారు. ఇలాంటి అవకాశాన్ని జారవిడుకోకుండా వీక్షించాలని తెలిపారు. ఇది జారవిడుచుకుంటే మరో 24 సంవతసరాలు వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతందని ఆయన తెలిపారు.

తెలుగు మహిళ సౌండ్ ఇంజనీర్‌కు నారీ వో అవార్డు



న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ : భారత దేశంలోనే తొలి మహిళా మ్యూజిక్ టెక్నీషియన్‌గా రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ చేతుల మీదుగా కేంద్ర ప్రభుత్వ ఫస్ట్ లేడీస్ అవార్డు అందుకున్న తెలుగు సౌండ్ ఇంజినీర్ సాజిదా ఖాన్ లిస్టులో మరో అవార్డు వచ్చి చేరింది. ఆదివారం ఢిల్లీలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవంలో మహిళా సాధికారత కోసం కృషి చేస్తున్న నారీ వో సంస్థ హైదరాబాద్‌కు చెందిన సాజిదా ఖాన్‌ను ఘనంగా సన్మానించింది. సంస్థ వ్యవస్థాపకులు, ఇతర ప్రముఖుల చేతుల మీదుగా ఆమె ప్రశంసా పత్రంతో పాటు అవార్డునూ స్వీకరించారు. టాప్ 200 ప్రముఖ భారత మహిళల జాబితాలోనూ సాజిదా పేరు ఇప్పటికే నమోదైంది. అలాగే సినిమా, సంగీత రంగాల్లో టాప్ 14 తొలి భారతీయ మహిళల లిస్టులోనూ ఆమె పేరుంది.


సిక్కింలో యూబీఐ?

గ్యాంగ్‌టక్: హిమశిఖరాల చెంతనున్న సిక్కిం, భారతదేశంలో కెల్లా చిన్న రాష్ట్రం. కానీ, ప్రపంచ పర్యాటకుల విషయంలో అగ్రస్థానంలో నిలించింది. ప్రభుత్వానికి ప్రధాన ఆదాయవనరు పర్యాటకం రంగమే. దీన్నిబట్టి సిక్కిం ప్రత్యేకత ఏమిటో స్పష్టమవుతుంది. ఆర్థికంగా సిక్కిం మిగులు ఆదాయంతో విరాజిల్లుతోంది. ఇప్పుడు దేశానికే ఆదర్శంగా నిలిచే సరికొత్త ప్రయోగానికి వేదిక కాబోతున్నది. అగ్రదేశాలకు, సంపన్న దేశాలకు సాధ్యంకాని వినూత్న పథకం అమలు చేయాలని సంకల్పించింది. రాష్ట్రంలో మొత్తం 6,10,577 మంది పౌరులున్నారు. వీరందరికీ సార్వజన ప్రాథమిక ఆదాయ పథకాన్ని (యూబీఐ) అమలు చేసేందుకు ఇక్కడి ప్రభుత్వం ఆలోచన చేస్తున్నదంటే ఇదెంత సంపన్న రాష్ట్రమో అర్థమవుతుంది. ఒకవేళ ఇది విజయవంతమైతే సిక్కింకు ప్రపంచ పటంలో ప్రత్యేక గుర్తింపు లభిస్తుంది. తద్వారా పేదరికాన్ని పారద్రోలగలుగుతుంది. ఉద్యోగ, ఉపాధి సవాళ్లను అధిగమించగలుగుతుంది. యూబీఐతో పనిచేసే తత్వం క్షీణిస్తుందని,పైగా ఖజానాకు భారమ వుతుం దని విమర్శిస్తున్న వాళ్లూ లేకపోలేదు.

ఆంధ్రప్రభ సారస్వత వేదిక

సాహితీగవాక్షం

చైనా పద్యాలు



రెండు చోట్లా
హిమాలయాలున్నాయి
పేర్లు వేరు
చల్లదనం ఒకటే!

హిమాలయాలు
సంస్కృత సమాసాలన్నాను
కాదు చైనీస్ పదబంధాలన్నాడు.

మంగోలు దాడుల్లేవని
గోడను కూల్చేస్తామా!
ప్రతిఘటనకది
ప్రతీక.

విమానంలో
వెళ్తున్నప్పుడు
చైనాగోడ నన్ను గుర్తుపట్టి
చెయ్యెత్తి పిలిచింది.

చైనా గోడ దగ్గర
ఓ రాయిని తెంపుకున్నాను
అది చరిత్రకు
సావనీర్.

ఏదైనా
కొంతకాలమే
విప్లవానికీ
సంస్కరణలు తప్పవు

పేదరికమంటే
లగ్జరీలు చాలనవి కాదు
మనశ్శాంతి
లేకపోవడం

ధనరాజ్యాలుగా
పోటీ పడ్తున్నారు
అశాంతి దరిద్రాన్ని
మూటగట్టుకొని

వినిర్మాణంలో
బందీలౌతున్నారు
మస్తిష్కంలో మాత్రం
విశృంఖలత!

ఇది నీకెంత సత్యమో
వారికి అదీ అంతే!
మౌలిక సూత్రాలు
ఎవరికైనా ఒకటే!

- డా॥ ఎన్.గోపి
9391028496

విశ్వంలో ఒంటరి




ఓ మనిషీ.. అలా చూడకు!
నీలో నువ్వే వసివాడకు!
నిన్ను నువ్వే వధించకు!
మనసు మాట అస్సలు వినకు!
రంగేళీ లోకంలో విహరించకు!
దిక్కులు తెలీని కూడలిలో
అలా దిక్కులు చూడకు!
చిక్కుబడ్డ దారంలా నువ్వు
జనారణ్యంలో చిక్కుకోకు!
ఒంటరిగానే వచ్చిపడినా
ఒంటరినని కుములకోకు!
వెలుగుల్లో విహరించిన నువ్వే
విలాపాల బాట పట్టకు!
చిమ్మ చీకట్లలో నలిగిన నువ్వే
నిశీధిలో నుసివై పోకు!
ఇంత దూరం వచ్చాక ఇప్పుడు
నీ వాళ్లెవరని లెక్కలేస్తున్నావ్!
నీకెవరో ఉంటారని భ్రమిస్తున్నావ్!
ఎవరో ఒకరుండాలని ఆశిస్తున్నావ్!
కొండంత అనుభవంలోనూ
నువ్వొక అనుభవరాహిత్యానివి!

నీవు నిలుచున్న నేల నీదికాదు
ఐనా నిలవడానికి ఊతమిచ్చి
బతకడానికి బలమిచ్చే
జీవనాధారమది!
నీవు పీల్చే గాలి నీది కాదు
ఐనా ఉచ్ఛ్వాస నిశ్వాసాలతో
నిరంతరం నడిపించే
ప్రాణాధారమది!
జనమంతా నడిచే వీధుల్లో
నీ వీధి ఏదంటే చెప్పగలవా!
అలాగని ఆ వీధుల్లో నడకే
మానేస్తే మనగలమా?
ఈ విశ్వంలో ఏ మూలన
నువ్ ఒదగగలవో చూపగలవా!

అలాగని విశ్వాన్ని కాదని
మరో విశ్వాన్ని వీక్షించగలవా!
ఆ ఆకాశంలో ఏ తార నీదంటే
దరిచేరి ఆ తారను చూపగలవా!
ఆ చెట్టులో ఏ కొమ్మ నీది?
ఈ సృష్టిలో ఏ రుతువు నీది?
వీటికి సమాధానాలు వెతకగలమా?
జవాబులు దొరికితేనే జీవితమా?
నీ ఎదలోని రొదలకు అర్థంలేదు
నీ కంటి ఆకృతులకు రూపం లేదు
నీ మనస్సు వికృతాలకు విరుగుడే లేదు!
అన్నింటికీ అనువైన జవాబులుండవ్
జవాబులున్నా అవే జీవితం కాదు
జవాబుల్లేనివెన్నో నిన్ను నడిపిస్తాయ్!
అందుకే ఓ మనిషి...అలా చూడకు!
నీ అడుగుల చప్పుడు నీకే వినిపిస్తే
నీ గుండె లోతులు నీకే అందితే
అవే నీకు కోటి దిక్కుల దివ్యాస్త్రాలు!!

- వయ్యుస్సారెస్
9000013367

త్రివర్ణ కేతన...



ప్రభాత రవికిరణ తేజస్సులా
ప్రశాంత సంధ్యా సుందరమై
త్రివర్ణ కేతన సువర్ణకాంతుల
సమైక్య బావుటా ఎగురుచున్నది
గగనంతో విహంగమై...
నారి ఝాన్సీ వీరత్వము
సుభాష్ చంద్రుని శూరత్వము
కార్యశూరుడు మహాత్ముడు
రౌద్రమూర్తి అల్లూరి
ఎందరో చంద్రశేఖరులు భగత్‌సింగ్‌లు
అమరవీరులు సమరయోధులు
స్మృతి చిహ్న మకుటంగా
ప్రతి పౌరుడి హృదయంలో
ప్రతిధ్వనించు నాదంలా
గణతంత్ర మహాయజ్ఞ
జయతంత్ర శిఖర జెండా
ఎగురుతున్నది ఎగురుతున్నది
శాంతి యోధ సమరదూత
జాతినేతల సాక్షిగా...

- కె. హరనాథ్
9703542598

గణతంత్రం


అమర వీర త్యాగధనుల
ఆత్మార్పణ ఫలితంగా
నింగినంటిన కేతనం
ప్రభాత కిరణమై
కాంతిపూలు విరజిమ్మగ
గణతంత్ర మహాయజ్ఞ
ప్రజాస్వామ్య బావుటా
పరదాస్య శృంఖలాలు
తెగగొట్టిన విజయ ఘనత
దివ్యధరణి నుదుటిబొట్టు
హిమశిఖరములై
ఎగురుతున్న జెండా
తల్లీ...భరతమాత
నీకిదే వందనము
అభివందనము.

- దేవలపల్లి సునంద
8886702117

అలనాటి సాహిత్య పత్రికల సేవ

కందుకూరి వారు వివేకవర్థని, హాస్యవర్ధని, సతీహిత బోధిని పత్రికలు నడిపి సాంఘిక చైతన్యానికి తోడ్పడ్డాయి. 1880లో చింతామణి పత్రికను చిలకమర్తి ద్వారా నడిపారు. ఈ చింతామణి పత్రికే మొదటి సారి నవలల పోటీ నిర్వహించింది. 1874 నుంచి 1889వరకు రాయసం వెంకటశివుడు గారి సంపాదకత్వంలో 'జనానా' పత్రిక నడిచింది.

ఇవాళ సాహిత్యం దశదిశలా వ్యాపించడానికి ఒకనాటి సాహిత్య పత్రికలు కారణం. అవి పునాదులు, సంప్రదాయానికే ప్రాధాన్యం ఇచ్చినా, గ్రాంధిక భాషలో కొన్ని వున్నా, మరికొన్ని వాదాలకు పెద్దపీట వేసినా గత శతాబ్దపు సాహిత్య పత్రికలు అప్పటి సాహిత్యాభివృద్ధికి ఎంతో తోడ్పడ్డాయి. వీటిల్లో ఎక్కువ పత్రికలు కవులు, రచయితలు నడిపినవే! చేతి చమురు వదిలించుకున్నవే. 1806లో జన్మించిన చిన్నయసూరి వ్యాకర్తగానే అందరికీ తెలుసు. మిత్రలాభం, మిత్రభేదం రాశాడనీ తెలుసు. అయితే సూరి ''సుజనరంజని'' అనే సాహిత్య మాస పత్రికను కూడా నిర్వహించారు. ఈ పత్రిక గురించిన సమాచారం అంతగా తెలీదు. ''సుజనరంజని''ని చాలాకాలం బహుజనపల్లి సీతారామాచార్యులు, వింజమూరి కృష్ణమాచార్యులు నడిపేవారని తిరుమల రామచంద్ర పేర్కొన్నారు. చిన్నయసూరి తన రచనలను, టీకా టిప్పణులను ఇందులో ప్రచురించేవారు. విద్యార్థులకి, ప్రభుత్వోద్యోగులకి వీరి రచనలు ఉపయోగకరంగా ఉండేవిట. 'మహామహోపాధ్యాయ' కొక్కొండ వేంకటరత్నం పంతులు వీరగ్రాంధికవాది. ఈయన ''ఆంధ్ర భాషా సంజీవని'' అనే పత్రిక నడిపారు. కందుకూరి వీరేశలింగం గారి తొలిపద్యకావ్యం. ''శుద్ధాంధ్ర భారతం-సభాపర్వం'' ఆంధ్ర భాషా సంజీవనిలో అచ్చయింది. ఇందులో కొక్కొండ వారు పత్రికాలక్షణం (విలేఖకుడు, పాఠకుడు, ఉపవిలేఖిక లక్షణాలు) ఒక సీసపద్యంలో ప్రకటించారు. పుస్తక సమీక్షలకి ఇదే తొలిపత్రికగా కొందరి అభిప్రాయం. చందాదారుడ్ని స్వీకర్త అన్నారు. విలేఖకుడు అంటే సంపాదకుడు. 1885లో వేంకట గిరి మహారాజా వారి పోషకత్వంలో పూండ్ల రామకృష్ణయ్య ''అముద్రిత గ్రంథ చింతామణి'' పత్రిక నడిపారు. **''జతనము మీ ఉంగనము/ద్రిత సద్గ్రంధముల సేకరించి కడుపరి/ష్కృతములుగావించి యథా/ మతిపత్రిక గూర్చెదము క్రమంబుగవానిన్॥** ఇంతటి అపూర్వమైన ఈ పత్రిక 1904 వరకు నడిచింది. కందుకూరి వారు వివేకవర్ధని, హాస్యవర్ధని, సతీహిత బోధిని పత్రికలు నడిపి సాంఘిక చైతన్యానికి తోడ్పడ్డాయి. 1880లో చింతామణి పత్రికను చిలకమర్తి ద్వారా నడిపారు. ఈ చింతామణి పత్రికే మొదటి సారి నవలల పోటీ నిర్వహించింది. 1874 నుంచి 1889వరకు రాయసం వెంకటశివుడు గారి సంపాదకత్వంలో 'జనానా' పత్రిక నడిచింది. దీనికీ పోషకులు కందుకూరి వారే! కొద్ది సంవత్సరాలే నడిచినా ఆచంట సాంఖ్యాయన శర్మగారి 'కల్పలత' పత్రిక గుర్తింపు పొందింది. కొందరు తొలికథగా చెప్తున్న 'లలిత' ఈ పత్రికలోనే అచ్చయింది. సి.నారాయణరెడ్డిగారు కల్పలత, పత్రికలో తొలి లలిత గేయం ప్రచురితమైందన్నారు. కల్పలత పత్రిక భావ కవితా బీజాలు వేసిందని చెప్తారు. 1902 నుంచి 1917 వరకు ''హిందూసుందరి'' పత్రిక నడిచింది. ఇది తొలి మహిళల మాసపత్రిక. రచయిత్రులు, సంపాదకులు అందరూ స్త్రీలే. కొటికల పూడి సీతమ్మ, వింజమూరి వేంకటరత్నమ్మ, దామెర్ల సీతమ్మ మొదలైన వారెందరో ఈ పత్రిక ద్వారా రచయిత్రులుగా, కవయిత్రులుగా వాసికెక్కారు. 1910 నుంచి ఒక అయిదు సంవత్సరాలు మాత్రమే ''ఆంధ్ర భారతి'' పత్రిక నడిచింది. సంపాదకులుగా చాలామంది పేర్లు కనిపిస్తాయి. కానీ ఒకరి పేరుండదు. పోషకులు చాలామంది ఉన్నారు. ''ఆంధ్రభారతి'' పత్రికలోనే తొలి కథానిక గురజాడ అప్పారావుగారి ''దిద్దు బాటు'' ''కన్యక'' కవిత (1912) అచ్చయింది కాబట్టి ఎంతో ప్రాముఖ్యం సంతరించు కొంది. రాయప్రోలు వారి పద్యాలు, గిడుగు వారి గ్రామ్యపద ప్రయోగము వ్యాసం వంటివి ఆంధ్రభారతిలో ప్రచురింపబడ్డాయి. పి.వి.రాజమన్నారు మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశారు. మంచి నాటక రచయిత. ఈయన 1924 నుంచి మూడు సంవత్సరాలు 'కళ' పత్రికను నడిపారు. నాటక కళ పై వ్యాసాలు, నాటక ప్రదర్శనలపై సమీక్షలు ఉండేది. నాటక రంగంపై ఒకపత్రికరావటం విశేషం. 1930లో వేటూరి ప్రభాకరశాస్త్రిగారు ''ఆనంద వాహిని'' పత్రిక నడిపారు. వీరి కుమారులు వేటూరి ఆనందమూర్తిగారి సంపాదకత్వంలో వాఙ్మయ యోగ పరిశోధన సంచికలుగా ''మణిమంజరి'' వెలువడేది. 1985 నాటికి పది సంచికలు వెలువడ్డాయి. ఆంధ్ర శేషగిరిరావుగారు ''ఆంధ్రభూమి'' అనే సాహిత్య మాసపత్రికను సుమారు పది సంవత్సరాలు నడిపారు. సాహితీ విశేషాలతో ఎంతో సమాచారంతో వెలువడేది. శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి 'వజ్రా యుధం' పత్రిక సంచలనం రేకెత్తించింది. దీనిని వారు వ్యావహారిక వాదానికి వ్యతిరేకంగా నడిపారు. గిడుగువారిని హేళన చేయటం, గ్రాంథికానికి అండగా వుండటం కర్తవ్యంగా 'వజ్రాయుధం' పేరొందింది. రాజమండ్రి నుంచి గొనగోళ్ల పోతన్న 1.11.27న రాయబడిన ఉత్తరం నుంచి కొంత....**''వయ్యా మీరు త్రిలింగ పత్రికలో రాసిన బయిరంగలేక సూశాను. మీకు చమాదానం నాకు తోసింది నాను నా బాసలో రాత్తున్నాను. సిత్తగిం చండి. నేనూ మీ భేమ్మర్లలాగే కొంచెం సదుముకున్నాను. మీకు చమాదానం రాయటానికి నేనే సాల్దును అని నాయబిప్పాయం సేత మొదలెట్టాను. తప్పులు సమిం చండి. చాత్తులు గోరూ...''** వ్యావహారిక భాషను కృష్ణమూర్తి శాస్త్రిగారు 'గ్రామ్య భాష'గా నిర్ధారించారు. కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారు తెలుగు సాహిత్యానికి ''భారతి'' పత్రికద్వారా చేసిన సేవ నిత్యస్మరణీయం. ఇప్పటికీ 'భారతి' వంటి సాహిత్య పత్రికలేదని అంటూ వుంటారు. 1924లో ప్రారంభమైన ఈ పత్రిక పరమ ప్రామాణికంగా వుండేది. 'అమృతాంజనం'పై వచ్చిన ఆదాయంతో భారతి పత్రిక నడిచేది. రానురాను తర్వాత వచ్చినవారి అశ్రద్ధ వల్ల భారతి మూత పడింది.



తల్లావజ్ఝల శివశంకర శాస్త్రిగారి సంపాదకత్వంలో 'సాహితి' 'సఖి' పత్రికలు వచ్చాయి. ఇవి ఆధునిక సాహిత్యాన్ని బాగా ప్రోత్సహిం చాయి. 1921 నుంచి ''ప్రబుద్ధాంధ్ర'' పత్రిక మొదట్లో పక్షపత్రికగా వెలువడేది. ఆ తర్వాత మాసపత్రికగా వచ్చేది. దీని సంపాదకులైన శ్రీపాదసుబ్రహ్మణ్య శాస్త్రిగారు దీనిని వ్యావహారిక భాషావాదానికి అనుగుణంగా నడిపారు. సురవరం ప్రతాపరెడ్డి గారు ''గోల్కొండ'' పత్రికను నిజాంకాలంలో నడపటం చెప్పుకోదగినది. ''ప్రజా వాణి'' పత్రికను ఆయన ప్రారంభించారు. కానీ గోల్కొండ పత్రికకే ప్రాముఖ్యమిచ్చారు. చరిత్ర పరిశోధనలకు పెద్దపీట వేశారు. గోల్కొండ సంపాదకీయాలు వ్యావహారిక భాషకు వ్యతిరేకంగా గ్రాంథిక భాషకు రక్షణ వేదికగా జయంతి రామయ్య పంతులు గారి సంపాదకత్వంలో ఆంధ్ర సాహిత్య పరిషత్ పత్రిక వచ్చేది. మొదట కొత్తపల్లి సూర్యా రావుగారు పత్రికా నిర్వాహకులుగా ఉండేవారు. 1912లో ప్రారంభ మైన ఆంధ్ర సాహిత్య పరిషత్ పత్రికకి పిఠాపురం రాజా పోషకులు. ఈ పత్రికలో చారిత్రక, భాషా వ్యాసాలు, సమీక్షలు, కావ్యాలు ముద్రింపబడేవి. చాలా పత్రికల్లో చివరి పుటల్లో ఆంగ్లపదాలకు తెలుగుపదాలు ఇవ్వడం గమనార్హం. వజ్రా యుధం, ఆంధ్ర సాహిత్య పరిషత్ పత్రికలకి వ్యతిరేకంగా గిడుగు రామమూర్తిగారు 1919లో ''తెలుగు'' పత్రికను తీసుకువచ్చారు. ఇందులోనే గ్రాంథిక వాదులకే వ్యాకరణ దోషాలు ఉన్నాయంటూ వ్యాసాలు రాసి తర్వాత ''ఆంధ్ర పండిత భిషక్కుల భాషా భేషజం'' పుస్తకం ప్రచురించారు. ఇందులో గిడుగువారి పలుకులివి-'' పత్రికా ధిపతులూ, సంపాదకులూ చాలా కష్టపడి ధనము ఖర్చుపెట్టి జనులకు అనేక విధాల ఉపకారము చేయడానికి ప్రయత్నము చేస్తున్నారు. ''ఆయుధాలకోసం అర్జునుడిలా సాహిత్యం కోసం తపస్సు చేశాడు''అని శ్రీశ్రీ మెచ్చుకున్న కొంపెల్ల జనార్ధనరావు 1935లో 'ఉదయిని' పత్రిక ప్రారంభించారు. అనిసెట్టి, కెవిఆర్, ఏటుకూరి ప్రసాద్, మొదలైనవారు సంపాదకులుగా చైతన్యం తీసుకువచ్చింది. కవుల ప్రత్యేక సంచికలు వెలువరించింది. ముద్దుకృష్ణ ''జ్వాల'' మధునాపంతుల వారి ''ఆంధ్రి'', తాపీధర్మారావు 'కాగడా', సెట్టి ఈశ్వరరావు 'విశాలాంధ్ర', (పక్ష, మాసపత్రికలు) తిరుమల రామచంద్ర 'పరిశోధన' ముట్నూరి కృష్ణారావు అనగానే 'కృష్ణాపత్రిక' గుర్తుకు వస్తుంది. ఆరు దశాబ్దాలు సాహిత్య ప్రక్రియలకి అప్పటి యువకులకి ప్రోత్సాహమిచ్చిన పత్రిక ఇది. అక్కిరాజు ఉమాకాంతం గారు ''తెలుగు దేశ వాఙ్మయ పత్రిక''ను కొంతకాలం నడిపారు. 1921 లో ప్రారంభమైన ఈ పత్రిక మద్రాసు నుంచి ''తెలంగాణ లిటరేచర్ అసోసియేషన్'' తరపున ముద్రింపబడి రెండు సంవత్సరాలకే ఆగిపోయింది. ఒద్దిరాజు సోదరులు, విద్వద్వరేణ్యులు. బహుగ్రంథకర్తలు. వరంగల్ జిల్లా ఇనుగుర్తి గ్రామం నుంచి 1920లో ''తెలుగు'' పత్రిక నడిపారు. చేతి చమురు భాగవతం కొంత, గ్రామం నుంచి కష్టపడి నడవటం కొంత ఈ పత్రికను అయిదేళ్లపాటు మాత్రమే నడచి కనుమరుగైంది. పసుమాల నరసింహశర్మ సంపాదకత్వంలో హైదరాబాద్ నుంచి దాదాపు పదేళ్లు ''సుజాత'' పత్రిక నడిచి ఆగిపోయింది. మళ్లీ ఓ పదేళ్లు గడియారం రామకృష్ణశర్మగారి సంపాదకత్వంలో వెలువడి విమర్శ, శబ్దచర్చ, సమీక్షలు, ప్రాధాన్యత సంతరించుకొంది. 'దేవులపల్లి రామానుజరావుగారి 'శోభ'. చిదిరెమఠం వీరభద్ర శర్మగారి 'విభూతి', వందిరి మల్లికార్జునరావుగారి 'కిన్నెర' సామవేదం జానకీరామశర్మగారి 'సాహితీ' వంటి సాహిత్య పత్రికలు ఎంతో సేవచేశాయి. దక్షిణ భారత హిందీ ప్రచార సభ తరపున హైదరాబాద్ నుంచి వేమూరి రాధాకృష్ణమూర్తిగారి సంపాదకత్వంలో 'స్రవంతి' పత్రిక 1950 ప్రాంతాల నుంచి వెలువడుతోంది. సినారె, దాశరథి వంటి వారు దీనికి సంపాదకత్వం వహించి భారతితో పోటీగా నడిచిన పత్రిక 'స్రవంతి'. 1965 ప్రాంతంలో వరంగల్ నుంచి ఆధునిక సాహిత్య సంచికగా 'జనధర్మ' వెలు వడేది. ఇందులో సాహితీ దిగ్గజాల విమర్శ వ్యాసాలు కవితలు వెలువడేవి. 'వచన పద్యం'పై సంపత్కుమార, సాహిత్య రీతులపై ఆచంట జానకిరాం దిగంబర కవితపై నవీన్ కావ్యాత్మ విముక్తిపథంపై సోమసుందర్ వంటి వారి వ్యాసాలు పేర్కొనదగినవి ముకురాల రామారెడ్డిగారు రాసిన 'తెలంగాణ సాహిత్యోద్యమాలు' విశేషమైనది. శ్రీశ్రీ ప్రధాన సంపాదకుడిగా 'సెవెన్‌స్టార్స్ సిండికేట్' పేరుతో హైదరాబాదు నుంచి 1964 ప్రాంతంలో 'నవత' అనే సాహిత్య త్రైమాస పత్రిక వెలువడేది. కన్సల్టింగ్ ఎడిటర్‌గా కుందుర్తి ఉండేవారు. 'నవత'పై వెలువడిన కొన్ని సమీక్షలు విచిత్రంగా ఉన్నాయి. బంగారాన్ని బియ్యపు త్రాసులో తూచినట్లుగా కొన్ని పత్రికలు ఆధునిక కవిత్వాన్ని ప్రాచీన ప్రమాణాలతో కొలుస్తున్నారు అంటూ నక్షత్ర సప్తకం పేరుతో సంపాదకీయం వుంది. అప్పటి నుంచి పత్రికల తీరుతెన్నులు నేటి వరకు మారలేదు. పాతూరి నాగభూషణం సంపాద కత్వంలో గ్రంథాలయ సర్వస్వము పత్రిక వెలువడేది. ఇందులో గ్రంథాలయ సమాచారంతో పాటు సాహిత్యానికి ప్రాధాన్యం వుండేది. 1984 నాటి సంచికలో కడప జిల్లా రచయితల 8వ మహాసభలలో పుట్టపర్తి వారి అధ్యక్షోపన్యాసం ప్రచురింప బడింది. **''వాయువు ఎల్లవారికి ఎట్లు స్వాధీనమై యున్నదో/జ్ఞానము కూడ అట్లు స్వాధీనము కావలయును''** అన్న చిలకమర్తి వారి గ్రంథాలయసూక్తులు 1934 నాటి గ్రంథాలయ సర్వస్వంలో చూస్తాం. అప్పటి సంపాదకులు అయ్యంకి వెంకట రమణయ్య గారు ''మార్క్సిజమ్-లెనినిజం మీద నమ్మకం లేనివాడు అభ్యుదయ రచయిత కాలేడు'' అన్న శ్రీశ్రీ ఇంటర్వ్యూ శ్రీశ్రీ కవిత్వ వ్యక్తిత్వాల విశేష సంచిక 'సృజన' సాహితీమిత్రులు పేరుతో నిర్వహిస్తున్నా వరవరరావే నడిపించాడు. ఆధునిక సాహిత్య మాసపత్రిక ''కళాకేళి''ని పిఠాపురం నుంచి ఆవంత్స సోమ సుందర్ నడిపాడు. వరంగల్ నుంచి జాతీయ సాహిత్య పరిషత్ సాధన పత్రికను తీసుకు వచ్చి జాతీయ భావాలకు, దేశ భక్తికి ప్రాధాన్యమిచ్చింది. హైదరాబాద్‌లో యువభారతి తరపున జి.వి. సుబ్రహ్మణ్యం గారి సంపాదకత్వంలో 'నందిని' సాహిత్య త్రైమాస పత్రిక వచ్చేది. కవిత్వానికి ప్రత్యేకంగా 'అభిజ్ఞ' 'కంజీర' 'సంకాలు' 'చైతన్యకవిత' వంటివి వెలువడ్డాయి. బండి నాగరాజు, వేదం వెంకటరామన్, హెచ్ ఎస్.వి.కె. రంగారావు మొదలైనవారు నెల్లూరు నుంచి లహరి త్రైమాస ద్విభాషా పత్రిక నడి పారు. ఆనందవాణి, చిత్రగుప్త, వెలుగు స్వతంత్ర, విశాలాంధ్ర, ఆంధ్రపత్రిక, ప్రతిభ, జయంతి....ఇలా ఎన్నో సాహిత్య పత్రికలు సారస్వతోన్నీలానికి దోహదపడ్డాయి. కొన్ని సాహిత్య పత్రికలను స్మరించుకొని నీరాజనాలు అర్పించడమే ఈ వ్యాసోద్దేశం.

- ద్వా. నా. శాస్త్రి
9849293376

జనరంజక నవత-'రావి' 'అశ్వత్థ వృక్షం'

డా॥రావి రంగారావు పేరును ఆంగ్లంలో పొడి అక్షరాల్లో చెప్పాలంటే ''ఆర్ క్యూబ్'' అంటే మూడు ''ఆర్''లు గలవారన్న మాట. ఆ 'ఆర్' నేటి తెలుగు సాహిత్యంలోనూ ఆయన పరంగా క్యూబే. అంటే మూడే. ముఖ్యంగా కవిత-విమర్శ-చక్కగా కలుపుగోలుతనంగా సంస్థను నిర్వహించే సాహిత్య మైత్రి- ఈ మూడు లక్షణాలూ అవిచ్ఛిన్నంగా, కాంతిమంతంగా ప్రవహింపజేసే ట్యూబే ఆయన. యువతరం చేత మినీకవితలు వ్రాయించిన కవితల ట్రెండ్ మాస్టరే అయినప్పటికినీ వారు సాహిత్యరంగంలో సమదర్శనులై ''పద్యమెప్పుడైన పాత బంగా రవమ్ము! విలువ తగ్గబోదు విశ్వమందు! పాత చింతకాయ పచ్చడి యున్నను! ఆరగింప అద్భుతౌషధమ్ము'' (పుట 12) అన్న భావ సుదర్శన కాంతిని ప్రదర్శించిన వారు. ఈ పద్యం వీరి ''అశ్వత్థ వృక్షం'' అన్న పద్య కవితా సంపుటిలోనిది. అశ్వత్థ వృక్షాన్ని తెలుగులో రావిచెట్టు అని అంటారు. వీరి ఇంటిపేరు ''రావి''వారు. ఈయన పద్య కవిత వ్రాసినా, వచన కవిత వ్రాసినా, మినీ కవిత వ్రాసినా అందులో తప్పనిసరిగా జనరంజకత్వం ఉండితీరుతుంది. నిశితమైన సామాజికపరిశీలనం ఉండి తీరుతుంది. చమక్కుగానీ, చురకగానీ వీరి కవితల్లో ప్రాణంగా ప్రకాశించి తీరుతుంది. చిత్రమేమి టంటే మనిషి పొడవైనా- ఎక్కువభాగం మినీ (పొట్టి) కవి తల మనిషే. పద్య కవితలలో కూడా గట్టిదైన ఈ పొట్టితనమే కనిపిస్తుంది. కానీ అందులోనూ ఆయన మనీష మాత్రం పొడుగేనండోయ్! ''వావిలాల గోపాలకృష్ణయ్య లాంటిది నా కవిత్వం'' అని డా॥ రావి రంగారావు భావిస్తుంటారట. నిజమే. వావిలాల వారి మాట కచేరీలో సూటిదనమూ, వేగమూ, చైతన్యమూ, నిశిత పరిశీలనమూ, చురక గుణమూ కనిపిస్తుం టాయి. అలాగే ఈ రావి వారి కవితల కచేరీలో గూడా పై లక్షణాలే కనిపి స్తాయి. తెలుగులో ఎన్నెన్నో ప్రక్రియలలో రచనలు చేసిన రావి వారి రచనల్లో ''అశ్వత్థ వృక్షం'' ఒకటి. ''ఒంటినిండుగా హృదయంబు లున్న చెట్టు'' (పుట-5) అని రావి ఆకుల్ని గురించి ''రావి'' వారే చెప్పినట్టుగా ఈ ''అశ్వత్థ వృక్ష'' పద్య కవితాసంపుటిలో అడుగడుగునా చమత్కారాల చురకలతో గూడిన, సమాజ పరిశీలనాత్మకమైన, జనరంజకత్వమే హృదయంగా గలిగిన ఆకులే కనిపిస్తాయి. ఇరవై తొమ్మిది కవితా ఖండికలున్న రావి వారి ''అశ్వత్థ వృక్షం'' లోని కొన్ని పద్య దళాల్ని మన హృదయాలకు హత్తుకుందాం. ''డ్రైవరుడు-ఓనరుడు''లో ఉన్న నిజాన్ని **''ముఖ్యమంత్రికి 'వాడెమ్మ మొగుడికైన, 'డ్రైవరుడు గొప్ప మొగుడి పీకమ్మునొందు...! 'ఆఫ్ట్రాల్' బడిపంతులునైన నేను/ నోరు మూసుకు పోవలె కారు వలన॥''** (పుట-10) అనడంలో సూటిదనం, తేటదనం కనిపిస్తోంది. తేట గీతియై....డ్రైవింగురానికారు ఓనరు ఎంత గొప్పవాడైనా-ఒక బడిపంతులైతే చెప్ప వలసిన అవసరమే లేదు. వాడు పడే కష్టాల్ని చక్కగా కళ్లక్కట్టించారు రంగారావుగారు ఈ ఖండికలో. ఇక పడతి- పురుషుడు అన్న భేద భావం లేక దేహాల్లో సమంగా వేడి ప్రవహిస్తూ ఉండగా సాగే ''ఆటో ప్రయాణం''లో (ఇది కవితా ఖండిక పేరు). ''నా మన్మథుడు'' (పుటలు 19,20,21) అన్న ఖండిక- ప్రేయసీ ప్రియుల ప్రేమ వాతావరణాన్ని అక్షరాక్షరంలోనూ సున్నితంగా భ్రమింపజేస్తూ, చిట్టచివరికి అది తాత-మనవళ్ల ప్రేమ తంతుగా స్వీయానుభూతితో తేల్చేయడం భలే బాగుంది. 1972లో విడుదలైన ''ఇల్లు-ఇల్లాలు'' సినిమాలో హాస్య నటుడు రాజబాబును ఉడికిస్తూ యస్.జానకి పాడిన శ్రీఅప్పలా చార్యగారి పాటను గుర్తుకు తెచ్చింది- ఈ కవితా ఖండిక. ఇందులోనే ''నా మనసు'' రామోజీ ఫిల్మ్ నగరెయగునునిన్ను కౌగిలిలోనె బంధించగానె(పుట19) అన్న వాక్యాల్లో వినూతనమైన రూపకాలంకార రూపమైన జనరంజకత్వం ఉంది.



''పాముకు పడగ అందము॥ స్వాముల కందమ్ము నొసగు చక్కని గడ్డం,
భామకు జడయే అందము, । భూమికి అందమ్ము నదులు ముచ్చట గొలుపున్''॥
''నల్లని జడలో భామలు తెల్లని పువ్వులు ధరింత్రు;
తెల్లని వెలుగుల్
కొల్లగ తమలో గలవని ఎల్లలకును, ఎల్లరికిని ఎరిగించు జడల్॥'' (పుట-22) ఇత్యాదిగా సాగిన డా॥రావిరంగారావు గారి ''జడ కందాలు'' (కవితా ఖండిక పేరిది) అందరూ అవి ''మాకందాలు'' (అంటే తియ్యమామిడిపండ్లు), 'మాకం దాలు' (మాకు ప్లస్ అందాలు), మాకం దాలి'' (మాకు-మాచేతికి అందాలి) అని అనుకోవలసిందే. ''చక్కని గడ్డం''-ఇటువంటి చోట్ల 'ము'వర్ణకం లేదేమిటి? వ్యావ హారికంగా సున్న ఉన్నదేమిటి?'' అని వ్యాకరణ దృష్టితో అటువైపు చూడకుండా ఉంటే. మన ఇళ్ల పరిసరాలలో తిరిగే కొన్ని ప్రాణులలోని మంచి ప్రవర్తనల్ని గమనించి, ''వాస్తవాలను ప్రేమించి బ్రతుకుడయ్యా!'' అన్న ఖండిక ద్వారా చిక్కని హితోపదేశం చేశారు- రంగారావుగారు. కవితా ఖండికకు శీర్షిక నేర్పరచడంలో కూడా ఒక్కొక్కప్పుడు కవి ప్రతిభ కనిపిస్తుంది. విజయ వాడ- ఆకాశవాణి- డైరక్టర్ మంగళగిరి ఆదిత్య ప్రసాద్‌గారిని గురించి వ్రాసిన పద్యాలకు ''ఆదిత్య హృదయం'' అని పేరు పెట్టడం విశిష్టంగా ఉంది. ''విజయ ఉగాది'' ఖండికలో పద్యాల్ని ధారా శుద్ధి శోభితంగా నడపడంలో నిజంగా విజయాన్నే సాధించారు. రచనానుభవజ్ఞులై రావివారు-**''విరిగిన వ్రేలిమీద ఒక వెచ్చని మూత్రపు బొట్టునైన రాల్చరు మన బంధువుల్...''** (పుట29) అని చక్కని తెలుగు పలుకుబడిని చంపకమాలలో ఘాటుగా పరిమళింప జేశారు ''నిజబంధువుల''న్న కవితా ఖండికలో. ఆ శీర్షిక ద్వారా నిజమైన బంధువులెవరో ధ్వనింప జేశారు. నేటికొందరు నేతలు ''భోంచేసే''రీతిని నీటుగా, ఘాటుగా, సూటిగా, కొంచెం చురకేసి నట్లుగా, కొంచెం మెత్తగా తెల్పారు. ''మేము భోంచేయుచున్నాము మిత్రులార!'' అన్న కవితా ఖండికలో. బి.ఇడి కళాశాలల్లో గురువుల్ని తయారుచేసే గురువైన రంగారావుగారు. నేడు తరగతి గదులలో వందల కొలది విద్యార్థులున్న పుట్టినీ **''బల్ చక్కని మందహాసములు చల్లగ పంచెడు వారు సదురుల్''** (31పుట) అని ''నడుస్తున్న చరిత్ర'' (ఇదొకపత్రిక పేరు. అందులో పై పద్య కవిత ప్రచురితం)ను పరిమళభరితంగా ఉత్పలీకరించారు. **''కొడుకు కోడలు నవ్వులకొలనులోనహాయిగా తేలియాడుచు అలరుచుండ, గట్టుపైనున్న పెద్ద వృక్షముల రీతిఅత్తమామలు ఆనందమొందవలయు''** (పుట-32) ''కోడలు'' అన్న ఖండికలోని ఈ తేటగీతి పద్యంలో మనసులను ఆనంద పరిచే ఎంత అందమైన భావం ఉందండీ! అటువంటి సంసారాన్ని కోరుకోని వారెవరుంటారో చెప్పండీ!

''ఒడలు చెలగడుంపగా ఉడుకుచుండె'' (పుట-37) ఈ తేటగీతి పద్యపాదం 'ఎండమంటలు' అన్న కవితా ఖండిక లోనిది. ఇది రావి వారి పరిశీలనా శక్తికి పండిన కైతపంట. పెండ్లికి 'సై' అనని ఏ యువకుడైనా సరే-''బందరులడ్డు పిల్లరా!'' అన్న క్షణంబునందే'' (పుట-39) తొందర పడి తీరుతాడని బందరు ఉద్యోగియైన రావివారు ''బందరు పద్యాలు'' లో అందంగా అన్నారు. అసలు వీరి భావాల్లో ఈర్ష్య, స్వార్థాల కల్తీలు లేనే లేవు. వీరి ప్రతి పద్య ప్రభా- వీరి ప్రతి కవిత ప్రభా- ఒక సరస 'సాహితీ సభ' (ఇది ఈ ''అశ్వత్థ వృక్షం''లోని చివరి కవితా ఖండిక)యే. ఇంతకీ వీరి పద్యాలన్నీ ''మంచి వారికి మల్లెపూలే!'' ''కలుషజాతికి విష్ణు చక్రాలే!'' (పుట-13) ఒక్క మాటలో చెప్పాలంటే జనరంజక నవతలే- డా॥ రావి రంగారావుగారి పద్యకవితలన్నీ.

- డా॥ రామడుగు వేంకటేశ్వర శర్మ
9866944287

సాహిత్య వార్తలు

ఎక్కడికి పయనం ఆవిష్కరణ

గుంటూరు జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో డా॥వెలువోలు నాగలక్ష్మి రచించిన 'ఎక్కడికి పయనం' ఆవిష్కరణ సభ 27వ తేదీ ఉదయం పది గంటలకు బృందావన్ గార్డెన్స్, 5వ లైన్ గుంటూరు నందు సోమేపల్లి వెంకట సుబ్బయ్య అధ్యక్షతన జరుగుతుంది. ఈ కార్య క్రమంలో చిటిపోతు మస్తానయ్య, చిల్లర భవానీదేవి, రావిరంగారావు, గుమ్మా సాంబశివరావు, ఎం.ఎస్. సుభానీ, పురుషోత్తమరెడ్డి పాల్గొం టారు.

వెన్నెల కౌగిళ్లు ఆవిష్కరణ

నవ్యాంధ్ర రచయితల సంఘం ఆధ్వర్యంలో 23వతేదీ సాయంత్రం 6గం.లకు వెన్నెల రచించిన 'వెన్నెల కౌగిళ్లు' పుస్తకావిష్కరణ సభ విజయవాడ, గాంధీ నగర్, హోటల్ ఐలాపురం ఏపీ కాన్ఫరెన్స్ నందు జరుగుతుంది. ఈ కార్యక్రమంలో అనేక మంది ప్రముఖులు పాల్గొంటారు. ఈ సందర్భంగా 20మంది సాహితీ, సేవామూర్తులకు సత్కారం ఉంటుంది.


- కలిమిశ్రీ, ప్రధాన కార్యదర్శి

రంజని -విశ్వనాథ పద్య కవితా పోటీలు-2018 ఫలితాలు

నేటి నిజం దిన పత్రిక సౌజన్యంతో, రంజని తెలుగు సాహితీ సంస్థ పద్య కవితా పోటీలు శీర్షికన పద్య కవితా పోటీలు నిర్వహించింది. ఈ పోటీలలో ప్రథమ బహుమతి- శ్రమజీవి-ఎరుకలపూడి గోపీనాథరావు, ద్వితీయ-వృక్షో రక్షతి రక్షితః- ఇంద్రగంటి మధుసూదనరావు, ప్రత్యేక బహుమతులు: శ్రీపారుపల్లి వెంకటేశ్వరరావు, భరతమాత (ని)వేదన-డా.టి.సురేష్ బాబు, గాంధీమార్గము- ఐతా చంద్రయ్య, ఏమందుము ఆకందపు అందాన్ని-పొన్నాం దత్తశర్మ.

మట్టిగుంట వెంకట రమణ-కార్యదర్శి
రంజని తెలుగు సాహితీ సంస్థ

సంక్షేమాస్త్రం!



(మూడవపేజీ తరువాయి)

తీసుకొనే అవకాశం ఉంది. 11వ వేతన సంఘం సిఫార్సులు వచ్చేందుకు ఇంకా సమయం ఉండటంతో ఉద్యోగులకు మధ్యంతర భృతిని ఇవ్వాలని ఉద్యోగ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. అయితే, దీనిపై ఈ మంత్రివర్గ సమావేశంలో ఎలాంటి నిర్ణయం తీసుకొనే అవకాశం కనిపించడం లేదు. మరోవైపు ఉద్యోగులకు రెండు డీఏ బకాయిలు పెండింగ్ ఉండటంతో ఒకటైనా ఇవ్వాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లుగా తెలిసింది. ఈమేరకు మంత్రివర్గంలో ఒక నిర్ణయం వెలువడే అవకాశం ఉంది. అదేవిధంగా అసైన్డ్ భూములకు సంబంధించి 20 ఏళ్లుగా అనుభవదారులుగా ఉన్నవారికి క్రయ విక్రయాలు చేసుకునే వెసులుబాటు మంత్రివర్గం కల్పించనుంది. దీనికి కూడా మంత్రివర్గంలో ఆమోద ముద్ర వేయనున్నారు. ఆటో, రిక్షాలపై జీవిత పన్ను నుంచి కూడా ఉపశమనం కల్పించాలనే యోచనలో సీఎం ఉన్నారు.

రైతు రక్షతో భారీ ఊరట

రైతులను ఆదుకోవాలనే సంకల్పంతో ప్రభుత్వం పంట పెట్టుబడి సాయం అందించేందుకు నిర్ణయం తీసుకుంది. పెట్టుబడి నిధికింద రైతు రక్ష పథకానికి శ్రీకారం చుట్టాలనే యోచనకు ఈ మంత్రి మండలిలో జీవం పోయనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ పథకంపై మంత్రివర్గంలో కూలంకషంగా చర్చించి ఎటువంటి అవరోధాలు లేకుండా సమర్థవంతంగా అమలుచేసి రైతులకు మేలు చేయాలని నిర్ణయించారు. తెలంగాణలో తరహా పంట పెట్టుబడి సహాయం కింద రైతు రక్షపథకాన్ని ప్రవేశపెట్టి దాని ద్వారా ప్రతి రైతుకు రూ. 10 వేలు ఆర్థిక సాయం అందించాలని ప్రాథమికంగా నిర్ణయించారు. ఈ పథకాన్ని కౌలు రైతులకు కూడా వర్తింపజేయాలని నిర్ణయించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై పెను భారం చూపే అంశమైనప్పటికీ సుదీర్ఘ ప్రయోజనాలను ఆశించి రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని తీసుకుంది. నిర్ణయాత్మకంగా దీనిని అమలు చేయాలని ముఖ్యమంత్రి మంచి పట్టుదలతో ఉన్నారు.


ఉదయం 10 గంటలు సమన్వయ కమిటీ భేటీ

ఇదిలా ఉండగా సోమవారం ఉదయం 10 గంటలకు ఉండవల్లిలోని ప్రజావేదికలో టీడీపీ సమన్వయ కమిటీ సమావేశం ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరగనుంది. ఈ సమావేశంలో కోల్‌కతా సమావేశంలోని అంశాలను, తీసుకున్న నిర్ణయాలను పార్టీ నేతలకు ముఖ్యమంత్రి వివరించనున్నారు. ఈ సభ విజయవంతం కావడంతో అమరావతిలో కోల్‌కతా తరహాలో భారీ బహిరంగ సభను నిర్వహించే అంశంపై నేతలతో చర్చించనున్నారు. ఈ సమావేశంలోనే బహిరంగ సభ జరిగే తేదీలను ఖరారు చేయనున్నట్లు తెలిసింది. పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి సంబంధించి విధిగా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అందరూ హాజరై ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాన్ని వివరించేవిధంగా దిశా నిర్దేశం చేయనున్నారు. ఎమ్మెల్యేలు, మంత్రుల పనితీరుకు సంబంధించిన నివేదికలు కూడా ఇచ్చే అవకాశాలున్నాయి. ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందుగానే అభ్యర్థులను ప్రకటించాలన్న నిర్ణయంపై ఈ సమావేశంలో చర్చించనున్నారు.

మన్యంతో మమేకం!

(మూడవపేజీ తరువాయి)

సమీక్షా సమావేశాలు ఏర్పాటు చేశారు. గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై పాడేరు భారీ బహిరంగ సభా వేదిక నుంచి జనసేనాని తన గళం విప్పనున్నారు. మన్యంలో గిరిజనుల జీవనాధారం, పంటలు, వారి సామాజిక పరిస్థితులు, దాడులు, సంక్షేమం, ప్రభుత్వ పథకాల అమలు, వారుపడుతున్న ఇబ్బందులపై ఇప్పటికే జనసేనాని ప్రత్యేక కార్యాచరణతో సిద్ధంగా ఉన్నారు. రానున్న ఎన్నికల్లో పార్టీకి సంబంధించి గిరిజనుల భాగస్వామ్యం మరింతగా పెంచేందుకు జనసేనాని ప్రత్యేక దృష్టిపెట్టి పనిచేస్తున్న సంగతి తెలిసిందే. మన్యంలో జరుగుతున్న అక్రమ గనుల తవ్వకాలపై గతంలోనే జనసేనాని ఎండగట్టిన సంగతి విధితమే. విలక్షణ సంస్కృతికి కేంద్ర బిందువైన గిరిజనులతో కలిసి మమేకమై, వారికి పార్టీ పరంగా సంపూర్ణ భరోసా కల్పించేందుకు జనసేనాని వారి మధ్యకు రాబోతున్నందుకు ఆయా వర్గాలు సంతోషం వ్యక్తం చేస్తున్నాయి. తమ ప్రియతమ నేతకు తాము ఎదుర్కొంటున్న సమస్యలను ఏకరవు పెట్టుకునేందుకు విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం తదితర జిల్లాల గిరిజన, ఇతర సామాజిక నేతలు సిద్ధమవుతున్నారు. మన్యంలో జరిగే పాడేరు బహిరంగసభను పెద్ద ఎత్తున నిర్వహించి, మన్యంలో జనసేనకు ఉన్న సత్తాను చాటేందుకు పార్టీ శ్రేణులు సైతం శ్రమిస్తున్నాయి.



ఉద్యమం ఉధృతం

- జాతీయ రహదారుల దిగ్బంధనం
- బడ్జెట్ రోజున రాష్ట్ర బంద్‌కు యోచన
- విద్యార్థులతో భారీ బహిరంగ సభకు సన్నాహాలు
- హోదా సాధన సమితి నిర్ణయం



అమరావతి, ఆంధ్రప్రభ: హోదా ఉద్యమం తీవ్రరూపం దాల్చింది. ఎన్నికలు సమీపిస్తున్నవేళ రాష్ట్ర ప్రజల ఆకాంక్ష కేంద్రానికి తెలియజేస్తూ విభజన హామీలు అమలుకై పోరాటం తీవ్రతరం చేయాలని నిర్ణయించారు. ప్రత్యేక హోదా, విభజన హామీల సాధన సమితి ఆధ్వర్యంలో విజయవాడలో ఆదివారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రత్యేక హోదా సాధన సమితి కన్వీనర్ చలసాని శ్రీనివాస్ అధ్యక్షత వహించగా పలు ప్రజా సంఘాలు, రాజకీయ పక్షాలు, విద్యార్థి, యువజన సంఘాల నేతలు పాల్గొని తమ అభిప్రాయాలను తెలియజేశారు. రాష్ట్ర ప్రజల నిరసన ఏ స్థాయిలో ఉందో ప్రధాని మోడీకి తెలిసేలా ఉద్యమం ఉధృతం చేయాలని నినదించారు. ప్రస్తుత ఎన్నికల కాలంలో హోదా సాధనలో ఈ ఉద్యమం తుది పోరాటం కావాలని ఆకాంక్షించారు. పార్లమెంటులో ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ జరిగే రోజున రాష్ట్రంఅంతట బంద్ నిర్వహించాలని, అలాగే జాతీయ రహదారుల నిర్బంధించాలని, విద్యార్థులతో భారీ ర్యాలీ, బహిరంగ సభ నిర్వహించాలని నిర్ణయించారు. అయితే, సోమవారం కార్యాచరణ ప్రకటిస్తామని ప్రత్యేక హోదా విభజన హామీల సాధన సమితి కన్వీనర్‌చలసాని శ్రీనివాస్ చెప్పారు.


సమిష్టిగా పోరాడాలి : సీపీఐ కార్యదర్శి రామకృష్ణ

ప్రత్యేక హోదా కోసం సమిష్టి నిర్ణయాలతో పోరాటం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పిలుపునిచ్చారు. ఎన్నికల వాతావరణం వచ్చిన నేపథ్యంలో కేంద్రానికి మన నిరశన పెద్ద ఎత్తున తెలియజేయాలన్నారు. హోదా కోసం ఉద్యమించిన నాయకులపై ఢిల్లీలో రక్తమోడేలా లాఠీ ఛార్జీ చేయడం అమానుషమన్నారు. కేంద్ర మంత్రి అరుణ్ జెట్లీ సైతం హోదా విషయంలో మాట్లాడిన విధానం చాలా బాధకరమన్నారు. పార్లమెంటులో ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ రోజున రాష్ట్రంలో బంద్ నిర్వహించాలన్నారు. కృష్ణా, గుంటూరు జిల్లాల్లో విద్యార్థి సంఘాలతో భారీ ఎత్తున ర్యాలీ చేపట్టి కేంద్రానికి వినిపించేలా నినదించాలని పిలుపునిచ్చారు. సరిహద్దుల్లో రోడ్డు రోకో నిర్వహించాలన్నారు. రాష్ట్ర పర్యటనకు మోడీ ఎప్పుడొచ్చినా ఖాళీ కుండలతో నిరసన తెలియజేయాలన్నారు.

ఏదీ? ఎక్కడ?!

(మూడవపేజీ తరువాయి)

గమనార్హం. రాష్ట్రంలో చురుకైన కార్య బృందాలను అందించి రియల్‌టైమ్ గవర్నెన్స్ ద్వారా ప్రజలకు నాణ్యమైన సేవలు అందిచాలన్న ఎన్ఐసీ సంస్థను సిఎం కోరారు. ప్రస్తుతం అమలులో ఉన్న పద్ధతిలో పట్టాదారు పాస్‌పుస్తకం పొందాలంటే నెల రోజులు సమయం పట్టేదని, ఇప్పుడు కేవలం రూ.25 ఖర్చుతో పావుగంటలోనే పాస్‌పుస్తకం పొందే వెసలుబాటు కల్పించామన్నారు. దరఖాస్తుదారు మీసేవా కేంద్రంలో సంప్రదిస్తే బయోమెట్రిక్ ఆథెంటికేషన్ తీసుకొని వెబ్‌ల్యాండ్‌లో పట్టాదారు పరిశీలన జరిపి ఈ-పట్టాదారు పుస్తకాన్ని ముద్రించి అందిస్తామన్నారు. ఈ ప్రక్రియ కేవలం 15 నిమిషాల్లో పూర్తవుతుందన్నారు. కానీ ప్రస్తుతం ఆపరిస్థితి ఎక్కడా కనిపించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. రాష్ట్రంలోని 13జిల్లాల్లో కేవలం ఒకటి, రెండు జిల్లాల్లో మినహా మిగతాచోట్ల మీసేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసినా, పాస్‌పుస్తకాలు పొందడానికి నెల రోజులు పడుతోందని రాష్ట్ర రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శికి, డిప్యూటీ సీఎం కార్యాలయానికి పెద్ద సంఖ్యలో ఫిర్యాదులు వస్తున్నాయి.



ఆన్‌లైన్ ద్వారా పాస్‌బుక్ పొందడానికి పట్టాదారు ఆథెంటికేషన్, వెబ్‌ల్యాండ్ ద్వారా ల్యాండ్ రికార్డు వాలిడేషన్, మీ సేవా ఆపరేటర్ ఆథెంటికేషన్, యూనిక్ ఈ-పట్టాదారు పాస్ పుస్తకం నెంబరు, క్యూఆర్ కోడ్, తహసిల్దార్ డిజిటల్ సిగ్నేచర్, ఐపి అడ్రస్, తేదీ, సమయం వంటి భద్రతా అంశాలతో ఈ సరికొత్త ప్రక్రియను పరిచయం చేస్తున్నామన్నారు. ఈ తరహా ఎలక్ట్రానిక్ పాస్ పుస్తకం తీసుకురావడం దేశంలో ఇదే తొలిసారి. అవినీతికి, అవకతవకలకు ఎక్కడా ఆస్కారం లేకుండా పూర్తి పారదర్శకతతో అతి తక్కువ సమయంలో పట్టాదరు పాస్‌పుస్తకం రైతులకు అందించడం దీనిలోని ప్రత్యేకత. దీనితో పాటు భూశోధన అనే మొబైల్ ఆండ్రాయిడ్ అప్లికేషన్ కూడా తీసుకు వచ్చారు. దీని ద్వారా ఎవరివైనా భూమికి సంబంధించిన పత్రాలు సరైనవో కావో పరిశీలించుకోవచ్చు. ఫీల్డ్ మ్యాప్ బుక్ (ఎఫ్ఎంబీ) డిజిటలైజేషన్ ప్రక్రియ శరవేగంగా జరుగుతోందని, మొత్తం 48 లక్షల ఎఫ్ఎంబిలకు 39 లక్షల డిజిటలైజేషన్ పూర్తయ్యిందని, సెప్టెంబరు నెలాఖరు నాటికి మొత్తం ప్రక్రియను పూర్తిచేస్తామని అధికారులు వెల్లడించినా అవి ఇప్పటికీ పూర్తి కాలేదు.

మొత్తం 17,424 గ్రామాలకు సంబంధించిన డిజిటల్ విలేజ్ ప్లాన్ల పనులు కూడా అక్టోబరు నెలాఖరు నాటికి పూర్తి కావలసి ఉండగా అవి నత్తనడకన నడుస్తున్నాయి. విజయనగరం, విశాఖపట్టణం, గుంటూరు, ప్రకాశం జిల్లాల్లోని 34 ఎస్టేట్, ఈనామ్ గ్రామాల్లో ల్యాండ్ సర్వే చురుకుగా సాగుతోందని అధికారులు చెప్పగా, ఈ 2019 మార్చి నాటికి దీనిని పూర్తి చేసి సర్వే నెంబర్లు కేటాయించాలని సిఎం గతంలో ఆదేశించారు. స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, రెవెన్యూశాఖ డిప్యూటీ సీఎం కే.ఈ.కృష్ణమూర్తి పదేపదే ఆదేశాలు జారీ చేస్తున్నా క్షేత్ర స్థాయిలో పనులు మాత్రం ముందుకు సాగడం లేదనే విమర్శలతో పాటు పెద్దసంఖ్యలో ఫిర్యాదులు రెవెన్యూశాఖ కార్యాలయాలకు చేరుతున్నాయి.

తమ శాఖ ప్రవేశపెడుతున్న ఐటి ఆధారిత నూతన సేవలను ఇటీవల ముఖ్యమంత్రి తన కార్యాలయంలో సమీక్షించారు.

ప్రభుత్వంలోని వివిధ శాఖల కార్యకలాపాల డిజిటలైజేషన్, ఆన్‌లైన్ సేవలు, ఈ-ప్రగతి వంటి కార్యక్రమాలను అమలు చేసి దేశంలోని మిగిలిన రాష్ట్రాలకు ఏపి రోల్‌మోడల్‌గా నిలిచిందని సిఎం చంద్రబాబు ఎన్ఐసి డైరెక్టర్ జనరల్‌కు వివరించారు. ప్రపంచంలో రోజురోజుకూ అతి వేగంగా చోటు చేసుకుంటున్న సాంకేతిక మార్పులకు అనుగుణంగా ఈ-ఆఫీస్ 2.0 వెర్షన్‌లో కొత్త ఆలోచనలు, ఆవిష్కరణలు తీసుకురావాలని సిఎం సంబంధిత శాఖ ఉన్నతాధికారులకు సూచించారు. 30కిపై గా ఐటి ఆధారిత అంశాలను అమలు చేయడంలో ఏపీ దేశంలోనే ముందంజలో ఉన్నట్లు ఎన్ఐసీ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డీసీ మిశ్రా గతంలో ప్రకటించిన విషయం తెలిసిందే. మీసేవ కేంద్రాల ద్వారా, మీ భూమి పోర్టల్ ద్వారా భూమి హక్కు పత్రం, పట్టాదారు పాస్‌పుస్తకం ముద్రణను కేవలం 15 నిమిషాల్లోనే పొందే వినూత్న సదుపాయం గురించి అప్పటి సీసీ ఎల్ఏ కమిషనర్ అనిల్ చంద్ర పునేఠ సిఎంకు వివరించారు.

కులాల మధ్య చిచ్చుపెడుతున్న

జగన్‌ను ఎవరూ నమ్మరు

- బీసీల అభ్యున్నతికే టీడీపీ పార్టీ ఆవిర్భావం
- బనగానపల్లె జయహో బీసీ సభలో మంత్రి ఫరూక్

బనగానపల్లె, ప్రభ న్యూస్: రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డి కులాల మధ్య చిచ్చుపెడుతున్నారని, బీసీలపై జగన్ కపట ప్రేమ చూపిస్తున్నారని, జగన్‌ను రాష్ట్ర ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని రాష్ట్ర వైద్యశాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ పేర్కొన్నారు. ఆదివారం కర్నూల్ జిల్లాలోని బనగానపల్లె నియోజకవర్గ పరిధిలోని బనగానపల్లె ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జయహో బీసీ సభ నిర్వహించారు. ఈ సభకు మంత్రి ఫరూక్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, యాదవ సంఘం రాష్ట్ర నాయకుడు, తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, గొర్రెల సహకార సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బీసీల ముద్దుబిడ్డ వై.నాగేశ్వరరావు యాదవ్ హాజరయ్యారు. ముందుగా బనగానపల్లె పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి భారీ ఎత్తున బీసీ సామాజిక వర్గానికి చెందిన నాయకులు, తెలుగుదేశం కార్యకర్తలు మధ్య మంత్రి ఫరూక్, బనగానపల్లె ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి, సోమిశెట్టి వెంకటేశ్వర్లు, వై.నాగేశ్వర రావు యాదవ్‌లు ర్యాలీగా పట్టణంలోని ఆస్థానం వీధి మీదుగా జీఎం థియేటర్ నుంచి జీఎంఆర్ ఫంక్షన్ హాల్‌కు భారీ జనంతో తరలి వెళ్లారు. జీఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన టీడీపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.



ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి, సోమిశెట్టి వెంకటేశ్వర్లు, వై.నాగేశ్వర రావు యాదవ్‌లు ర్యాలీగా పట్టణంలోని ఆస్థానం వీధి మీదుగా

ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో బీసీలనుద్దేశించి మంత్రి ఫరూక్, టీడీపీ అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, వై.నాగేశ్వర రావు యాదవ్, బనగానపల్లె ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి బీసీలకు పెద్దపీట వేస్తూ పార్టీలో ప్రాధాన్యత, బీసీల అభివృద్ధికి తోడ్పాటునందించిన నాయకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావేనన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రంలో వున్న 112 బీసీ కులాలకు సంక్షేమ పథకాలను అందించాలన్న ఉద్దేశంతో ఆదరణ-2 పథకాన్ని ప్రవేశ పెట్టి కులవృత్తుల వారందరికీ యంత్రాలు చేరే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేస్తున్నారని బీసీ కులాల అభ్యున్నతికి వారి వారి కులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి బీసీలకు పెద్దపీట వేయడం జరిగిందన్నారు. ఈనెల 27న రాజమహేంద్ర వరంలో జరిగే రాష్ట్ర జయహో బీసీ సభకు బీసీలు తరలివచ్చి విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. బనగానపల్లె ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి బనగానపల్లె నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు కోసం పాటుపడుతున్నారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల బీసీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

రాయనపాడు స్టేషన్ వద్ద

రాత్రిళ్లు భయం.. భయం

- రాయనపాడులో ప్రత్యేక రైళ్ల నిలిపివేత
- బస్సులు లేక ప్రయాణికుల ఇక్కట్లు
- ముఖ్యంగా మహిళలు ఆందోళన
- ఆటో చార్జీల భారంతో అవస్థలు
- ఆర్టీసీ బస్సుల జాడ నిల్
- ఆటోలదే పైచేయి
- రాత్రిళ్లు భారీగా దండుకుంటున్న ఆటో నిర్వాహకులు

అమరావతి,ఆంధ్రప్రభ: ప్రత్యేక రైళ్ల రాకపోకలు, రద్దీ క్రమబద్ధీకరణ పేరుతో రైల్వే అధికారులు చేపట్టిన చర్యలు ప్రయాణికులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. గత రెండు రోజులుగా జంట నగరాల నుంచి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు నడుపుతున్న ప్రత్యేక రైళ్లను విజయవాడ జంక్షన్‌లోకి రాకుండానే రాయనపాడు స్టేషన్ నుంచి దారి మళ్లిస్తుండడంతో ప్రయాణీకులు పడరాని పాట్లు పడుతున్నారు . శని,ఆదివారాల్లో ఇలా 40కు పైగానే ప్రత్యేక సువిధ, జనసాధారణ్ రైళ్లను విజయవాడ దాకా రానీయకుండా రాయనపాడులోనే నిలిపేసి, ప్రయాణీనులను దించేస్తున్నారు. తీరా అక్కడ నుంచి విజయవాడ రావడానికి ఆర్టీసీ బస్సులు లేకపోవడంతో ప్రయాణీకులు ఆటోలను ఆశ్రయించి,జేబులకు చిల్లుపెట్టుకుంటున్నారు. ఆదివారం ఈ పరిస్థితి మరింత దారుణంగా ఉందంటున్నారు. సికింద్రాబాద్ నుంచి వివిధ రైళ్లలో రాయనపాడు చేరుకున్న ప్రయాణీకులకు బస్సులు లేకపోవడంతో చుక్కలు కనిపించాయి. ఇదే సందుగా ఆటో నిర్వాహకులు పెద్ద ఎత్తున డబ్బులు వసూలు చేశారు. వారు ఎంత అడిగితే అంత ముట్టజెప్పి, నానా తంటాలు పడి విజయవాడకు చేరుకోవాల్సి వచ్చిందని ప్రయాణీకులు వాపోతున్నారు. రాయనపాడు స్టేషన్ వద్ద బస్సులను ఏర్పాటు చేయకుండా రైళ్లను రాయనపాడులో ఆపడమేమిటని ప్రయాణీకులు వాపోతున్నారు. కేవలం రెగ్యులర్‌గా నడుస్తున్న రైళ్లను మాత్రమే విజయవాడ రైల్వేజంక్షన్‌లోకి అనుమతిస్తున్నారు. ట్రాఫిక్ నియంత్రణ పేరుతో రైళ్లను ఇలా ఇష్టానుసారం క్రమబద్ధీకరించడాన్ని ప్రయాణీకులు వ్యతిరేకిస్తున్నారు. రవాణా పరంగా సరైన చర్యలు తీసుకోకుండా ప్రత్యేక రైళ్లను రాయనపాడులోనే నిలిపివేయడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం అవుతున్నది. అరుదుగా వచ్చే ఆర్టీసీ బస్సులు సరైన సమయానికి రాకపోవడంతోగంటల తరబడి ప్రయాణీకులు బస్సులు కోసం పడిగాపులు కాయాల్సిన దుస్థితి ఏర్పడింది. స్టేషన్ వద్ద సరైన సౌకర్యాలు లేకపోవడంతో రాత్రిళ్లు మరింత ఇబ్బందికర పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా మహిళలు భయపడుతున్నారు. పైగా ఆటో చార్జీలు మరింత భారంగా ఉన్నాయంటున్నారు. రాయనపాడు నుంచి ఆటోల నిర్వాహకులు పగలు ఒక రేటు, రాత్రి పూటైతే మరో రేటు వసూలు చేస్తున్నారు. పూర్తి స్థాయిలో ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయకుండా రాయనపాడులో ప్రత్యేక రైళ్లను ఆపడం దారుణమంటున్నారు. ఆర్టీసీ బస్సులు ఎప్పుడు వస్తాయో తెలియక గత్యంతరం లేక ఆటోలను ఆశ్రయించి,ఇబ్బందులపాలవుతున్నారు.





గతుకుల రోడ్డుపై ఆటో రంగం

● బక్కచిక్కుతున్న లాభాల మార్జిన్ ● పెట్టుబడులు జాస్తి.. లాభాలు నాస్తి ● అసంతృప్తి వ్యక్తం చేస్తున్న కంపెనీలు ● భారత్ మార్కెట్‌కు గుడ్‌బై చెప్పిన జనరల్ మోటార్స్



(ఆంధ్రప్రభ బిజినెస్ డెస్క్) : దేశ ఆర్థిక వ్యవస్థ జోరందుకోవడంతో ప్రపంచంలోని అతి పెద్ద ఆటో కంపెనీలు (కార్ల తయారీ కంపెనీలు) రెక్కలు కట్టుకొని భారత్ మార్కెట్లో వాలిపోయాయి. ప్రస్తుతం ప్రపంచంలోని అత్యంత ఖరీదైన కార్ల కంపెనీలు కూడా దేశీయ మార్కెట్లో తమ బ్రాండ్ కార్లను విక్రయించుకోవడానికి ఉత్సాహం చూపుతున్నాయి. పాత తరం కార్లు అంబాసిడర్, ఫియట్‌లు ఇప్పుడు చూద్దామన్న మచ్చుకు ఒక్క కారు కూడా కనిపించడం లేదు. అలాగే మారుతికి చెందిన ఎంట్రీ కారు మారుతి 800 సీసీ కూడా రోడ్ల నుంచి గాయబ్ అయ్యింది. ప్రజల అభిరుచుల్లో కూడా మార్పు వచ్చింది. ఎంట్రీ లెవెల్ కార్లనుంచి మిడ్‌సైజ్ లేదా హైఎండ్ లేదా స్పోర్ట్ యుటిలిటి (ఎస్‌యూవీ) కార్ల వైపునకు మళ్లింది. దీనికి తగ్గట్టు కార్ల కంపెనీలు కూడా రోజుకో అదనపు ఫీచర్లతో కొనుగోలుదార్లను ఆకట్టుకుంటున్నాయి. భారత్ మార్కెట్లో ఆటో కంపెనీలకు అసలు విషాదం ఏమిటంటే పెట్టుబడులు మాత్రం బిలియన్‌ల కొద్ది డాలర్లు గుమ్మరిస్తున్నా.. దానికి తగ్గ లాభాలను ఆర్జించలేకపోతున్నాయి. దీనికి ప్రధాన కారణం టెలికం రంగం మాదిరాగానే పోటీ పెరగడంతో ధరలను అందుబాటులో ఉంచడంతో లాభాల మార్జిన్ తగ్గిపోతోంది. ఒకవైపు పోటీ మరోవైపు పన్నులు తడిసిమోపెడవుతున్నాయి. దీని ప్రభావంతో లాభాల మార్జిన్ క్రమంగా తగ్గిపోతోంది.

లాభాలు బాగా తగ్గాయి.. స్కోడా ఇండియా : చెక్ రిపబ్లిక్‌కు చెందిన కార్ల కంపెనీ స్కోడా ఇండియా మాత్రం భారత్ మార్కెట్లో తమకు లాభాలు గణనీయంగా తగ్గిపోయాయని వాపోతోంది. భవిష్యత్తులో మరింత తగ్గే ప్రమాదనం ఉందని భావిస్తోంది. ఇండియా 2.0 ప్రాజెక్టు కింది పూనేలో కొత్త టెక్నికల్ సెంటర్‌ను ప్రారంభించింది. ఇప్పటికి సువారు రూ.8వేల కోట్లు పెట్టుబడులు పెట్టినా పెద్దగా ఫలితాలు కనిపించడం లేదని పేర్కొంది. స్కోడా ఇండియా భారత్ మార్కెట్లో మరింత బలపడేందుకు 2.0 ప్రాజెక్టు కింద మాతృసంస్థ ఫోక్స్‌వ్యాగెన్‌తో కలిసి ప్రత్యేకంగా భారత్ మార్కెట్ కోసం రెండు సంస్థలు ఎంక్యూబీ ఏఓ ప్లాట్‌పాం కింద కార్లను ఉత్పత్తి చేయాలని నిర్ణయించాయి.

గణనీయంగా తగ్గిన లాభాలు : స్కోడా ఇండియా లాభాలు 2018 మార్చి చివరి నాటికి చూస్తే నికరలాభంలో ఏకంగా 66.21 శాతం క్షీణించి రూ.22.18 కోట్లకు దిగివచ్చింది. అంతకు ముందు 2016-17 ఆర్థిక సంవత్సరంలో రూ.65.65 కోట్లు నికరలాభాన్ని ఆర్జించింది. రాబోయే రెండు సంవత్సరాల పాటు కంపెనీకి గడ్డు కాలమేనని.. అయినా వ్యాపారాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని ఫోక్స్‌వ్యాగెన్ గ్రూపు ఇండియా చీఫ్ గురుప్రతాప్ బోపారియా చెప్పారు. కాగా దేశీయ మార్కెట్లో స్కోడావాటా కేవలం 2 శాతం మాత్రమే.. గత ఆర్థిక సంవత్సరం 3.28 మిలియన్ యూనిట్లు విక్రయించింది. 2017తో పోల్చుకుంటే 7.89 శాతం వృద్ధి కనిపించింది. 2018లో అమ్మకాలు కూడా 22.5 శాతం క్షీణించి 37,038 యూనిట్లకు దిగిరాగా.. 2017లో 47,796 యూనిట్లు విక్రయించంది. 2025 నాటికి దేశీయ మార్కెట్లో ఐదు శాతం వాటా దక్కించుకోవడానికి భారత్ మార్కెట్ కోసం ప్రత్యేకంగా 2.0 ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది. ఔరంగాబాద్, పూనే ప్లాంట్లలో ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచింది. విడిభాగాల్లో 95 శాతం స్థానిక ఉత్పత్తులనే వినియోగిస్తోంది. 250 మంది భారతీయ ఇంజినీర్లను తీసుకుంది. ఫోక్స్‌వ్యాగెన్ గ్రూపునకు చెందిన స్కోడాతో కలిసి సంయుక్తంగా రీసెర్చి అండ్ డెవలెప్‌మెంట్‌పై 250 మిలియ్‌ల యూరోలు లేదా రూ.2000 కోట్లు పెట్టుడులు పెట్టింది. కొత్త కాన్సెప్ట్‌కారు వచ్చే ఏడాది న్యూఢిల్లీలో జరిగే ఆటోషోలో ప్రదర్శిస్తుంది.



15 కంపెనీలు లాభాల్లోకి ...

8 కంపెనీలునష్టాల్లోకి : ఇదిలా ఉండగా మొత్తం 23 కార్ల తయారీ కంపెనీలకు గాను 15 కంపెనీలు 2016-17 సంవత్సరంలో లాభాలను ఆర్జించగా.. ఎనిమిది కంపెనీలు మాత్రం నష్టాలను మూటగట్టుకున్నాయి. లాభాలను ఆర్జించిన ప్రముఖ కంపెనీల్లో మారుతి సుజుకి ఇండియా అగ్రస్థానంలో ఉంది. రూ.7,337.7కోట్లు ఆర్జించగా.. మహీంద్రా అండ్ మహీంద్రా రూ.3,955.7 కోట్లు, హ్యుందాయ్ మోటార్ ఇండియా రూ.1,973 కోట్లు సాధించాయి. దీనికి వ్యతిరేకంగా నష్టాలను చవిచూసిన కంపెనీల్లో టాటామోటార్స్ రూ.2,279.6 కోట్లు, హోండాకార్స్ రూ.233.6కోట్లు, ఫోర్డ్ ఇండియా రూ.520.6 కోట్లు నష్టాన్ని ప్రకటించింది. అలాగే జనరల్ మోటార్స్ రూ.778.8 కోట్లు, రెనో ఇండియా రూ.372.8 కోట్లు నష్టాన్ని చవిచూసింది. ఇక జనరల్ మోటార్స్ విషయానికి వస్తే భారత్ మార్కెట్‌కు టాటా చెప్పేసింది.

ఇతర కార్ల కంపెనీలు ఉదాహరణకు ఫియట్ ఇండియా ఆటోమొబైల్స్, ఫోర్స్ మోటార్స్, మెర్సిడెజ్ బెంజ్ ఇండియా, నిస్సాన్ మోటార్ ఇండియా, స్కోడా, వీఈ కమర్షియల్ వెహికిల్స్, ఫోక్స్‌వ్యాగెన్‌లు 2016-17లో లాభాలను ప్రకటించాయి. వాణిజ్య వాహనాల విషయానికి వస్తే అశోక్‌లేలాండ్‌రూ.1223 కోట్లు, టయోటా కిర్లోస్కర్ రూ.557.7 కోట్లు నికరలాభాన్ని ప్రకటించాయి.

ఆటో కంపెనీ లాభాలు కేవలం 2.79 శాతమే!

2016-17 ఆర్థిక సంవత్సరంలో దేశంలోని 23 టాప్ కార్ల కంపెనీల మొత్తం టర్నోవర్ రూ.3,56,702.9 కోట్లపై లాభం కేవలం రూ.9,966.3 కోట్లు.. వివరంగా చెప్పాలంటే మొత్తం టర్నోవర్‌పై ఇది కేవలం 2.79 శాతం మాత్రమే వర్క్ అవుట్ అయ్యింది. ఆటోరంగానికి చెందిన సియామ్, సీఎంఐఈ గణాంకాలు ఈ విషయాన్ని తెలిజేస్తున్నాయి. అంతకు ముం దు సంవత్సరం అంటే 2015-16లో ఇవే 23 కార్ల కంపెనీల మొత్తం టర్నోవర్ రూ.3,28,236.3 కోట్ల టర్నోవర్‌పై రూ.8,825.4 కోట్లు మాత్రమే నికరాభాన్ని ఆర్జించాయి. మొత్తం టర్నోవర్‌లో ఇది కేవలం 2.69 శాతంగా తేలింది.

ఫలితాలు..గ్లోబల్ మార్కెట్ కీలకం



ముంబై : ఈ వారం స్టాక్ మార్కెట్లకు కీలకం కానున్న అంశాల విషయానికి వస్తే డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసిక ఫలితాలు, డాలర్ మారకంతో రూపాయి, గ్లోబల్ మార్కెట్ల ప్రభావం దేశీయ మార్కెట్లపై పనిచేస్తుందని మార్కెట్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. గత శుక్రవారం నాడు మార్కెట్ ముగిసిన తర్వాత విప్రో ఫలితాలు ప్రకటించింది. శనివారం నాడు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ఫలితాలను వెల్లడించింది. వీటి ప్రభావం సోమవారం నాడు మార్కెట్లపై ప్రభావం చూపతుంది. ఈ వారంలో ఫలితాలు వెల్లడించనున్న కంపెనీలు ఇలా ఉన్నాయి. కొటక్ మహీంద్రా బ్యాంకు, ఇంటర్ గ్లోబ్ ఏవియేషన్, బ్యాంకు ఆఫ్ మహారాష్ట్ర, ఎస్ బ్యాంకు, మారుతి సుజుకిలాంటి అతి పెద్ద కంపెనీలున్నాయి. ఐటి కంపెనీల క్యూ3 ఫలితాల విషయానికి వస్తే మార్కెట్ అంచనాలనుదాటిపోయాయి. రాబోయే రోజుల్లో కూడా ఇదే జోరు కనిపిస్తుందని చెబుతున్నారు. మొత్తానికి ఇప్పటి వరకు విడుదలైన కంపెనీల ఫలితాలు మాత్రం మార్కెట్లకు అనుకూలంగానే ఉన్నాయని మార్కెట్ పండితులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అయితే మార్కెట్లపై వ్యతిరేకప్రభావం చూపించే అంశాల విషయానికి వస్తే ...మార్కెట్లను ఉత్సాహపరిచే అంశాలు పెద్దగా లేకపోవడంతో పాటు మధ్య కాలానికి దేశీయ మార్కెట్లతో పాటు గ్లోబల్ మార్కెట్లు కూడా పరిమితస్థాయిలో ట్రేడ్ అవుతాయని భావిస్తున్నారు. గ్లోబల్ ఇన్వెస్టర్లు దేశీయ మార్కెట్లో పెట్టుబ డుల పెట్టడానికి దారి తీసే అంశాల విషయానికి వస్తే ముడిచమురు ధరలు, డాలర్ మారకంతో రూపాయి కీలకం కానున్నాయి. మార్కెట్ సెంటిమెంట్‌పై ఇది ప్రభావం చూపుతుంది. గత శుక్రవారం సెన్సెక్స్ ఒక శాతం పెరిగి 36,386.1 వద్ద ముగిసింది.

రూ.4వేల కోట్లు వెనక్కి



న్యూఢిల్లీ: విదేశీ ఇన్వెస్టర్లు ఈ నెలలో ఇప్పటి వరకు దేశీయ మార్కెట్ల నుంచి సుమారు రూ.4వేల కోట్ల కంటే ఎక్కువ మొత్తం నిధులు తరలించుకుపోయారు. అంతకు ముందు నవంబర్, డిసెంబర్ నెలలో విదేశీ ఇన్వెస్టర్లు రూ.17వేల కోట్ల వరకు క్యాపిటల్ మార్కెట్లో పెట్టుబడులు పెట్టాయి. అంతకు ముందు అక్టోబర్‌లో రూ.38,905 కోట్ల మొత్తాన్ని మార్కెట్ల నుంచి ఉపసంహరించాయి. డిపాజిటరీస్ నుంచి అందిన సమాచారం ప్రకారం ఈ నెల 1-18వ తేదీ వరకు విదేశీ ఇన్వెస్టర్లు రూ.3,987 కోట్లు ఈక్విటీ మార్కెట్ల నుంచి రూ.53 కోట్లు డెట్ మార్కెట్ల నుంచి తరలించుకుపోయారని, ఈ రెంటిని కలిపితే రూ.4,040 కోట్లుగా తేలిందని వెల్లడించింది. భారత్ మార్కెట్లలో పెట్టుబడులు విషయానికి వస్తే విదేశీ ఇన్వెస్టర్లు వేచి చూసే ధోరణిని అవలంబిస్తున్నారు. ముఖ్యంగా వచ్చే నెల బడ్జెట్, అటు తర్వాత సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఆ దిశగా ఆలోచిస్తున్నారు. ఇతర అంశాల విషయానికి వస్తే ముడిచమురు ధరలు, కరెన్సీ ఒడిదుడుకులు, అమెరికా-చైనాల మధ్య వాణిజ్య సంబంధాలు తదితర అంశాలు విదేశీఇన్వెస్టర్లు స్టాక్ మార్కెట్లో పెట్టుబడులు పెట్టడానికి అడ్డంకిగా మారాయని మార్కెట్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ ఏడాది మొత్తానికి మార్కెట్లు ఒడిదుడుకులకు గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని.. రేట్ల పెంపుతో పాటు డాలర్ మారకంతో రూపాయి ఒడిదుడుకుల ప్రభావం మార్కెట్లపై ప్రభావం చూపుతుందని, అయితే దేశీయ మార్కెట్లు ఎలాంటి ఒడిదుకులనైనా తట్టుకొని నిలబడే స్థాయికి చేరిందని చెబుతున్నారు. పెట్టుబడులకు భారత్ స్వర్గధామమని, దీనికి ప్రధాన కారణం వృద్ధిరేటు క్రమంగా పుంజుకుంటోందని, రాబోయే రోజుల్లో ఇది మరింత జోరందుకొనే అవకాశాలను కొట్టిపారేయలేమని వారు అభిప్రాయపడుతున్నారు.

బ్రిటన్ వెనక్కి... భారత్ ముందుకు

● అతి పెద్ద ఆర్థిక వ్యవస్థలో భారత్‌కు 5వ స్థానం ●పీడబ్ల్యుసీ నివేదిక


న్యూఢిల్లీ : ప్రపంచంలోని అతి పెద్ద ఆర్థిక వ్యవస్థలో భారత్ ఈ ఏడాది మరో అడుగు ముందుకు వేయబోతోంది. ఈ ఏడాది (2019)లోనే బ్రిటన్ వెనక్కి నెట్టి ఆ స్థానాన్ని భారత్ కైవసం చేసుకోబోతోందని గ్లోబల్ కన్సెల్టెన్సీ కంపెనీ పీడబ్ల్యుసీ తాజా నివేదికలో పేర్కొంది.

పీడబ్ల్యుసీ నివేదిక ప్రకారం బ్రిటన్, ఫ్రాన్స్‌లు తరచూ ఒక స్థానం ముందుకు ఒక స్థానం వెనక్కి దాగుడుమూతలు ఆడుతుంటాయి. ఇరు దేశాల జనాభా ఇంచుమించు ఒకే విధంగా ఉండటంతో ఒకసారి బ్రిటన్ ముందుంటే, మరోమారు ఫ్రాన్స్ ఆస్థానాన్ని ఆక్రమిస్తుంటాయి. ఈ సారి భారత్ ఆక్రమించేఆ స్థానం శాశ్వతమని నివేదికలో పేర్కొంది.

పీడబ్ల్యుసీ గ్లోబల్ ఎకనమీ వాచ్ నివేదిక ప్రకారం .. వాస్తవ బ్రిటన్ జీడీపీ 1.6 శాతం, ఫ్రాన్స్ 1.7 శాతంగా నమోదు కావచ్చునని, అదే సమయంలో భారత్ జీడీపీ 7.6 శాతంగా నమోదవుతుందని పీడబ్ల్యుసీ నివేదికలో వివరించింది.

ఈ ఏడాది మొత్తానికి చూస్తే భారత్, ఫ్రాన్స్‌లు కలిసి ప్రపంచంలోని టాప్ ర్యాంకుల్లో బ్రిటన్‌ను వెనక్కు నెట్టడం ఖాయమని, బ్రిటన్‌ను ఐదవ స్థానం నుంచి ఏడవ స్థానానికి పడిపోయే అవకాశాలున్నాయని నివేదికలో పేర్కొంది.

ప్రపంచబ్యాంకు నివేదిక ప్రకారం : 2017లోనే ప్రపంచంలోని అతి పెద్ద ఆర్థిక వ్యవస్థలో భారత్ ఫ్రాన్స్‌ను వెనక్కి నెట్టి ఆరవ స్థానానికి చేరింది. ఇక తదుపరి లక్ష్యం ఐదవ స్థానానికి చేరడమని పేర్కొంది. తాజాగా పీడబ్ల్యుసీ ప్రపంచంలోని అతి పెద్ద దేశాల ఆర్థిక వ్యవస్థలు ఎలా ఉన్నాయి. భవిష్యత్తులో ఎలా ఉంటాయనే వాటిపై తాజా నివేదికలో వివరించింది.



భారత్ జీడీపీ వృద్ధిరేటు గురించి ప్రస్తావిస్తూ.. 2019-20లో వృద్ధిరేటు 7.6 శాతంగా నమోదు కావచ్చునని అంచనా వేసింది. ఒక వేళ పరిస్థితులు అనుకూలంగా ఉంటేనే ఉదాహరణకు వాణిజ్య ఉద్రిక్తతలు, చమురు షాక్‌లు లేవంటే ఇది సాధ్యమని పేర్కొంది. భారత్ వృద్ధిరేటుకు సహకరించే అంశాల విషయానికి వస్తే మోడీ సర్కార్ తీసుకొచ్చిన పలు సంస్కరణలు వాటిలో ప్రత్యేకంగా వస్తు సేవల పన్ను (జీఎస్టి) ప్రస్తుతం గాడిలో పడినందు వల్ల వృద్ధిరేటు ఢోకా ఉండదని, పీడబ్ల్యుసీ ఇండియా సీనియర్ ఎకనమిస్టు పార్టనర్ రానెన్ బెనెర్జీ .. పబ్లిక్ ఫైనాన్స్ అండ్ ఎకనమిక్స్ నివేదికలో వివరించారు.

పీడబ్ల్యుసీకి చెందిన సీనియర్ ఆర్థికవేత్త మైక్ జాక్‌మన్ మాట్లాడుతూ... ప్రపంచంలోనే శరవేగంగా దూసుకుపోతున్న ఆర్థిక వ్యవస్థ భారత్ అని, అతి పెద్ద జనాభాతో పాటు భౌగోళికంగా పరిస్థితులు కూడా అనుకూలంగా ఉన్నాయని, తర్వలోనే ప్రస్తుతం అతి తక్కువగా ఉన్న తలసరి ఆదాయం త్వరలోనే మరింత పెరిగే అవకాశాలున్నాయన్నారు. బ్రిటన్, ఫ్రాన్స్‌లు ప్రపంచంలోని అతి పెద్ద ఆర్థిక వ్యవస్థలు ... తరచూ ఈ రెండు దేశాల ర్యాంకులు తారుమారు అవుతుంటాయి. 2018లో బ్రిటన్ ఆర్థికవ్యవస్థ మందగించడం, ఈ ఏడాది కూడా పెద్ద పురోగతి లేకుండా పోవడంతో ఫ్రాన్స్ ఆ ర్యాంకును దక్కించుకునే అవకాశాలు మెరుగుపడ్డాయి. దీనికి మరో కీలకమైన సాంకేతిక కారణం కూడా ఒకటి ఉంది. అదేమిటంటే బ్రిటన్‌కు చెందిన పౌండ్‌తో పోల్చుకుంటే యూరో బాగా బలపడిందని జాక్‌మన్ చెప్పారు.ఈ ఏడాది వృద్ధిరేటు మందగమనమే : ఇదిలా ఉండగా.. ఈ ఏడాది గ్లోబల్ ఆర్థికవ్యవస్థ మొత్తానికి చూస్తే మందగమనంలో కొట్టుమిట్టాడే అవకాశాలు కనిపిస్తున్నాయి. జీ-7 దేశాలు వృద్ధిరేటు సాధారణంగా ఉంటుందని పీడబ్ల్యుసీ నివేదికలో పేర్కొంది. కాగా పీడబ్ల్యుసీ అంచనా ప్రకారం ప్రపంచంలోని అతి పెద్ద ఆర్థిక వ్యవస్థల వృద్ధిరేటు 2016 చివరి నుంచి 2018 మొదలు వరకు జోరందుకుందని ప్రస్తుతం ఆ జోరు తగ్గిందని పేర్కొంది. ప్రపంచబ్యాంకు 2017లోనే భారత్ ఆర్థిక వ్యవస్థ... ప్రపంచంలోని అతి పెద్ద ఆర్థిక వ్యవస్థలో ఆరవ స్థానానికి ఎగబాకుతుందని.. దేశ ఆర్థిక వ్యవస్థ 2.59 ట్రిలియన్ డాలర్లకు చేరుతుందని, ఫ్రాన్స్‌ను ఏడవ స్థానానికి నెడుతుందని స్పష్టం చేసింది. కాగా ఫ్రాన్స్ జీడీపీ 2.58 ట్రిలియన్ డాలర్లని ప్రకటించింది.

ఇక బ్రిటన్ విషయానికి వస్తే ప్రస్తుతం బ్రిగ్జిట్ ఇబ్బందులతో సతమతమ వుతోంది. బ్రిటన్ జీడీపీ 2.62 ట్రిలియన్ డాలర్లు.. భారత్ జీడీపీ కంటే 25 బిలియన్ డాలర్లు ఎక్కువని పీడబ్ల్యుసీ గణాం కాలతో సహ పేర్కొంది. ప్రపంచంలోని అతి పెద్ద ఆర్థిక వ్యవ స్థ..నెంబర్ వన్ స్థానంలో అమెరికా నిలిచింది. దీని జీడీపీ 19.39 ట్రిలియన్ డాలర్లు, తర్వాత స్థానం చైనా 12.23 ట్రిలి యన్ డాలర్లు. జపాన్ 4.87 ట్రిలియన్ డాలర్లు, జర్మనీ 3.67 ట్రిలియన్ డాలర్లు.. వరుసగా మూడు, నాలుగవ స్థానాన్ని ఆక్ర మించాయి. పైన తెలిపిన దేశాల జనాభా తక్కువ కాబట్టి... తల సరి ఆదాయం ఎక్కువ.. అదే భారత్ విషయానికి వస్తే పేరు గొ ప్ప ఊరు దిబ్బ అనే సామెత ప్రకారం చూస్తే.. అతి పెద్ద ఆర్థిక వ్యవస్థలో ఐదవ స్థానానికి చేరుకున్నా సామన్యుడికి పెద్దగా ఒరిగేదిమీ లేదు. ఎందుకంటే దేశ జనాభా .. సుమారు 130 కోట్లు.. జీడీపీని జనాభాతో భాగిస్తే వచ్చే తలసరి ఆదా యం మహా అయితే రూ.1,25,000లు ఉంటుంది. అదే బ్రిటన్, కానీ యురోపియన్ దేశాల జనాభా తక్కువ కాబట్టి భారత్‌తో పోల్చు కుంటే ఆ దేశాల తలసరి ఆదాయం ఎక్కువగా ఉంటుంది.

నీరవ్ మోడీ మోసానికి పీఎన్‌బీ ఈడీలపై వేటు

న్యూఢిల్లీ : పంజాబ్ నేషనల్ బ్యాంకు (పీఎన్‌బీ)లో వజ్రాల వ్యాపారి నీరవ్‌మోడీ రూ.14వేల కోట్ల మోసం కేసు బ్యాంకుకు చెందిన ఇద్దరు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ల ఉద్యోగాలకు చేటు తెచ్చిపెట్టింది. ఇద్దరు ఈడీలు కెవీ బ్రహ్మాజీరావు, సంజీవ్ శరన్‌లను తక్షణమే ఉద్యోగాల్లో నుంచి తీసేస్తున్నట్లు జనవరి 18న ఆర్థికమంత్రిత్వశాఖ నోటిఫికేషన్‌లో పేర్కొంది. ఈ ఇద్దరు ఎగ్జిక్యూటివ్‌లు బ్యాంకు రోజు వారి కార్యకలాపాల్లో జరిగే లోపాలను పసిగట్టడంతో విఫలం అయ్యారని నోటిఫికేషన్‌లో తెలిపింది. రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా సలహాలను సూచనలను అమలు చేయడంతో వీరు విఫలయవ్యారని పేర్కొంది. బ్యాంకింగ్ వ్యవస్థలో కోర్ బ్యాంకింగ్ సిస్టమ్‌లో స్విఫ్ట్(సొసైటీ ఫర్ వరల్డ్‌వైడ్ ఇంటర్‌బ్యాంక్ ఫైనాన్షియల్ టెలికమ్యూనికేషన్స్)పై దృష్టి పెట్టాలని ఆర్‌బీఐ 2016లో పీఎన్‌బీకి జారీ చేసిన సర్క్యులర్‌ను వీరు పెడచెవిన పెట్టినందుకు మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చింది. ఇదిలా ఉండగా రావు ఈ నెలలోనే రిటైర్ కాబోతున్నారు. ఇక శరన్ విషయానికి వస్తే ఈ ఏడాది మేలో ఆయన రిటైర్మెంట్ ఉంది. అంతకుముందు గత ఏడాది ఆగస్టులో ఉషా అనంతసుబ్రహ్మణ్యాన్ని ప్రభుత్వం అలహాబాద్ బ్యాంకు సీఈవో, ఎండీ పదవి నుంచి తప్పించారు. నీరవ్‌మోడీ స్కామ్ జరిగినప్పుడు ఆమె పీఎన్‌బీలో ఎండీ, సీఈవోగా పనిచేశారు.

జీఎస్టీ రిటర్న్స్ ఫైల్ చేయకపోతే

నో 'ఈ-వే బిల్లు!'

న్యూఢిల్లీ : వరుసగా ఆరు నెలల పాటు జీఎస్టి రిటర్న్స్ ఫైల్ చేయకపోతే సరకు ఒక రాష్ట్రంనుంచి మరో రాష్ట్రానికి పంపే ఈ -వే బిల్లును ఇవ్వరని ప్రభుత్వం ఉన్నతాధికారి ఒకరు తెలియజేశారు. గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్ నెట్‌వర్కు (జీఎస్టిఎన్) కొత్త ఐటి సిస్టమ్‌ను అభివృద్ధి చేసి, ఆరు నెలల కాలపరిధిలో వరుసగా రెండు సార్లు రిటర్న్స్ ఫైల్ చేయకపోతే ఈ-వే బిల్లు ఇవ్వరని అధికారులు స్ప ష్టం చేశారు. కొత్త ఐటి వ్యవస్థ అందుబాటులోకి వచ్చిన వెంటనే కొత్త నిబం ధనలు అమల్లోకి తెస్తావు ని ఆయన వివరిం చారు. కొత్త ఐటి వ్యవస్థ అమల్లోకి వస్తే.. వస్తు సేవల పన్ను (జీఎస్టి) ఎవరెవరు ఎగ్గొట్టారనే విషయం ఇట్టే తెలిసిపో తుందన్నారు. కేంద్ర పన్ను అధికారులు జీఎస్టి ఎగ్గొట్టిన లేదా నిబంధనలు ఉల్లంఘించిన సుమారు 3,626 కేసులను గుర్తించడం జరిగింది. గత ఏడాది ఏప్రిల్ నుంచి డిసెంబర్ వరకు సుమారు రూ.15,278.18 కోట్లు ఎగ్గొట్టినట్లు అధికారుల దృష్టివచ్చింది.

ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి రూ.50వేల కంటే ఎక్కువ మొత్తం లో సరకు తరలిస్తే.. ఈ -వే బిల్లును చెల్లించే పద్ధతిని ఏప్రిల్ 1, 2018 నుంచి అమల్లోకి ప్ర భుత్వం తీసుకొచ్చింది. అటు తర్వాత దశలవారాగా ఏప్రిల్ 15 నుంచి ఈ-వే బిల్లు పద్ధతి అమల్లోకి వచ్చిం ది. ఈ-వే బిల్లు అమల్లోకి వచ్చిన తర్వాత ప్రభుత్వానికి పన్ను రెవెన్యూ పెరుతుందని ఆశించింది.ఇదిలా ఉండగా రెవెన్యూశాఖ ఈ-వే బిల్లు వ్యవస్థను మరింత పటిష్టపర్చేందుకు జాతీయ రహదారుల శాఖ ఎన్‌హెచ్‌ఏఐ భాగస్వామ్యంతో ఫాస్ట్ ట్యాగ్ మెకనిజ మ్‌ను అందుబాటులోకి తేనుంది. దీంతో సరకు రవాణాపై రెవెన్యూశాఖకు పూర్తి స్పష్టత వస్తుంది.

అయితే కొన్ని రవాణాసంస్థలు ఒక ఈ-వే బిల్లుతో పలుమార్లు సరకు రవాణా చేస్తున్నట్లు విచారణాధికారుల దృష్టికి వచ్చింది. ఒక వేళ ఈ-వేబిల్లు ఫాస్ట్‌ట్యాగ్‌తో అనుసంధానం చేస్తే.. ఏ వాహనం ఎటు పోతుంది. ఎన్ని సార్లు జాతీయ రహదారులు దాటి పోయింది. ఎన్‌హెచ్‌ఏఐకి చెందిన టోల్ ప్లాజాలు దాటి పోయిందనే వివరాలు ఇట్టే తెలిసిపోతుంది. జీఎస్టి అమల్లోకి వచ్చిన తర్వాత ప్రభుత్వం కొత్త జీఎస్టి రెవెన్యూ నెలకు రూ.1 లక్ష కోట్లు సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నా ఈ ఆర్థిక సంవత్సరం సరాసరి ప్రతి నెల రూ.96,800 కోట్లు దాటిన దాఖలాల్లేవు. రెవెన్యూ పెంచుకోవడానికి మోడీ సర్కార్ అందుబాటులో ఉన్న అన్నీ అవకాశాలను వినియోగించుకుంటోంది.

కియా మోటార్స్ ట్రయల్‌రన్

● ఈ ఏడాది జూన్‌లో మార్కెట్లోకి కొత్త ఎస్‌యూవీ ● ఆరు నెలలకు ఒకమోడల్ ● దేశ వ్యాప్తంగా నెట్‌వర్క్ విస్తరణ ● త్వరలోనే బ్రాండ్ అంబాసిడర్ ఎంపిక



న్యూఢిల్లీ : దక్షిణ కొరియాకు చెందిన కియా మోటార్స్ ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపూర్‌లో ప్లాంట్‌ను ఏర్పాటు చేసింది. కొత్త మోడల్ ఎస్‌యూవీ ఎస్ కాన్సెప్ట్ కారు ట్రయల్ పరీక్షను ఈ నెలాఖరులో మొదలుపెట్టనుంది. ఈ ఏడాది జూన్ చివరి నాటికి దేశీయ మార్కెట్లో విడుదల చేయబోతోంది. ఏడాదికి 3 లక్షల యూనిట్ల వాహనాల ఉత్పత్తి సామర్థ్యం ఈ ప్లాంట్ కలిగి ఉంది. ప్లాంట్ నుంచి విడుదల చేసే కార్లను విక్రయించుకునేందుకు డీలర్ నెట్‌వర్కును దేశ వ్యాప్తంగా విస్తరించబోతోంది. భారత్ మార్కెట్లో మొట్టమొదటి మోడల్ కారు ఎస్‌పీ2ఐ కారు ఈ నెలాఖరులో ట్రయల్ నిర్వహించబోతున్నట్లు కియామోటార్స్ ఇండియా హెడ్ మార్కెటింగ్ సేల్స్ మనోహర్‌భట్ తెలిపారు. కాగా భారత్ మార్కెట్లో విడుదల చేయబొయే ఎస్‌యూవీలను గత ఏడాది జరిగిన ఆటో ఎక్స్‌పోలో ప్రదర్శించడం జరిగింది. ప్రస్తుతం మార్కెట్లో విడుదల చేయబోయే మోడల్ దేశీయ వాతావరణ పరిస్థితులకు చక్కగా సరిపోతుందన్నారు. ప్రతి ఆరు నెలలకు ఒక మోడల్ మార్కెట్‌కు పరిచయంచేస్తామని ఆయన వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపూర్ ప్లాంట్‌పై బిలియన్ డాలర్లు పెట్టుబడులు పెట్టినట్లు, కియా మోటార్స్‌కు ఇది ప్రపంచంలోని ప్లాంట్‌లలో 15వదని ఆయన వివరించారు. సేల్స్ నెటవర్కు గురించి భట్ ప్రస్తావిస్తూ.. దేశవ్యాప్తంగా నెట్‌వర్కును విస్తరిస్తామని అతి పెద్ద నగరాల నుంచి చిన్న చిన్న పట్టణాలకు టైర్1,2,3 పట్టణాలకు కూడా విస్తరిస్తామన్నారు. ప్రత్యేకంగా కియా ఎక్స్‌క్లూజివ్ స్టోర్‌లను ఏర్పాటు చేసి ప్రపంచస్థాయి సేవలందిస్తామని ఆయన అన్నారు. దేశంలోని 85-90 శాతం వరకు కార్లు కొనుగోలు చేసే నగరాల్లో తమ నెట్‌వర్కును ఏర్పాటు చేస్తామని భట్ పేర్కొన్నారు. దేశంలోని మారు మూల ప్రాంతాల్లోని కస్టమర్లకు సేవలందించేందుకు నాలుగు ప్రాంతీయ కార్యాలయాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. బ్రాండ్‌కు ప్రచారకర్తగా ఇంకా ఎవరిని ఎంపిక చేయలేదని.. దీనిపై తర్జనభర్జన జరుగుతున్నాయన్నారు. కియా మోటార్స్ గ్లోబల్ బ్రాండ్ అంబాసిడర్‌గా టెన్నిస్ క్రీడాకారుడు రాఫెల్ నడాల్ అని.. భారతీయ మార్కెట్‌కు బాగా పరిచయం ఉన్న వ్యక్తిని ఎంపిక చేస్తున్నట్లుభట్ తెలిపారు. ధరను అదుపులో ఉంచడానికి స్థానికంగా ఉత్పత్తి చేయడానికి అధిక ప్రాధాన్యం ఇస్తామన్నారు.



దర్శకరత్న దాసరి నారాయణరావు విగ్రహావిష్కరణ మహోత్సవం ఈ నెల 26న స్వస్థలం పాలకొల్లులో జరగనుంది. దాసరి విగ్రహ నిర్మాణ కమిటీ

26న దాసరి విగ్రహావిష్కరణ


ఆధ్వర్యంలో జరగబోయే ఈ కార్యక్రమంలో చలనచిత్ర, రాజకీయ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు హాజరు కానున్నారు. నటుడు, నిర్మాత మంచు మోహన్‌బాబు విగ్రహావిష్కరణ కర్తగా పాల్గొంటారు. ప్రముఖ సంగీత దర్శకులు కోటి ఆధ్వర్యంలో దాసరి సంగీత విభావరి జరగనుంది. దాసరి అభిమానులు, శిష్యులు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు.



రష్మిక మండన్న

నా హోదా వేరు!

తెలుగు తెర నాయికంటే కావాల్సినంత అలంకరణ ఉండాలి, ఆడంబరంగా కనిపించాలి అనేది నిన్నటితరం మాట. ఇప్పుడా తరహా మారిపోతోంది. సహజత్వానికి ఆదరణ పెరుగుతోంది. మన చుట్టూ ఉన్న అమ్మాయిలా కనిపించేనాయికలే ప్రేక్షకులకు ఎక్కువ నచ్చుతున్నారు. అలాంటి వాళ్లలో రశ్మిక మండన్న ఒకరు. కన్నడ చిత్రం కిరిక్ పార్టీతో నాయికగా అడుగుపెట్టిన రష్మికా....ఛలో చిత్రంతో తెలుగులో తొలి ఘన విజయాన్ని అందుకుంది. గీత గోవిందం, దేవదాస్ చిత్రాల విజయాలతో అగ్ర తారగా మారింది. నాయికగా ఎదిగిన తర్వాత తన వ్యక్తిగత జీవితంలో ఎలాంటి మార్పు లేదంటోంది రష్మికా. తనను స్నేహితులు, కుటుంబ సభ్యులు ఒకప్పుడు ఎలా చూశారో ఇప్పుడూ అలాగే చూస్తున్నారు అని చెబుతోంది. రష్మిక మాట్లాడుతూ... ఒకప్పుడు సాధారణ అమ్మాయిగా నా ప్రపంచం వేరు. ఇప్పుడు తారగా నేనున్న సామాజిక హోదా వేరు. నా కుటుంబ సభ్యులు, స్నేహితులు ఒకప్పటి రష్మికగానే చూస్తారు. వాళ్లకింకా నేను చిన్నపిల్లనే. కానీ బయటకు వెళ్తే నాయికగా నాకున్న గుర్తింపు సంతోషాన్నిస్తోంది. ఒక్కోసారి ఇదంతా నిజమా అనిపిస్తుంటుంది. అని చెప్పింది. ప్రస్తుతం రష్మిక తెలుగులో డియర్ కామ్రేడ్ అనే చిత్రంతో పాటు కన్నడలో రెండు సినిమాల్లో నటిస్తోంది.



రజనీకాంత్

కొత్త చిత్రంపై విభిన్న కథనాలు

రజనీకాంత్ తన తదుపరి చిత్రానికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారంటే...అందులో ఆయన ఏ తరహా పాత్ర చేయబోతున్నారన్న అంశం ప్రేక్షకలోకంలో అత్యంత ఆసక్తికరమవుతుంది. 2.ఓ., పేటా చిత్రాల తర్వాత ఎ.ఆర్.మురుగదాస్ దర్శకత్వంలో నటించేందుకు ఆయన అంగీకరించారని కొద్దిరోజులుగా ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులు తెరవెనుక జరిగిపోతున్నాయని అంటున్నారు. ఇదిలావుండగా...ఈ చిత్రంలో ఆయన చేయబోయే పాత్ర ఎలా ఉంటుందన్న అంశంపై విభిన్న కథనాలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యమంత్రి పాత్రలో రజనీ ఈ చిత్రంలో కనిపించనున్నట్లు ఆ మధ్య వార్తలొస్తే...ఆ తర్వాత ఫాంటసీ కథాంశంతో రూపొందనున్నట్లు వేరే కథనాలు వెలువడ్డాయి. అయితే తాజాగా వినిపిస్తున్న సమాచారం ప్రకారం ఈ చిత్రంలో ఆయన పోలీస్ అధికారిగా పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనున్నారట. గతంలో ఆయన పోలీస్ అధికారిగా కొన్ని చిత్రాలలో కనిపించారు. మళ్లీ చాలా ఏళ్ల తర్వాత ఆయన పోలీస్ పాత్రలో నటించబోవడం ప్రేక్షకాభిమానుల్లో ఎంతో ఆసక్తిని కలిగిస్తుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై స్పష్టత రావాలంటే కొంతకాలం ఆగాల్సిందే.

ప్రియురాలిని కాపాడేందుకు మహాతంత్రం



నయనతార



మోహన్‌లాల్

మనుషుల్లో ఉన్న రాక్షసత్వాన్ని పోగొట్టడానికి...తన ప్రతీకారాన్ని తీర్చుకోవడానికి...తన ప్రియురాలిని కాపాడటం కోసం ఓ వ్యక్తి ఎలాంటి తంత్రం ఉపయోగించాడన్న కథాంశంతో మలయాళంలో రూపొందిన విస్మయతుంబతు చిత్రం ఇప్పుడు తెలుగులో మహాతంత్రం పేరుతో అనువాదమవుతోంది. ప్రముఖ నటీనటులు మోహన్‌లాల్, నయనతార, ముఖేష్ ప్రధాన పాత్రలలో నటించిన ఈ చిత్రానికి ఫాజిల్ దర్శకత్వం వహించారు. మలయాళ, తమిళ భాషలలో అనేక చిత్రాలను రూపొందించిన ఫాజిల్ గతంలో నాగార్జున నటించిన కిల్లర్ చిత్రం ద్వారా తెలుగు ప్రేక్షకులకూ సుపరిచితమే. ఓం శ్రీ నమో లలితాంబ క్రియేషన్స్ పతాకంపై వర్మ సమర్పణలో కె.కస్తూరి (లవ్లీ), సి.హెచ్.సరోజ గంగారామ్ ఈ చిత్రాన్ని తెలుగు ప్రేక్షకులకు అందించబోతున్నారు. ఈ సందర్భంగా నిర్మాతలు మాట్లాడుతూ, మలయాళంలో ఘన విజయం సాధించిన చిత్రమిది. సరికొత్త పాయింట్‌తో తీశారు. ఇందులో మోహన్‌లాల్ అద్వితీయమైన నటనను ప్రదర్శించగా... నయన తార తన పాత్రలో ఒదిగిపోయింది. ప్రస్తుతం డబ్బింగ్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. మహాశివ రాత్రి సందర్భంగా ఫిబ్రవరిలో ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నాం అని చెప్పారు. ఈ చిత్రానికి కెమెరా: ఆనంద్‌కుట్టన్, సంగీతం: ఔసెప్పచ్చన్, నిర్వహణ: కె.ఐశ్వర్య, చిరంజీవి.



అజయ్ దేవగణ్

స్టార్‌డమ్ విలువ తగ్గిపోదు

చిత్ర పరిశ్రమలో ఎన్ని మార్పులు వచ్చినా, ప్రేక్షకులు సినిమాలను చూసే కోణం మారినా స్టార్ డమ్ అనే పద్ధతి పరిశ్రమలో పోదని అంటున్నారు బాలీవుడ్ నటుడు అజయ్ దేవగణ్. ఓ విజయవంతమైన చిత్రాన్ని చేయాలంటే గతంలో కంటే చాలా కష్టపడాల్సి వస్తోందని, అయితే స్టార్స్‌కున్న ఆదరణ మాత్రం చిరకాలం ఉంటుందని చెబుతున్నారు. సింగం, గోల్ మాల్ లాంటి చిత్రాలతో హిందీ తెరపై అగ్ర నటుడిగా ఉన్న అజయ్ దేవగణ్ పరిశ్రమకు వచ్చి 28 ఏళ్లవుతోంది. ఈ సందర్భంగా అజయ్ దేవగణ్ మాట్లాడుతూ...నేను పరిశ్రమలో పెద్దగా ఇబ్బందులు పడింది లేదు. అయితే ప్రతి చిత్రానికీ కష్టపడ్డాను. కష్టాలు పడటం, కష్టపడటం వేరు. ఒకప్పుడు మేము సినిమాలు ఒక తరహాలో చేసుకుంటూ వెళ్లేవాళ్లం. ఎలాంటి సినిమాలు చేసినా అవి దాదాపుగా జనాదరణ పొందేవి. అలా కొన్నేళ్లు ముందుకు సాగుతూ వచ్చాం. కానీ ఇప్పుడా పరిస్థితి లేదు. ప్రేక్షకులు సినిమాలను చాలా ఎంపికగా చూస్తున్నారు. కథలో సత్తా ఉండి బాగుంది అంటేనే థియేటర్‌లకు కదులుతున్నారు. గతంలోలా సినిమాలు చేస్తే చూడటం లేదు. అందుకే ఈతరం నటులు మాకంటే జాగ్రత్తగా సినిమాలు చేయాలి, చేస్తున్నారు క రాడా. కథే చాలా ప్రాధాన్యమైందిప్పుడు. అయినా స్టార్ డమ్ అనేది ఎప్పటికీ పోదు. అగ్ర కథానాయకులకున్న విలువ తగ్గదు. అని చెప్పారు. ప్రస్తుతం తానాజీ అనే చారిత్రక నేపథ్య చిత్రంలో నటిస్తున్నారు అజయ్.

అఖిల్ స్టార్ హీరో అవుతాడు

- ఎన్టీఆర్



అఖిల్ హీరోగా నటించిన కొత్త చిత్రం మిస్టర్ మజ్ను. ఈ సినిమా ప్రీ రిలీజ్ కార్యక్రమం హైదరాబాద్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అఖిల్ మంచి నటుడు అవుతాడని, స్టార్‌గా పేరు తెచ్చుకుంటాడని ఈ సందర్భంగా ఎన్టీఆర్ అన్నారు. ఈ నెల 25న ప్రేక్షకుల ముందుకొస్తున్న మిస్టర్ మజ్ను తొలి టికెట్‌ను నాగార్జున చేతుల మీదుగా ఎన్టీఆర్ కొనుగోలు చేశారు. అనంతరం ఎన్టీఆర్ మాట్లాడుతూ....ఈ కార్యక్రమానికి నేను అతిథిగా రాలేదు. ఒక కుటుంబ సభ్యుడిగా వచ్చాను. నాగార్జున గారిని బాబాయ్ అని పిలుస్తాను. ఆయన అబ్బాయ్ అంటూ ప్రేమగా పిలుస్తారు. నటుడిలో ఉండాల్సిన ఆత్మవిమర్శ అనే గొప్ప లక్షణం అఖిల్‌లో ఉంది. ఎప్పటికప్పుడు తనను తాను విశ్లేషించుకుంటాడు. అలాగే సినిమాలు ఎంచుకుంటున్నాడు. నటుడిగా అఖిల్ మంచి పేరు తెచ్చుకుంటాడు, స్టార్ అవుతాడని నాకు నమ్మకముంది. ఈ నిర్మాణ సంస్థతో నాకు చాలా అనుబంధం ఉంది. నిర్మాత బీవీఎస్ఎన్ ప్రసాద్ గారితో ఊసరవెళ్లి, నాన్నకు ప్రేమతో రెండు చిత్రాలు చేశాను. సినిమా మీద ప్రేమ ఉన్న వ్యక్తి ప్రసాద్ గారు. వ్యాపారం కంటే సినిమా బాగా రావడమే ముఖ్యమనుకుంటారు. ఈ చిత్ర దర్శకుడు వెంకీ నాకు నటుడిగా, రచయితగా తెలుసు. ఇప్పుడు దర్శకుడిగా తన ప్రతిభ చూపిస్తున్నాడు. తొలి ప్రేమతో అందరినీ ఆకట్టుకున్నాడు. మిస్టర్ మజ్ను



ఇంకా మంచి విజయం సాధించాలి. అన్నారు. నాగార్జున మాట్లాడుతూ...ఎన్టీఆర్ నాకు పెద్దబ్బాయి. బాబాయ్ అని తను పిలుస్తుంటే సంతోషంగా ఉంటుంది. ఎన్టీఆర్ నుంచి అఖిల్ నటన, మాస్‌కు దగ్గరవడం ఎలాగో నేర్చుకోవాలి. తను మా కార్యక్రమానికి రావడం సంతోషంగా ఉంది. నిర్మాత బీవీఎస్ఎన్ ప్రసాద్ టాలీవుడ్‌లో మగధీర, అత్తారింటికి దారేది లాంటి సూపర్‌హిట్ సినిమాలు చేశారు. ఆయనకు ఈ సినిమా అలాంటి విజయాన్నే ఇవ్వాలి. దర్శకుడు వెంకీకి నవ్వించడం, ఏడిపించడం, ప్రేమించడం తెలుసు. మిస్టర్ మజ్ను కొన్ని సన్నివేశాలు చూశాను. చాలా బాగున్నాయి. పాటలు ఆకట్టుకునేలా ఉన్నాయి. మజ్ను నాన్నగారి సినిమా పేరు, ఆ తర్వాత నా దగ్గరకు వచ్చింది. ఇప్పుడు అఖిల్‌కు వెళ్లింది. అన్నారు.

అఖిల్ మాట్లాడుతూ...ప్రతి సినిమాకూ కష్టాలుంటాయి. వాటిని దాటుకుంటూ రావడమే గొప్ప విషయం. మా అందరికీ నిర్మాత ప్రసాద్ గారు అండగా నిలబడ్డారు. వెంకీ నాకు మూడేళ్ల కిందట చెప్పిన కథ ఇది. రెండు సినిమాల తర్వాత చేద్దాం అంటే ఆగాడు. నాన్న నాకు స్నేహితుడు, మార్గదర్శి. ఆయన మాకోసం ఎంతో కష్టపడుతుంటారు. సలహాలు ఇస్తారు. ఎన్టీఆర్‌ను టైగర్ అని పిలుస్తాను. తారక్ గారు అంటే ఆయనకు నచ్చదు. నటుడిగా ఆయనకు దగ్గరగా వెళ్లడం కష్టం. ఈ చిత్రంలో థమన్ మంచి సంగీతాన్ని అందించారు. అన్నారు.

ఈ కార్యక్రమంలో దర్శకుడు వెంకీ అట్లూరి, నిర్మాత బీవీఎస్ఎన్ ప్రసాద్, నాగచైతన్య, సంగీత దర్శకుడు థమన్, నాయిక నిధి అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

కష్టేఫలి

కష్టేఫలే అన్న చందాన కష్టపడితే తప్పకుండా ఫలితం వస్తుందని అంటుంటారు. ఇప్పుడు వర్ధమాన కథానాయకుడు బెల్లంకొండ శ్రీనివాస్ కూడా ఈ కోవలోనే తన నూతన చిత్రం కోసం జిమ్‌లో ప్రాక్టీస్ చేస్తున్నారు. జయాపజయాలు ఎలా ఉన్నా తాను హీరోగా పరిచయమైన నాలుగేళ్లలో ఐదు సినిమాలు చేసిన ఆయన తాజాగా తేజ దర్శకత్వంలో ఓ చిత్రం చేస్తున్నారు. ఇప్పటికే చిత్రీకరణలో ఉన్న ఈ చిత్రంలో



బెల్లంకొండ శ్రీనివాస్

శ్రీనివాస్ సరసన కాజల్ అగర్వాల్ మరోసారి నటిస్తోంది. దీనికి ముందు ఆమె కవచం చిత్రంలో కూడా శ్రీనివాస్ సరసన నటించిన సంగతి తెలిసిందే. కాగా ఈ చిత్రం తర్వాత రమేష్‌వర్మ దర్శకత్వంలో చేయబోయే తదుపరి చిత్రం కోసం శ్రీనివాస్ మేకోవర్ అవుతున్నారు. ఇందుకోసం ఆయన సిక్స్‌ప్యాక్ చేస్తూ...ఆ బాడీ కోసం జిమ్‌లో ప్రాక్టీస్ చేస్తూ...దానికి సంబంధించిన ఫొటోలను సోషల్‌మీడియాలో పోస్ట్ చేశారు. హార్డ్‌వర్క్‌తో విజయం సాకారం అవుతుందన్న మాటలను ట్వీట్ చేశారు. గతేడాది సాక్ష్యం, కవచం చిత్రాలు అంచనాలకు చేరువకాలేకపోవడంతో తాను చేస్తున్న ఈ రెండు నూతన చిత్రాలతో విజయమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు.

మిమ్మల్ని ఆశ్చర్యపరిచేలా



అమైరా దస్తూర్

తెరపై ఇలాంటి పాత్రలో నన్ను చూసుకోవాలి అని ప్రతి నటుడూ నటీ అనుకుంటారు. అలాంటి చిత్రాలు దొరకవచ్చు, దొరక్కపోవచ్చు. అయితే ప్రయత్నం మాత్రం చేస్తూనే ఉండాలి. బాలీవుడ్ భామ అమైరా దస్తూర్ ఇలాంటి ప్రయత్నంలోనే ఉందిప్పుడు. మనసుకు నచ్చింది, రాజుగాడు లాంటి చిత్రాలతో ఈ సుందరి తెలుగు ప్రేక్షకులకూ పరిచితమే. ఏదో భాషకు పరిమితమవని అమైరా తెలుగు, తమిళం, హిందీ చిత్రాల్లో నటిస్తూ దేశీయ ప్రేక్షకులకు దగ్గరవుతోంది. ఇస్సక్ చిత్రంతో హిందీ పరిశ్రమలో అడుగుపెట్టిన ఈ భామ అనేగన్, మిస్టర్ ఎక్స్, కుంగు ఫూ యోగా తదితర చిత్రాలతో పేరు తెచ్చుకుంది. ప్రస్తుతం ట్రిప్ 2 అనే ఇంటర్‌నెట్ ధారావాహికలో నటిస్తోంది. ఈ భామ తన నట ప్రస్థానం గురించి స్పందించింది. ఆమె మాట్లాడుతూ...నా కెరీర్ సంతృప్తికరంగానే సాగుతోంది. కథను నమ్మి ఎంచుకున్న చిత్రాల్లో కొన్ని విజయం సాధించవచ్చు, మరికొన్ని ఆదరణ పొందకపోవచ్చు. ఈ జయాపజయాలు పరిశ్రమలో ప్రతి ఒక్కరూ చూసిన వాళ్లే. ఎలాంటి సినిమాలు చేస్తే బాగుంటుంది అనుకుంటున్నానో అలాంటి చిత్రాలనే ఎంచుకుంటాను. మా ఇంట్లో వాళ్లు ఏ తరహా చిత్రాలు ఇష్టపడతారో వాటికీ ప్రాధాన్యమిస్తాను. నేను ఇప్పటిదాకా ఇష్టపడిన సినిమాలనే చేస్తున్నాను. నా వరకు కథా కథనాలే ముఖ్యం. ప్రేక్షకులను ఆశ్చర్యపరిచే సినిమాల్లో భాగం కావాలని ఉంది. తప్పుల నుంచే నేర్చుకుంటుంటాను. అని చెప్పింది.



ఆంధ్రప్రదేశ్‌ను సుసంపన్నత దిశగా పయనింపజేసే జాతీయ రహదారుల అభివృద్ధి

₹ 16,878 కోట్ల రూపాయల వ్యయంతో 1384 కి.మీ.ల నిడివి గల 39 జాతీయ రహదారుల (11 ఆర్‌ఓబి లు సేతు భారతం ప్రోగ్రాంలో భాగంగా) ప్రాజెక్టులకు శంకుస్థాపన మరియు జాతికి అంకితం

జాతికి అంకితం చేయు ప్రాజెక్టులు

1) చిలకలూరిపేట నుండి నెల్లూరు 6-లేన్ల రహదారి, NH-16
(పొడవు : 183.620 కి.మీ, వ్యయం : రూ.3195 కోట్లు)

2) కత్తిపూడి నుండి కాకినాడ 4-లేన్ల రహదారి, NH-216
(పొడవు : 27.5 కి.మీ, వ్యయం : రూ.480.21 కోట్లు)

3) ముద్దనూర్ నుండి జమ్మలమడుగు, NH-67
(పొడవు : 32.15 కి.మీ, వ్యయం : రూ.143.87 కోట్లు)

4) ముదిగుబ్బ నుండి అనంతపురం జిల్లా బోర్డర్, NH-42
(పొడవు : 67.93 కి.మీ, వ్యయం : రూ.266 కోట్లు)

5) కర్ణాటక/ఆం.ప్ర.బోర్డర్ నుండి అనంతపురం, NH-42
(పొడవు : 70.79 కి.మీ, వ్యయం : రూ.309.01 కోట్లు)

6) రాయచోటి-కడప, NH-18 (కొత్తNH-40)
(పొడవు : 51.28 కి.మీ, వ్యయం : రూ.347.4 కోట్లు)

7) పూతలపట్టు-పీలేరు, NH-18 (కొత్తNH-40)
(పొడవు : 37.5 కి.మీ, వ్యయం : రూ.172.53 కోట్లు)

శంకుస్థాపన చేయు ప్రాజెక్టులు

1) గుండుగొలను-దేవరపల్లి-కొవ్వూరు 4-లేన్ల రహదారి, NH-16
(పొడవు : 69.884 కి.మీ, వ్యయం : రూ.1827 కోట్లు)

2) గుండుగొలను నుండి కలపర్రు 6-లేన్ల రహదారి, NH-16
(పొడవు : 27.4 కి.మీ, వ్యయం : రూ.505.4 కోట్లు)

3) కలపర్రు నుండి చిన్న అవుటుపల్లి 6-లేన్ల రహదారి, NH-16
(పొడవు : 27.4 కి.మీ, వ్యయం : రూ.512.43 కోట్లు)

4) గిద్దలూరు-వినుకొండ, NH-544D
(పొడవు : 112.797 కి.మీ, వ్యయం : రూ.678.69 కోట్లు)

5) పోర్ట్ రోడ్డు నుండి కృష్ణపట్నం పోర్టు 6-లేన్ల రహదారి (ప్యాకేజ్-1)
(పొడవు : 18.975 కి.మీ, వ్యయం : రూ.254.43 కోట్లు)

6) చిత్తూరు-తిరుపతి 6-లేన్ల రహదారి, NH-140
(పొడవు : 61.128 కి.మీ, వ్యయం : రూ.1730 కోట్లు)

7) చిన్న అవుటుపల్లి నుండి కనకదుర్గమ్మ వారధి ప్రత్యేక మరమత్తులు, NH-16
(పొడవు : 23 కి.మీ, వ్యయం : రూ.31.97 కోట్లు)

8) అత్యవసర విమాన ల్యాండింగ్ సదుపాయం (ఎయిర్ స్ట్రిప్) నెల్లూరు-చిలకలూరిపేట, NH-16
(పొడవు : 5 కి.మీ, వ్యయం : రూ.66.9 కోట్లు)

9) చిలకలూరిపేట బైపాస్ 6 లేన్ల రహదారి, NH-16
(పొడవు : 16.384 కి.మీ, వ్యయం : రూ.525.78 కోట్లు)

10) రాజమహేంద్రవరం పట్టణంలోని మోరంపూడి జంక్షన్ నందు ఫ్లైఓవర్, NH-216A
(పొడవు : 1.4 కి.మీ, వ్యయం : రూ.20.98 కోట్లు)

11) రేణిగుంట-నాయుడుపేట 6 లేన్ల రహదారి, NH-71
(పొడవు : 53.4 కి.మీ, వ్యయం : రూ.1407.89 కోట్లు)

12) నరసన్నపేట నుండి పాతపట్నం, NH-326A
(పొడవు : 39.047 కి.మీ, వ్యయం : రూ.228.32 కోట్లు)

13) మంగుళూరు-తిరువణ్ణామలై, NH-75 (కర్నాటక/ఆం.ప్ర బోర్డర్ నుండి ఆం.ప్ర / తమిళనాడు బోర్డర్)
(పొడవు : 17.85 కి.మీ, వ్యయం : రూ.147.66 కోట్లు)

14) కొడికొండ-మడకశిర, కొత్త NH-544E
(పొడవు : 56.8 కి.మీ, వ్యయం : రూ.504.19 కోట్లు)

15) అనంతపురం-కళ్యాణదుర్గం సెక్షన్, NH-544DD
(పొడవు : 56 కి.మీ, వ్యయం : రూ.294.12 కోట్లు)

16) కళ్యాణదుర్గం-మొలకలమూరు, NH-544DD
(పొడవు : 46.2 కి.మీ, వ్యయం : రూ.289.67 కోట్లు)

17) రాప్తాడు నుండి బతలపల్లి 4 లేన్ల రహదారి, NH-42
(పొడవు : 22.92 కి.మీ, వ్యయం : రూ.244.95 కోట్లు)

18) దోర్నాల నుండి పెంచలకోన, NH-565
(పొడవు : 42.31 కి.మీ, వ్యయం : రూ.418.03 కోట్లు)

19) మడకశిర నుండి ఆం.ప్ర / కర్నాటక బోర్డర్, NH-544E
(పొడవు : 44.00 కి.మీ, వ్యయం : రూ.225.41 కోట్లు)

20) పామర్రు నుండి ఆకివీడు, NH-165
(పొడవు : 64.00 కి.మీ, వ్యయం : రూ.548.54 కోట్లు)

21) సిఎస్ పురం నుండి సింగరాయకొండ, NH-167B
(పొడవు : 89.95 కి.మీ, వ్యయం : రూ.684.55 కోట్లు)

ఆర్‌ఓబిలు సేతుభారతం ప్రోగ్రామ్‌లో భాగంగా

22) చిత్తూరు జిల్లా, మొలకలచెరువు దగ్గర, ఆర్‌ఓబి 133.20 కి.మీ, NH-205
(పొడవు : 1.7 కి.మీ, వ్యయం : రూ.63.79 కోట్లు)

23) తిరుపతి నందు ఆర్‌ఓబి 281.200 కి.మీ, NH-205
(పొడవు : 1.23 కి.మీ, వ్యయం : రూ.133.56 కోట్లు)

24) తిరుపతి నందు ఆర్‌ఓబి 272.600 కి.మీ, NH-205
(పొడవు : 2.71 కి.మీ, వ్యయం : రూ.89.71 కోట్లు)

25) చిత్తూరు జిల్లా, మొలకలచెరువు దగ్గర, ఆర్‌ఓబి 145/200 కి.మీ, NH-205
(పొడవు : 1.43 కి.మీ, వ్యయం : రూ.68.48 కోట్లు)

26) చిత్తూరు జిల్లా ఆర్‌ఓబి 12/400 కి.మీ, NH-18
(పొడవు : 1.66 కి.మీ, వ్యయం : రూ.66.46 కోట్లు)

27) అనంతపురం జిల్లా లోని కదిరి నందు ఆర్‌ఓబి 96.80 కి.మీ, NH-205
(పొడవు : 2.12 కి.మీ, వ్యయం : రూ.68.83 కోట్లు)

28) అనంతపురం జిల్లా లోని కదిరి నందు ఆర్‌ఓబి 93.400 కి.మీ, NH-205
(పొడవు : 1.23 కి.మీ, వ్యయం : రూ.69.18 కోట్లు)

29) అనంతపురం దగ్గర ఆర్‌ఓబి 1.800 కి.మీ, NH-205
(పొడవు : 1.37 కి.మీ, వ్యయం : రూ.73.92 కోట్లు)

30) అనంతపురం జిల్లా లోని ముదిగుబ్బ దగ్గర ఆర్‌ఓబి 64.800 కి.మీ, NH-205
(పొడవు : 1.43 కి.మీ, వ్యయం : రూ.56.34 కోట్లు)

31) శ్రీకాకుళం జిల్లా, నరసన్నపేట దగ్గర ఆర్‌ఓబి 2.100 కి.మీ, NH-326A
(పొడవు : 1.4 కి.మీ, వ్యయం : రూ.58.31 కోట్లు)

32) శ్రీకాకుళం జిల్లా, పాతపట్నం దగ్గర ఆర్‌ఓబి 33.100 కి.మీ, NH-326A
(పొడవు : 1.46 కి.మీ, వ్యయం : రూ.58.6 కోట్లు)

నితిన్ గడ్కరి

కేంద్ర మంత్రివర్యులు, రోడ్డు రవాణా, జాతీయ రహదారులు మరియు నౌకాయాన, జలవనరులు, నదుల అభివృద్ధి & గంగ రెజువెనేషన్ శాఖ

అమృత హస్తాల మీదుగా

అందరూ ఆహ్వానితులే

వేదిక : జిల్లా పరిషత్ హైస్కూల్, ఆకివీడు, ప.గో.జిల్లా, ఆంధ్రప్రదేశ్
తేది : 21 జనవరి 2019 సోమవారం   సమయం : మధ్యాహ్నం గం.01.30 ని.లకు

అందరూ ఆహ్వానితులే

నిమ్మకాయల చినరాజప్ప
ఉప ముఖ్యమంత్రి మరియు మంత్రివర్యులు, హోమ్ మరియు ప్రకృతి విపత్తుల నిర్వహణ శాఖ

దేవినేని ఉమామహేశ్వరరావు
మంత్రివర్యులు, జల వనరుల నిర్వహణ శాఖ

నారా లోకేష్
మంత్రివర్యులు, ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ

పి.నారాయణ
మంత్రివర్యులు, పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి మరియు పట్టణ గృహ నిర్మాణ శాఖ

సిహెచ్. అయ్యన్న పాత్రుడు
మంత్రివర్యులు, రహదారులు మరియు భవనముల శాఖ

సిహెచ్. ఆదినారాయణరెడ్డి
మంత్రివర్యులు, మార్కెటింగ్ మరియు గిడ్డంగుల శాఖ

యనమల రామకృష్ణుడు
మంత్రివర్యులు, ఆర్థిక శాఖ

పరిటాల సునీతమ్మ
మంత్రివర్యులు, SERP, మహిళా సాధికారత మరియు శిశు సంక్షేమ శాఖ

ఎస్.చంద్రమోహన్ రెడ్డి
మంత్రివర్యులు, వ్యవసాయ, ఉద్యానవన, సెరీకల్చర్ మరియు అగ్రి-ప్రోసెసింగ్ శాఖ

కాలవ శ్రీనివాసులు
మంత్రివర్యులు, గ్రామీణ గృహనిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ

పి.పుల్లారావు
మంత్రివర్యులు, ఆహార మరియు పౌర సరఫరా, వినియోగదారుల వ్యవహారాలు, ధరల నియంత్రణ శాఖ

ఎన్.అమరనాథ్ రెడ్డి
మంత్రివర్యులు, పరిశ్రమలశాఖ

కె.ఎస్.జవహర్
మంత్రివర్యులు, ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ

పార్లమెంట్ సభ్యులు

గోకరాజు గంగరాజు
టి.సీతారామలక్ష్మి (RS)
వి.ప్రభాకర్ రెడ్డి (RS)
వై.ఎస్.చౌదరి (RS)
సి.ఎం.రమేష్ (RS)
మొహమ్మద్ అలీఖాన్ (RS)
కె.రవీంద్రకుమార్ (RS)
శ్రీరామ్ మాల్యాద్రి
ఎం.వెంకటేశ్వరరావు
కె.హరిబాబు
ఎం.మురళీ మోహన్
కె.నారాయణరావు
ఆర్.సాంబశివరావు
కె.శ్రీనివాస్
ఎన్.శివప్రసాద్
కె.రామ్మోహన్ నాయుడు
టి.నరసింహమ్
జె.సి.దివాకర్ రెడ్డి
ఎన్.క్రిష్టప్ప

శాసనమండలి సభ్యులు

బి.రవిచంద్ర
వి.నారాయణరెడ్డి
ఎం.శ్రీనివాసులు రెడ్డి
యు.వెంకటేశ్వర్లు
బి.నాగేశ్వరరావు
వై.శ్రీనివాసులు రెడ్డి
వి.బాలసుబ్రహ్మణ్యం
కె.రవికిరణ్ వర్మ
బి.ఎన్.రాజసింహులు
జి.శ్రీనివాసులు
పి.ఆర్.సుబ్బారెడ్డి
వై.వి.బి.రాజేంద్ర ప్రసాద్
పి.వి.ఎన్.మాధవ్
వి.గోపాల్ రెడ్డి
కె.నరసింహా రెడ్డి
జి.శ్రీనివాసులు నాయుడు
రాము సూర్యారావు
ఎ.ఎస్.రామకృష్ణ
బి.వెంకటేశ్వరరావు
ఆర్.సుబ్రహ్మణ్యం
పి.కేశవ్
సిహెచ్.రామచంద్రరావు
జి.దీపక్ రెడ్డి
టి.డి.జనార్ధన్
సోము వీర్రాజు
ఎం.రవీంద్రనాధరెడ్డి
డి.చిన్న గోవిందరెడ్డి
ఎ.అప్పారావు
జి.సరస్వతి
పి.సుభాష్ చంద్రబోస్
జి.తిప్పే స్వామి
ఎ.కలి కృష్ణ శ్రీనివాస్
వి.వి.వెంకన్న చౌదరి
పి.సమంతకమణి
ఎ.లక్ష్మి శివకుమారి
షరీఫ్ మొహమ్మద్ అహ్మద్
బి.అర్జునుడు
ఎం.వి.సత్యనారాయణ రాజు
ఎ.రామ మోహన్

శాసనసభ సభ్యులు

వి.వి.శివరామరాజు
వై.సాంబశివరావు
జి.రవికుమార్
డి.జనార్ధనరావు
పి.రామారావు
డి.ఎస్.బి.వి.స్వామి
ఎం.అశోక్ రెడ్డి
ఆర్.ప్రతాప్ కుమార్ రెడ్డి
పి.శ్రీనివాసులు రెడ్డి
పి.అనిల్ కుమార్
కె.శ్రీధర్ రెడ్డి
సిహెచ్.ప్రభాకర్
జి.వీరాంజనేయులు
ఎం.వెంకటేశ్వరరావు
బి.కోట రామారావు
వి.వంశీమోహన్
జె.వెంకట్ రెడ్డి
జి.రామమోహన్
కె.బాబురావు
కామినేని శ్రీనివాస్
బి.కె.పార్థసారధి
పి.డేవిడ్ రాజు
పి.రామచంద్రారెడ్డి
నారాయణ స్వామి
జి.శంకర్
పి.రవీంద్రనాథ్ రెడ్డి
జి.వి.ఆంజనేయులు
కె.గోవర్ధన్ రెడ్డి
ఎం.గౌతమ్ రెడ్డి
కె.రామకృష్ణ
బి.వెంకట రామారావు
కె.వి.రమణమూర్తి
బి.రమణమూర్తి
ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ
పి.అనంతలక్ష్మి
ఎం.సుగుణమ్మ
డి.ఎ.సత్యప్రభ
వి.వెంకటేశ్వరరావు
డి.సుబ్బరాజు
సిహెచ్.రామచంద్రరెడ్డి
దేశాయ్ తిప్పారెడ్డి
సిహెచ్.భాస్కర్ రెడ్డి
ఎం.సునీల్ కుమార్
అంజాద్ బాషా ఎస్.బి.
జి.శ్రీకాంత్ రెడ్డి
ఆర్.శివప్రసాద్ రెడ్డి
వై.విశ్వేశ్వరరెడ్డి
వి.ప్రభాకర్ చౌదరి
వి.హెచ్.చౌదరి
ఎం.తిప్పేస్వామి
ఎన్.బాలకృష్ణ
జి.సూర్యనారాయణ
అత్తర్ చాంద్‌బాషా
కె.శ్రీ వెంకటేశ్వరరావు
యు.కల్పన
బి.గోపాలకృష్ణ రెడ్డి
కె.సంజీవయ్య

భారత ప్రభుత్వం
రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ

150 YEARS OF CELEBRATING THE MAHATMA

BHARATMALA ROAD TO PROSPERITY

భారత జాతీయ రహదారుల సంస్థ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ

http://www.mygov.in
/MoRTHIndia/ /NHAISocialmedia
website://morth.nic.in/ website://nhai.gov.in/
/MoRTHIndia/ /NHAISocialmedia/

దోపిడీదారులకు భాజపా వత్తాసు

- మాల్యా, నీరవ్‌లు నీతిమంతులా?
- రాఫెల్ డీల్‌లో రూ.43 వేల కోట్లు దోచిందెవరు?
- మోడీ వ్యాఖ్యలపై విరుచుకుపడిన మంత్రి యనమల



అమరావతి, ఆంధ్రప్రభ : తమ పార్టీ బీజేపీ తప్ప మిగతా పార్టీలన్నీ దోపిడీ పార్టీలంటూ ప్రధాని నరేంద్రమోడీ చేసిన వ్యాఖ్యలపై రాష్ట్ర ఆర్థికశాఖామంత్రి యనమల రామకృష్ణుడు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కోల్‌కత్తాలో 22 పార్టీలకు చెందిన అగ్ర నేతలంతా కలిసి కట్టుగా ఒకే వేదికపైకి రావడాన్ని జీర్ణించుకోలేని ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలు గురివింద పూస సామెతలా ఉన్నాయని మండిపడ్డారు. ఆదివారం సాయంత్రం మంత్రి యనమల కార్యాలయం నుండి విడుదల చేసిన ఒకప్రకటనలో కేంద్ర ప్రభుత్వ తీరుపై విమర్శలు గుప్పించారు. శనివారం కోల్ కత్తాలో యునైటెడ్ ఇండియా ర్యాలీకి ప్రజలు బ్రహ్మరథం పట్టిన విషయం బీజేపీ నేతల గుండెల్లో గుబులు పుట్టిస్తోందనే విషయం ప్రధాని నరేంద్రమోడీ 'సిల్వసా'లో చేసిన వ్యాఖ్య ల్లో స్పష్టం అవుతోందన్నారు. దోడిపీదా రులంతా ఒక్కట య్యారని మోడీ వ్యాఖ్యానించడం సిగ్గుచేటన్నారు. రాఫెల్ కంటే పెద్ద దోపిడీ ఈ దేశంలో మరొకటి లేదని యనమల పునరుద్ఘాటించారు. రూ.43వేల కోట్ల దోపిడీ మోడీ ఘనత కాదా? వేల కోట్లు బ్యాంకులకు ఎగ్గొట్టిన మహానుభావుల వెనుక ఉన్నది ఎవరు? నీరవ్ మోడీ, చోక్సీ, సండేసరా వేల కోట్లు ఎలా ఎగ్గొట్టారు? మోసగాళ్లు దేశం వదిలి పారిపో తుంటే వారికి వదిలేసిన మహానేతలు ఎవరు? అరుణ్‌జైట్లీకి చెప్పే వెళ్లానని మాల్యా పేర్కొనడం వాస్తవం కాదా? దోపిడీ దారుల గురించి మోడీ మాట్లాడటం హాస్యాస్పదంగా వుంద న్నారు. తోడుదొంగలంతా బీజేపీలోనే ఉన్నారని యనమల ఘాటుగా విమర్శించారు. బీజేపీ ప్రభుత్వ విధానాలకు, అమలు చేస్తున్న పథకాలపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొని ఉన్న కారణంగానే పెద్దసంఖ్యలో ప్రజలు ర్యాలీకి హాజరయ్యాని అన్నారు. రాబోయే ఎన్నికల్లో దేశంలో ప్రజాస్వామ్యానికి, మోడీ నియంతృత్వానికి పోటీ అని, ఏది కావాలో ప్రజలు నిర్ణయిస్తారని యనమల వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నీతివంతమైన పాలనకు, జగన్ అవినీతి కుంభకోణాలకు మధ్య పోటీయే అని ఆయన పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో అంతిమ విజయం ధర్మానిదే అని యనమల వ్యాఖ్యానించారు.

పోటీ చేయాలా... వద్దా?

- మండలి, పట్టభద్రుల ఎంపికలపై తెదేపా తర్జనభర్జనలు
- సార్వత్రిక ఎన్నికలకు అవరోధమవుతాయని భావన
- మూడు స్థానాలు, వంద నియోజకవర్గాలపై ప్రభావం

అమరావతి, ఆంధ్రప్రభ : రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న సమయంలోనే మండలి ఎన్నికలు రావడంతో ప్రధాన రాజకీయ పక్షాలు పోటీపై లాభనష్టాలను బేరీజు వేసుకుంటు న్నాయి. మార్చి నెలాఖరుకు శాసన సభ్యుల నామినేటెడ్ స్థానాల తోపాటు పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజక వర్గాల ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీకాను న్నాయి. శాసనసభ్యుల నుండి నాలుగు స్థానాలు, పట్టభ్రదులు రెండు, ఉపాధ్యా యుల నియోజకవర్గం నుండి ఒక స్థానం వంతున భర్తీ చేయాల్సి ఉంది. శాసనసభలో బలాబలాలను బట్టి నాలుగు స్థానాల్లో మూడు టీడీపీ, ఒకటి వైకాపా దక్కే అవకాశం ఉంది. ఇంతవరకూ సజావుగానే ఉన్నా పట్టభద్రుల నియోజకవర్గాల సీట్ల పోటీపై ఆసక్తి నెలకొంది. ఈమూడు స్థానాలు ఏడు జిల్లాల్లో వంద నియోజకవర్గాలపై ప్రభావం చూపనున్నాయి. దీంతో ఈ ఎన్నికల్లో పోటీ చేయాలా లేదా అన్న మీమాంసలో అధికార టీడీపీ పడింది. ఈ నియోజవకర్గాల్లో అభ్యర్థులను నిలబెట్టడంపై తెలుగుదేశం పార్టీ తర్జన భర్జన పడుతోంది.

ఉత్తరాంధ్రలోని విశాఖ, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో ఉపాధ్యాయ నియోజకవర్గం నుండి శ్రీనివాసులనాయుడు ప్రాతినిథ్యం వహిస్తున్నారు. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల ప ట్టభధ్రుల నియోజవకర్గం నుండి విజయకుమార్ వర్మ, కృష్ణా, గుంటూరు నియోజకవర్గాల పట్టభధ్రుల నుండి బొడ్డు నాగేశ్వరరావు ప్రాతినిథ్యం వహిస్తున్నారు. అయితే, ఈ మూడు స్థానాల్లో విజయకుమార్ వర్మ కాంగ్రెస్ నుండి ఎన్నికై టీడీపీలో చేరారు. మిగిలిన ఇద్దరూ వామపక్షాల అనుబంధ సంఘాల నుండి ప్రాతినిథ్యం వహిస్తు న్నారు. వాస్తవానికి తెలుగుదేశం పార్టీకి ఎలాంటి ప్రాతినిథ్యం లేదు.సార్వత్రిక ఎన్నికల తరుణంలో వచ్చిన ఈ మండలి ఎన్నికల్లో పోటీ చేయాలా లేదా అనే అంశంపై అధికార టీడీపీ సందిగ్ధంలో పడింది. ఈ మూడు స్థానాల వలన టీడీపీకి కొత్తగా వచ్చే లాభం ఏమీ లేదని, ఎమ్మెల్సీ ఎన్నికలపై దృష్టి కేంద్రీకరిస్తే శాసనసభ, లోక్‌సభ ఎన్నికలకు అవరోధం కలిగే అవకాశముందని భావిస్తున్నారు. అభ్యర్థులను గెలిపించాలంటే వంద నియోజకవర్గాలపై దృష్టి కేంద్రీకరించాల్సి ఉంది. ప్రస్తుతం అంత సమయం కేటాయించడం సీఎం చంద్రబాబుకు సాధ్యమయ్యేలా కనిపించడం లేదు. నామమాత్రంగా పార్టీ తరపున పోటీపెట్టి ఎన్నికల గెలుపోటముల బాధ్యత అభ్యర్థులకు వదిలివేస్తే ఫలితాల్లో ఏమాత్రంతేడా వచ్చినా అందుకు టీడీపీ భారీగా మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని భావిస్తున్నారు. సార్వత్రిక ఎన్నికలకు ముందు ఈ విధమైన ప్రయోగం చేయడం దుస్సాహసమే అవుతుందని టీడీపీ వర్గాలు భావిస్తున్నాయి.అంతేకాకుండా అన్ని జిల్లాల్లో ఆశావహులు ఎక్కువగా ఉన్నందున టిక్కెట్టు రానివారు కూడా అసంతృప్తికి గురయ్యే అవకాశం ఉంది. ఆ అసంతృప్తి సార్వత్రిక ఎన్నికలపై ప్రతిబింబించే అవకాశం ఉందని భావిస్తున్నారు. వీటన్నింటి నేపథ్యంలో ఈ మూడు స్థానాలకు పోటీ చేయకుండా ఉంటేనే గౌరవ ప్రదంగా ఉంటుందని టీడీపీలోని మెజార్టీ వర్గాలు భావిస్తున్నాయి. అయితే, అధికారంలో ఉండి పోటీచేయకపోతే ఆత్మహత్యా సదృశ్యమవుతుందని పార్టీలోని మరోవర్గం వాదిస్తోంది.

ఇదిలా ఉండగా కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభధ్రుల నియోజకవర్గ అభ్యర్థులుగా పలువురిపేర్లు ఇప్పటికే బయటకు వచ్చాయి. పదవీ విరమణ చేస్తున్న బొడ్డు నాగేశ్వరరావు మద్దతుతో వామపక్ష అనుబంధ సంఘాల తరపున మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు ఇప్పటికే తన ప్రచారాన్ని ప్రారంభించారు. వివాద రహితుడుగా ఉన్న కేఎస్ లక్ష్మణరావుకు మద్దతు తెలిపితే తమకు ప్రయోజనంగా ఉంటుందని టీడీపీలోని కొన్ని వర్గాలు భావిస్తున్నాయి. అదేవిధంగా ఈసారి ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టు ఫోరం (ఏపీజేఎఫ్) కూడా రంగంలోకి దిగిడంతోపాటు అధికారికంగా అభ్యర్థిని ప్రకటించారు. కృష్ణా, గుంటూరు జిల్లాల ప ట్టభధ్రుల అభ్యర్థులుగా సీనియర్ పాత్రికేయుడు శాఖమూరి శ్రీనివాస ప్రసాద్ అభ్యర్థిత్వాన్ని ఏపీజేఎఫ్ అధికారికంగా ప్రకటించింది. అలాగే చైతన్య విద్యాసంస్థల పక్షాన డాక్టర్ నూతలపాటి అంజయ్య కూడా ప్రచారాన్ని ప్రారంభించారు. అయితే, తమకు తెలుగుదేశం పార్టీ మద్దతు లభిస్తుందని అంజయ్య ఆశాభావంతో ఉన్నారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా గతంలో పోటీచేసిన కొల్లి నాగేశ్వరరావు సైతం ఈ దఫా బరిలో నిలిచారు. వీరితోపాటు ఆంధ్రప్రదేశ్ సైకాలజిస్టు ఫెడరేషన్ అధ్యక్షులు ప్రత్యూష సుబ్బారావుతోపాటు మరికొందరు ఆశావహులు మండలి ఎన్నికల రంగంలో ఉన్నారు.

విద్యార్థులకు జగన్ క్షమాపణ చెప్పాలి

- రాష్ట్ర యువజన, క్రీడల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర



అమరావతి, ఆంధ్రప్రభ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన సమయంలో జాతీయ, రాష్ట్రీయ విద్యాసంస్థల విభజనకు పదే పదే అడ్డుపడిన కేసీఆర్‌తో చేతులు కలిపినందుకు ప్రతపక్ష నేత వైఎస్ జగన్ రాష్ట్ర విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని రాష్ట్ర యువజన, క్రీడల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఆదివారం 13 ప్రశ్నలతో కూడిన ఒక బహిరంగ లేఖను వైఎస్ జగన్‌కు రాశారు. ఆంధ్ర రాష్ట్ర యువత పట్ల, విద్యార్థుల పట్ల ద్వేషభావంతో వ్యవహరిస్తూ స్వార్థ రాజకీయాలు చేసే కేసీఆర్‌తో, హోదాను, విభజన హామీలను అమలు చేయకుండా ఆంధ్రుల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తున్న నరేంద్ర మోడీతోను జతకట్టి జగన్ ఆంధ్ర ద్రోహిగా చరిత్రలో నిలిచిపోయారన్నారు. కేసీఆర్ అడ్డుపడినా, మోడీ సహకరించకపోయినా మొక్కవోని ధైర్యంతో అభివృద్ధి, సంక్షేమాలే లక్ష్యాలుగా నిరంతరం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు విద్యారంగానికి, విద్యార్థుల సంక్షేమానికి కేటాయించిన ఫలితంగా నేడు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్ర విద్యార్థులు గణనీయంగా రాణిస్తున్నారని తెలిపారు. దీనితో చంద్రబాబుపై, టీడీపీ ప్రభుత్వంపై పెరుగుతున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక అధికారకాంక్షతో ఇద్దరు మోడీలతో జతకట్టి జగన్ చేస్తున్న రాజకీయ కుట్రలను గమనిస్తున్న ప్రజలు రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

కాసుల కోసమే
కేసీఆర్‌తో దోస్తీ

- రాయలసీమ ద్రోహిగా మారిన జగన్
- నెలాఖరులో వైకుంఠపురం టెండర్ల ప్రక్రియ పూర్తి
- మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు



అమరావతి, ఆంధ్రప్రభ : జగన్ కాసులకు కక్కుర్తిపడి, తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌తో దోస్తీ కట్టి, రాయలసీమ ద్రోహిగా మిగిలిపోయారని రాష్ట్ర జలవనరులశాఖా మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు విమర్శించారు. ఆదివారం ఇక్కడ జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన బీజేపీ, వైకాపాపై మండిపడ్డారు. మోడీ, జగన్, కేసీఆర్‌ల ఫెడేల్ ఫ్రంట్‌లో జగన్ ఎందుకు భాగస్వామ్యం అయ్యారో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నేతృత్వంలో కోల్‌కతాలో నిర్వహించిన ర్యాలీ విజయవంతమైందని మంత్రి అన్నారు. ఈ సందర్భంగా బీజేపీ వ్యతిరేకపక్షాలన్నీ ఒకే వేదికపైకి వచ్చి,కార్యక్రమాన్ని దిగ్విజయం చేశాయన్నారు. అతి త్వరలో అమరావతిలో ప్రజాఫ్రంట్ భారీ ర్యాలీ ఉంటుందన్నారు. కోల్‌కతా ర్యాలీకి సీఎం కేసీఆర్ ఎందుకు వెళ్లలేదో జగన్ చెప్పాలన్నారు. దేశాన్ని పరిరక్షించే ఫ్రంట్ ఒక వైపు ఉంటే మోడీ, కేసీఆర్, జగన్ ఫెడేల్ ఫ్రంట్ మరోవైపు ఉందన్నారు. కేసీఆర్‌తో చేతులు కలిపి ఏపీ రైతులకు జగన్ అన్యాయం చేస్తున్నారన్నారు. తెలంగాణలోని పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు, దిండి ప్రాజెక్టుల వల్ల రాష్ట్రంలోని 35 లక్షల ఎకరాలకు నష్టం వాటిల్లే ప్రమాదం ఏర్పడిందని, తెలంగాణ ప్రభుత్వం ఇలా అడ్డగోలుగా ప్రాజెక్టులు నిర్మిస్తుంటే జగన్ ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. కేసీఆర్ ఇచ్చే కాంట్రాక్టులు, డబ్బులు కోసం కక్కుర్తిపడి రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టి,కేసీఆర్‌కు ప్రేమలేఖలు రాస్తున్నారని ఎద్దేవా చేశారు. గాలేరు -నగరి పూర్తి చేసి కడప జిల్లాకు నీళ్లు ఇచ్చి,1000 కోట్ల రూపాయల పంటను కాపాడమన్నారు. రాబోయే 24 గంటల్లో చిత్తూరు జిల్లాకు కూడా నీళ్ళ తీసుకెళుతున్నామని చెప్పారు. దీని వల్ల ఆ ప్రాంత ప్రజల దశాబ్దాల కల నెరవేరుతుందన్నారు.

గ్లోబల్ ప్లాటినమ్ అవార్డు

ఎనర్జీ ఎన్విరాన్‌మెంట్ ఫౌండేషన్ ఇండియా స్కిల్ డెవలప్‌మెంట్ కేటగిరి కింద జలవనరుల శాఖకు 2019కి గ్లోబల్ ప్లాటీనమ్ అవార్డును కేంద్రం ప్రకటించిందని మంత్రి ఉమా పేర్కొన్నారు. ఫిబ్రవరి 17న ఢిల్లీలో జరిగే గ్లోబల్ పెట్రో కోల్ అంతర్జాతీయ సదస్సులో ఈ అవార్డును తీసుకోవడానికి రావాల్సిందిగా ఆహ్వానం అందిందన్నారు. దేశ స్థాయిలో రైతులను ప్రాజెక్టుల్లో భాగస్వామ్యం చేసినందుకు ఈ అవార్డు ఏపీకి దక్కిందన్నారు.

పోలవరం... 64.34 శాతం పూర్తి

పోలవరం ప్రాజెక్టు పనులు 64.34 శాతం పూర్తి అయ్యాయని మంత్రి దేవినేని చెప్పారు. హెడ్ వర్క్స్ 54.38 శాతం, మెయిన్ డ్యామ్ పనులు 58.3 శాతం, మట్టి తవ్వకం పనులు 84.9 శాతం, కాంక్రీట్ పనులు 61.6 శాతం, రేడియల్ గేట్ల పనులు 62.6 శాతం, జెట్ గ్రోటింగ్ పనులు 100 శాతం జరిగాయన్నారు. డయాఫ్రమ్ వాల్ నిర్మాణం 100 శాతం జరిగిందన్నారు. అప్పర్ కాఫర్ డ్యామ్ పనులు 15.8 శాతం, రైట్ మెయిన్ కెనాల్ పనులు 90 శాతం, లెఫ్ట్ మెయిన్ కెనాల్ పనులు 62.3 శాతం పూర్తి అయ్యాయని తెలిపారు. పట్టిసీమ లిఫ్ట్ ద్వారా 264 టిఎంసీలు కృష్ణా డెల్టాకు తీసుకురాగలిగామన్నారు. పోలవరం ప్రాజెక్టును ఇప్పటి వరకు 5 లక్షల మంది సందర్శించారని మంత్రి ఉమా పేర్కొన్నారు.

తుదిదశలో వైకుంఠపురం బ్రిడ్జ్ టెండర్లు

నెలాఖరు లోపు వైకుంఠ పురం బ్యారేజీ, చోడవరం ప్రాజెక్టు, వంశధార -బహుదార్ నదుల పనులకు సంబంధించి టెండర్లు పూర్తి చేసే కార్యక్రమంలో ఉన్నామని మంత్రి ఉమా వెల్లడించారు. గోదావరి - పెన్నా ఫేజ్ వన్ పనుల కు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రం లో మైనస్ 32.5 శాతం వర్షం తక్కువగా పడినా అన్ని ప్రాంతాలకు నీటిని ఇచ్చి పంటను కాపాడామన్నారు.

వంగవీటి రాధా వస్తే స్వాగతిస్తాం

- ప్రభుత్వ విప్ బుద్ధా వెంకన్న



అమరావతి, ఆంధ్రప్రభ : మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణ తెలుగుదేశం పార్టీలో చేరితే స్వాగతిస్తామని ప్రభుత్వ విప్, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి బుద్ధా వెంకన్న తెలిపారు. ఆదివారం ఆయన విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ రాధాకృష్ణ టిడిపిలో చేరుతారన్న ప్రచారం ఇప్పటి వరకు తమ దృష్టికి రాలేదన్నారు. సీఎం చంద్రబాబు ఎవరిని పార్టీలోకి తీసుకున్నా కలిసి పనిచేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. రాధాకృష్ణ టిడిపీలో చేరితే పార్టీ మరింత బలపడుతుందన్నారు. విజయవాడ సెంట్రల్ సీటుపై వైసీపీ అధినేత జగన్ నుంచి స్పష్టమైన హామీ రాకపోవడంతో వంగవీటి రాధాకృష్ణ ఆపార్టీకి రాజీనామా చేశారు. అనుచరులతో చర్చించి రెండు రోజుల తర్వాత భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని ఆయన స్పష్టంచేశారు.

సానుకూలం కాకుంటే
23న కార్యాచరణ

- ఆర్టీసీ కార్మిక సంఘాల జేఏసీ నిర్ణయం



అమరావతి, ఆంధ్రప్రభ: ఆర్టీసీ కార్మికుల వేతన సవరణకు సంబంధించి ఈనెల 22న యాజమాన్యంతో జరిగే చర్చల్లో సానుకూల వైఖరి రాకుంటే 23న భవిష్యత్ కార్యాచరణ ప్రకటించాలని ఆదివారం ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట అధ్యక్షులు వై.వి.రావు అధ్యక్షతన జరిగిన ఆర్టీసీ కార్మిక సంఘాల జేఏసీ నేతలు నిర్ణయించారు. 50 శాతం ఫిట్‌మెంట్‌తో వేతన సవరణకు యాజమాన్యం అంగీకరించాలని లేకుంటే సమ్మె అనివార్యమవుతుందని జేఏసీ నాయకులు స్పష్టంచేశారు. ఇప్పటికే 21 నెలలు ఆలస్యమైందని ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,జేఏసీ కన్వీనర్ పలిశెట్టి దామోదరరావు తెలిపారు. ఆర్టీసీ నష్టాలకు కార్మికులు కారణం కాదని, 2014 పరిస్థితులను 2018తో పోల్చితే ఉద్యోగుల కృషి ఫలితంగా సంస్థకు రూ.2000 కోట్ల ఆదాయం పెరిగిందన్నారు. ఇంత చేస్తున్నా మిగతా ప్రభుత్వ ఉద్యోగుల కంటే తక్కువ వేతనాలతో పని చేస్తున్నామన్నారు. నష్టాలను ప్రభుత్వమే భరించి , సంస్థకు ప్రస్తుతం బడ్జెట్‌లో రూ. 3,720 కోట్లు కేటాయించాలని కోరారు. 2015 నుంచి ఇప్పటివరకు చార్జీలు పెంచలేదని, కానీ డీజిల్ రేట్లు, స్పేర్ పార్ట్స్ ధరలు 50 శాతం పెరిగాయన్నారు. ప ల్లెవెలుగు బస్సుల ద్వారా ఏడాదికి రూ. 800 కోట్ల నష్టాలు వస్తున్నాయన్నారు.వాహన పన్ను రూ.300 కోట్ల వరకు ఉంటుందని ,అప్పులకు రోజుకు రూ. 2 కోట్లు వడ్డీలు కట్టాల్సి వస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జేఏసీ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

జేఏసీ కన్వీనర్‌గా పలిశెట్టి దామోదరరావు

కన్వీనర్‌గా పలిశెట్టి దామోదరరావు (ఇయు), కో - కన్వీనర్లుగా సి.హెచ్. సుందరయ్య (ఎస్‌డబ్ల్యు ఎఫ్), వి.వరహాలనాయుడు (కార్మిక పరిషత్) ఎన్నికయ్యారు. మిగతా వారు సభ్యులుగా కొనసాగుతారు. ఈ సమావేశంలో ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్,స్టాఫ్అండ్ వర్కర్స్ యూనియన్, కార్మిక పరిషత్, వైయస్ఆర్ మజ్దూర్ యూనియన్, యునైటెడ్ వర్కర్స్ యూనియన్, ఆఫీస్ వెల్ఫేర్ అసోసియేషన్(ఓస్వా), వర్కర్స్ యూనియన్,కార్మిక సంఘ్, బహుజన వర్కర్స్ యూనియన్ నేతలు జేఏసీలో భాగస్వాములయ్యారు.

విద్యుత్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తాం

- డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రులు కళా, గంటా

విశాఖపట్నం, ప్రభన్యూస్ బ్యూరో : ఆంధ్రప్రదేశ్‌లో బీసీ విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర మంత్రులు కిమిడి కళావెంకటరావు, మానవ వనరుల అభివృద్ధి శాఖామంత్రి గంటా శ్రీనివాసరావులు అన్నారు. ఆదివారం ఆంధ్రా యూనివర్సిటీ డాక్టర్ సిఆర్ రెడ్డి స్నాతకోత్సవం మందిరంలో బీసీ విద్యుత్ ఉద్యోగుల 2019 డైరీ, క్యాలెండర్‌ను మంత్రులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా చేయని అనేక కార్యక్రమాలు టీడీపీ ప్రభుత్వం పూర్తి చేసిందన్నారు. ఉద్యోగుల సహకారం వల్లే రాష్ట్రంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు పూర్తి చేయగలిగామన్నారు. ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు సమన్వయంతో పనిచేస్తే సాధించలేనిది ఏదీ ఉండదంటూ మంత్రులు పేర్కొన్నారు. అంతకు ముందు 13వ రాష్ట్ర మహాసభలకు అధ్యక్షత వహించిన రాష్ట్ర అధ్యక్షులు పోలాకి శ్రీనివాసరావు మాట్లాడుతూ పలు సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకువచ్చారు. 2004 ఆగస్టుకు ముందు చేరిన ఉద్యోగులందరికి పెన్షన్ సదుపాయం కల్పించాలని, కాంట్రాక్ట్ ఉద్యోగులను దశల వారీగా క్రమబద్ధీకరించాలని కోరారు. క్షేత్రస్థాయిలో అదనపు పోస్టులు మంజూరు చేయాలని, ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను భర్తీ చేయాలని బీసీ సంఘం కార్యాలయానికి నాలుగు ప్రాంతాల్లో స్థలం కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 13 జిల్లాల్లో విధులు నిర్వహిస్తున్న విద్యుత్ ఉద్యోగులు, ఏపీ ట్రాన్స్‌కో, ఏపీ జెన్‌కో, ఏపీ ఎస్‌పీడీసీఎల్, ఏపీఈపీడీసీఎల్‌కు చెందిన పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ప్రభుత్వ విప్‌లు కూన రవికుమార్, టి.వి.ఎస్.చంద్రశేఖర్, డైరెక్టర్లు జె.వి.రావు, వై.ఆడమ్ తదితరులు గౌరవ అతిథులుగా పాల్గొన్నారు. విద్యుత్ బీసీ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు యు.శ్రీనివాసులు, ఫైనాన్స్ సెక్రటరీ గుణవంతుడు, కోనేటి అప్పారావు, రామరాజు, డి.వి.రమణ, రాజేశ్వరరావు, రంగారావు తదితరులంతా పాల్గొన్నారు.



బీజేపీని ఓడించడమే లక్ష్యం

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

అమరావతి, ఆంధ్రప్రభ: రాబోయే ఎన్నికల్లో బీజేపీని ఓడించడమే తమ ముందున్న రాజకీయ కర్తవ్యమని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ (బీకేఎంయూ) జాతీయ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ పెరియస్వామి పిలుపునిచ్చారు. ఆదివారం విజయవాడలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పెరియస్వామి మాట్లాడుతూ గత ఎన్నికల్లో బీజేపీ ఇచ్చిన హామీల్లో ఏ ఒక్క దానిని నెరవేర్చలేదని, రైతులు, వ్యవసాయ కార్మికులు, గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదల సమస్యలను పట్టించుకోలేదని, కేవలం కార్పొరేట్లకు, బడా పారిశ్రామికవేత్తలకు ఊడిగం చేస్తూ కార్మికులకు మోడీ ప్రభుత్వం తీరని అన్యాయం చేస్తోందని మండిపడ్డారు. వ్యవసాయ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఫిబ్రవరి 26వ తేదీన దేశవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, అన్ని రాష్ట్రాల్లోని కలెక్టరేట్లు, తాలూకా, మండల కార్యాలయాల వద్ద నిరసన ప్రదర్శనలు జరపనున్నట్లు వివరించారు. మోడీ ప్రభుత్వం వచ్చాక మొత్తం 73 శాతం దేశ సంపద ఒక శాతం మంది చేతుల్లోకి వెళ్లిపోయిందని, యూపీఏ-1 ప్రభుత్వం తీసుకొచ్చిన నరేగా పథకాన్ని ఎన్డీయే ప్ర భుత్వం నిధుల లేమి సాకుతో పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ నీరుగారుస్తోందని ఆగ్రహించారు. ఇదే సమయంలో బడా పారిశ్రామికవేత్తలకు మాత్రం బడ్జెట్‌లో నిధులను కేటాయించడమే కాకుండా పన్నుల్లో రాయితీలు కల్పిస్తోందని, దేశంలో రూ.2.41 లక్షల కోట్ల మొండి బకాయిలు వివిధ బ్యాంకులకు రావాల్సి ఉందని, ఇటీవల పార్లమెంటులో కేంద్రమంత్రి శివప్రసాద్ శుక్లా లిఖితపూర్వకంగా తెలిపిన విషయాన్ని గుర్తుచేశారు. కార్పొరేట్ వర్గాలకు వేలాది కోట్ల రుణాలను మాఫీ చేస్తున్న మోడీ ప్రభుత్వం రైతులు, వ్యవసాయ కార్మికులను పూర్తిగా విస్మరించిందని, దేశంలో 55 శాతం మంది గ్రామీణ నిరుపేదలు వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని తెలిపారు. వ్యవసాయ రంగం సంక్షోభంలో కూరుకుపోవడంతో వీరంతా ఆర్థికంగా, సామాజికంగా అణచివేతలకు గురవుతున్నారని, ఇదే సమయంలో ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని దేశంపై రుద్దేందుకు బీజేపీ యత్నిస్తోందన్నారు. ప్రశ్నించేవారిపై భౌతిక దాడులకు పాల్పడుతోందని, ముఖ్యంగా దళితులు, గిరిజనులు, మైనార్టీలపై దాడులు విపరీతంగా పెరిగాయని, కేంద్ర వ్యవస్థలను సైతం దెబ్బతీస్తూ లౌకికవాదానికి తూట్లు పొడుస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని సాగనంపడమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

31న భారత్ బంద్

- పిలుపునిచ్చిన మావోయిస్టులు

విశాఖపట్నం, ప్రభన్యూస్ : మావోయిస్టులు ఈనెల 31న భారత్ బంద్‌కు పిలుపు ఇచ్చారు. జనవరి 25వ తేదీ నుంచి 31వ తేదీ వరకూ వ్యతిరేక వారంగా పాటించి, 31వ తేదీన కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు భారత్ బంద్‌ను పాటిస్తుంది. ప్రజలందరూ దీనికి సహకరించాలని ఆశిస్తూ సంబంధిత లేఖను ఆదివారం కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (సీపీఐ) -ఆంధ్ర ఒడిస్సా బార్డర్ స్పెషల్ జోన్ కమిటీ అధికార ప్రతినిధి జగబంధు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం పాటిస్తున్న సమాధాన్‌కు వ్యతిరేకంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా జగబంధు లేఖలో వెల్లడించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న హిందూ ఫాసిస్టు బీజేపీ ప్రభుత్వం, వివిధ రాష్ట్రాల్లోని బీజేపీ ప్రభుత్వాలు సామ్యవాదుల దన్నుతో దేశంలోని మావోయిస్టుల విప్లవోద్యమాన్ని నిర్మూలించడమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. 2017 మేలో ప్రారంభించిన దీనికి సంబంధించిన సమాధాన్ దాడిలో భాగంగా పీడిత ప్రజా పోరాటాలపై నిర్వాసిత వ్యతిరేక ప్రజా పోరాటాలపై కాశ్మీర్, అసోం, నాగా, మణిపూర్ వంటి జాతి విముక్తి పోరాటలపైనా కొనసాగిస్తున్న నిర్బంధానికీ, రాజ్యహింసకూ వ్యతిరేకంగా ఈ నిర్ణయం చేసినట్లుగా లేఖలో జగబంధు పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న నిజమైన దేశభక్తులను, ప్రగతి కాములకులనూ లౌకికవాదులనూ, పీడిత ప్రజలనూ లక్ష్యంగా చేసుకుని సాగిస్తున్న దాడులకు వ్యతిరేకంగానే ఈ నిరశన వారం, భారత్ బంద్‌గా వెల్లడించారు. విలువల కోసం పోరాటం చేస్తున్న శక్తులను, ప్రజా సంఘాలలో పనిచేస్తున్న మేధావులనూ, ఉద్యోగులనూ మహిళలనూ వామ పక్ష ఉగ్రవాదులుగా అర్బన్ మావోయిస్టులుగా పేర్కొంటూ తప్పుడు నేరాలు మోపి అరెస్టులు చేసి జైళ్లలో నిర్బంధిస్తున్నారని వాపోయారు. సమాధాన్ దాడిలో భాగంగా గానే ఏవోబీ ఉద్యమ ప్రాంతంలోని ఆంధ్రలో తెలుగు దేశం పార్టీ, ఒడిసాలో నవీన్ పట్నాయక్ ప్రభుత్వాలు విప్లవోద్యమాలపై దాడిని తీవ్రతరం చేసారని విమర్శించారు. జనవరి 25 నుంచి 31 వరకూ నిరసశన వారాన్నీ, 31న పిలుపునిచ్చిన భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (సీపీఐ) -ఆంధ్ర ఒడిస్సా బార్డర్ స్పెషల్ జోన్ కమిటీ అధికార ప్రతినిధి జగబంధు పిలుపునిచ్చారు.

క్రీడాప్రభ

సింగపూర్ టైటిల్ విజేత అంకిత



న్యూఢిల్లీ: భారత టెన్నిస్ క్రీడాకారిణి అంకిత రైనా 2019 సీజన్‌లో తన తొలి సింగిల్స్ టైటిల్‌ను గెలుచుకుంది. ఓవరాల్‌గా అంకితకిది ఎనిమిదో టైటిల్. ఆదివారం జరిగిన సింగపూర్ ఈవెంట్ ఫైనల్లో డచ్ క్రీడాకారిణి వరల్డ్ నెంబర్ 122 అ.రంటగ్జా రస్‌ను 6-3, 6-2 తేడాతో ఓడించింది. గంటా 23 నిమిషాలపాటు సాగిన ఈ పోరులో అంకిత పోరాడి గెలిచింది. ఆస్ట్రేలియన్ ఓపెన్ క్వాలిఫయర్ పోటీల్లో పాల్గొంటూ అంకిత రెండో రౌండ్లో ఓటమిపాలైనప్పటికి.. అనంతరం 25,000 అమెరికన్ డాలర్ల ప్రైజ్‌మనీ ఉన్న ఐటీఎఫ్ సింగపూర్ ఈవెంట్లో పాల్గొంటూ నలుగురు సీడెడ్ క్రీడాకారిణులను ఓడించింది. రెండో రౌండ్లో నెదర్లాండ్స్‌కు చెందిన ఎనిమిదో సీడెడ్ క్రీడాకారిణి లెస్లీ కెర్కొవాను ఓడించింది. అనంతరం రెండో సీడెడ్ ఉజ్బెక్ క్రీడాకారిణి సబీనా షరిపోవాను, మూడో సీడెడ్ స్విట్జర్లాండ్‌కు చెందిన కాని పెరిన్‌ను పరాజయం పాలుచేసింది. ఈ టోర్నీ టైటిల్ గెలుపుతో అంకిత డబ్ల్యుటీఏ 50 పాయింట్లను గెలుపొంది సోమవారం విడుదలయ్యే తాజా ర్యాంకింగ్స్‌లో తన కెరియర్ బెస్ట్ 168వ స్థానాన్ని అందుకునే అవకాశాలున్నాయి. మ్యాచ్ అనంతరం అంకిత మాట్లాడుతూ.. నేను సర్వీసులను మెరుగుపర్చుకునేందుకు కృషి చేస్తున్నాను. ఇప్పుడు ఫలితం కన్పిస్తోంది. నా షాట్లలో మరింత శక్తివంతంగా ఉన్నట్లు నాకు అనిపిస్తోంది. ఈ ఏడాది ప్రారంభంలో గ్రాండ్‌స్లామ్ ఆస్ట్రేలియా ఓపెన్లో ఆడటం నాకు కలసివచ్చింది. ఈ ఆటతో నాలో మరింత ఆత్మవిశ్వాసం పెరిగిందని తెలిపింది. ఒకప్పుడు ఆస్ట్రేలియన్ ఓపెన్‌కు అర్హత సాధించలేదన్న బాధ నన్ను నిరాశ పర్చింది. కాని సింగపూర్ టైటిల్‌ను గెలుపొందడం నాకు సంతోషాన్నిచ్చిందని అంకిత పేర్కొంది. 25వేల డాలర్ల విలువైన టైటిళ్లలో అంకితకు ఇది నాలుగో టైటిల్. మిగతా నాలుగు టైటిల్స్ 10వేల డాలర్ల విలువైనవి. ఆసియా క్రీడల్లో అంకిత కాంస్యాన్ని సాధించింది. ఫిబ్రవరి రెండో వారంలో ప్రారంభమయ్యే ఫెడరేషన్ కప్‌లో పాల్గొనడానికి ముందు అంకిత మరో రెండు టోర్నీల్లో పాల్గొనాల్సి ఉంది.

అత్యుత్తమ వన్డే బ్యాట్స్‌మన్ కోహ్లీ

ఆసీస్ మాజీ కెప్టెన్ క్లార్క్





న్యూఢిల్లీ: భారత టెన్నిస్ క్రీడాకారిణి అంకిత రైనా 2019 సీజన్‌లో తన తొలి సింగిల్స్ టైటిల్‌ను గెలుచుకుంది. ఓవరాల్‌గా అంకితకిది ఎనిమిదో టైటిల్. ఆదివారం జరిగిన సింగపూర్ ఈవెంట్ ఫైనల్లో డచ్ క్రీడాకారిణి వరల్డ్ నెంబర్ 122 అ.రంటగ్జా రస్‌ను 6-3, 6-2 తేడాతో ఓడించింది. గంటా 23 నిమిషాలపాటు సాగిన ఈ పోరులో అంకిత పోరాడి గెలిచింది. ఆస్ట్రేలియన్ ఓపెన్ క్వాలిఫయర్ పోటీల్లో పాల్గొంటూ అంకిత రెండో రౌండ్లో ఓటమిపాలైనప్పటికి.. అనంతరం 25,000 అమెరికన్ డాలర్ల ప్రైజ్‌మనీ ఉన్న ఐటీఎఫ్ సింగపూర్ ఈవెంట్లో పాల్గొంటూ నలుగురు సీడెడ్ క్రీడాకారిణులను ఓడించింది. రెండో రౌండ్లో నెదర్లాండ్స్‌కు చెందిన ఎనిమిదో సీడెడ్ క్రీడాకారిణి లెస్లీ కెర్కొవాను ఓడించింది. అనంతరం రెండో సీడెడ్ ఉజ్బెక్ క్రీడాకారిణి సబీనా షరిపోవాను, మూడో సీడెడ్ స్విట్జర్లాండ్‌కు చెందిన కాని పెరిన్‌ను పరాజయం పాలుచేసింది. ఈ టోర్నీ టైటిల్ గెలుపుతో అంకిత డబ్ల్యుటీఏ 50 పాయింట్లను గెలుపొంది సోమవారం విడుదలయ్యే తాజా ర్యాంకింగ్స్‌లో తన కెరియర్ బెస్ట్ 168వ స్థానాన్ని అందుకునే అవకాశాలున్నాయి. మ్యాచ్ అనంతరం అంకిత మాట్లాడుతూ.. నేను సర్వీసులను మెరుగుపర్చుకునేందుకు కృషి చేస్తున్నాను. ఇప్పుడు ఫలితం కన్పిస్తోంది. నా షాట్లలో మరింత శక్తివంతంగా ఉన్నట్లు నాకు అనిపిస్తోంది. ఈ ఏడాది ప్రారంభంలో గ్రాండ్‌స్లామ్ ఆస్ట్రేలియా ఓపెన్లో ఆడటం నాకు కలసివచ్చింది. ఈ ఆటతో నాలో మరింత ఆత్మవిశ్వాసం పెరిగిందని తెలిపింది. ఒకప్పుడు ఆస్ట్రేలియన్ ఓపెన్‌కు అర్హత సాధించలేదన్న బాధ నన్ను నిరాశ పర్చింది. కాని సింగపూర్ టైటిల్‌ను గెలుపొందడం నాకు సంతోషాన్నిచ్చిందని అంకిత పేర్కొంది. 25వేల డాలర్ల విలువైన టైటిళ్లలో అంకితకు ఇది నాలుగో టైటిల్. మిగతా 4 టైటిల్స్ 10వేల డాలర్ల విలువైనవి. ఆసియా క్రీడల్లో అంకిత కాంస్యాన్ని సాధించింది. ఫిబ్రవరి రెండో వారంలో ప్రారంభమయ్యే ఫెడరేషన్ కప్‌లో పాల్గొనడానికి ముందు అంకిత మరో రెండు టోర్నీల్లో పాల్గొనాల్సి ఉంది.

ప్రపంచంలో మేటి ఫినిషర్ ధోనీ





న్యూఢిల్లీ: భారత జట్టు మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ ఇప్పటికి వన్డేల్లో ప్రపంచంలోనే బెస్ట్ ఫినిషర్ అని ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ ఇయాన్ చాపెల్ అన్నాడు. వయసు పైబడుతున్నప్పటికి ఆటలో కొనసాగుతూ.. తనదైనా శైలితో రాణిస్తున్నాడని చాపెల్ ప్రశంసించాడు. ఆదివారం చాపెల్ ఈఎస్‌పీఎన్ ఇన్ఫోకిచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. పరిమిత ఓవర్ల క్రికెట్లో ముఖ్యంగా వన్డేల్లో ఫినిషింగ్ చేయడంలో ధోనీకి ఎవరూ సాటిరారన్నాడు. ఉత్కంఠగా సాగుతున్న చివరి దశలో శక్తివంతమైన షాట్లు కొట్టి జట్టుకు విజయాన్ని అందించాడని పేర్కొన్నాడు. ఎల్లప్పుడూ ప్రశాంతంగా ఉంటూ.. మెదడులో వ్యూహాలను పన్నుతుంటాడని ప్రశంసించాడు. ఆస్ట్రేలియాలో వన్డే సిరీస్ గెలవడంలో ధోనీ బ్యాటింగే కీలకంగా ఉందని చాపెల్ చెప్పాడు. గతంలో ఆస్ట్రేలియా బ్యాట్స్‌మన్ మైకేల్ బెవాన్ మ్యాచ్ ఫినిషర్‌గా పేరుగాంచాడని.. అయితే ధోనీ అతన్ని ఎప్పుడో అధిగమించాడన్నాడు. బెవాన్ మ్యాచులను ఫోర్లతో ముగిస్తే.. ధోనీ సిక్సర్లతో ముగించాడన్నాడు. వికెట్ల మధ్య పరుగెత్తడంలో ధోనీ చురుకుగా ఉండటం... ఆట పట్ల అతనికున్న శ్రద్ధను తెలుపుతుందని చెప్పాడు. కోహ్లీ వన్డే బ్యాటింగ్‌ను చూస్తే వివియన్ రిచర్డ్స్ గుర్తుకొస్తాడన్నాడు. అయితే అతను ఇప్పటికే రిచర్డ్స్, టెండూల్కర్, డివి లీర్స్ అధిగమించాడని అతని కెరియర్ ముగింపులో సర్ డొనాల్డ్ బ్రాడ్‌మన్ స్థాయికి చేరుతాడని ఆశిస్తున్నట్లు చాపెల్ పేర్కొన్నాడు.

ఆస్ట్రేలియన్ ఓపెన్

ఖంగుతిన్న స్టార్స్

ఫెదరర్‌పై గ్రీక్ యువ సంచలనం స్టెఫానోస్ విజయం

- క్వార్టర్ ఫైనల్లో నాదల్, మహిళల సింగిల్స్‌లో షరపోవా, కెర్బర్ ఓటమి



షరపోవా



కెర్బర్



నాదల్

మెల్‌బోర్న్: ఆస్ట్రేలియన్ ఓపెన్లో ఆదివారం సంచలనాలు నమోదయ్యాయి. పురుషుల ప్రీ క్వార్టర్స్‌లో డిఫెండింగ్ చాంపియన్ వరల్డ్ నెంబర్ 3 ఆటగాడు రోజర్ ఫెదరర్ అనూహ్యంగా ఓటమి చెంది పోటీలనుంచి వైదొలగగా రఫెల్ నాదల్ క్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించాడు. మహిళల సింగిల్స్‌లో వరల్డ్ నెంబర్ 2 టెన్నిస్ క్రీడాకారిణి అంజెలిక్ కెర్బర్, రష్యన్ స్టార్ మారియా షరపోవాలు పరాజయం పాలై ఇంటిదారి పట్టారు. పురుషుల సింగిల్స్ ప్రీ క్వార్టర్స్ పోరులో ఫెదరర్ ఆస్ట్రేలియా ఓపెన్‌కు తొలిసారిగా అర్హత సాధించిన గ్రీక్ యువ సంచలనం స్టెఫానోస్ టిసిట్సిపాస్ చేతిలో ఓడాడు. ఇరువురు మధ్య పోరు హోరాహోరీగా సాగింది. నాలుగు సెట్లు టై బ్రేకర్ వరకు సాగి ముగిశాయి. తొలిసెట్‌ను 7(11)-6(13)తో గెలుచుకున్న ఫెదరర్ రెండో సెట్లో 7(7)-6(3)తో ఓటమి చెందాడు. మూడో సెట్లో 7-5తో నాలుగో సెట్లో 7(7)-6(5) తేడాతో ఓటమి చెంది మ్యాచ్‌ను కోల్పోయాడు.

నాదల్ గెలుపు

వరల్డ్ నెంబర్ 2 స్పెయిన్ దిగ్గజం రఫెల్ నాదల్ తన ప్రత్యర్థి చెక్ రిపబ్లిక్‌కు చెందిన థామస్ బెర్డిక్‌పై అలవోకగా విజయం సాధించాడు. తొలి సెట్‌లో ప్రత్యర్థి కేమాత్రం అవకాశమివ్వకుండా తన సర్వీసులను దక్కించుకున్న నాదల్ ప్రత్యర్థి సర్వీస్‌లను బ్రేక్ చేసి 6-0తో గెలుచుకున్నాడు. రెండో సెట్లో కూడా అదే జోరును కొనసాగించి 6-1తో సెట్‌ను సొంతం చేసుకున్నాడు. మూడో సెట్లో పోరు టై బ్రేకర్‌వరకు సాగింది. చివరికి నాదల్ 7(7)- 6(4) తేడాతో సెట్‌ను, మ్యాచ్‌ను గెలుచుకున్నాడు. మరో రెండు ప్రీ క్వార్టర్స్‌లో స్పెయిన్‌కు చెందిన రాబర్టో బాటిస్టా అగట్ క్రొయేషియా ఆటగాడు మారిన్ సిలిక్‌ను 6(6)-7(8), 6-3, 6-2, 4-6, 6-4తో ఓడించాడు. ఇంకో మ్యాచ్‌లో అమెరికాకు చెందిన ఫ్రాన్సిస్ టియాఫో బల్గేరియా ఆటగాడు గ్రిగర్ డిమిత్రొవ్ మధ్య పోరు నువ్వా నేనా అన్నట్లు సాగింది. చివరికి టియాఫో 7-5, 7(8)-6(6), 6(1)- 7(7), 7-5 తేడాతో విజయం సాధించాడు. క్వార్టర్ ఫైనల్లో టియాఫో, రఫెల్ నాదల్‌ను ఢీకొననున్నాడు.



ఫెదరర్



షరపోవా, కెర్బర్ ఇంటికి

మహిళల ప్రీ క్వార్టర్స్‌లో అంజెలిక్ కెర్బర్ 6-0, 6-2 తేడాతో అమెరికాకు చెందిన డేనియల్లీ కోలిన్స్ చేతిలో పరాజయం పాలైంది. వింబుల్డన్ చాంపియన్‌గా నిలిచిన కెర్బర్ డబుల్ ఫాల్ట్ చేయడంతోపాటు, సర్వీస్ పాయింట్లు కూడా కోల్పోవడంతో కోలిన్స్‌కు తేలికగా లొంగిపోయినట్లైంది. గంటలోపే ముగిసిన ఈ మ్యాచ్‌లో కోలిన్స్ అద్భుతంగా ఆడుతూ కెర్బర్‌ను మట్టి కరిపించింది. కోలిన్స్ తొలిసారిగా ఆస్ట్రేలియన్ ఓపెన్లో మెయిన్ డ్రాకు ఎంపికైంది. గ్రాండ్ స్లామ్ పోటీల్లో ఆమెకి ఇది తొలి మ్యాచ్ విజయం. మ్యాచ్ అనంతరం కోలిన్స్ మాట్లాడుతూ.. నేను ఇప్పటివరకు గ్రాండ్‌స్లామ్‌లో మ్యాచ్‌ను గెలుపొందటం సాధ్యంకాలేదు. అది ఇప్పుడు జరిగింది. ఇటువంటి విజయాలు మరిన్ని సాధిస్తాను అని ఆత్మవిశ్వాసంతో తెలిపింది. క్వార్టర్ ఫైనల్లో కోలిన్స్ ఐదో సీడ్ స్లొవానె స్టీఫెన్స్ లేదా రష్యాకు చెందిన అనస్టాసియా పవ్లుచెన్‌కొవాతో తలపడనుంది. 2014 నుంచి గ్రాండ్‌స్లామ్ గెలుపుకోసం ఎదురుచూస్తున్న రష్యా బామ షరపోవా ఆశలపై ఆస్ట్రేలియన్ స్టార్ అష్లే బార్టీ నీళ్లు చల్లింది. 4-6, 6-1, 6-4 తేడాతో ఖంగుతినిపించింది. క్వార్టర్ ఫైనల్లో బార్టీ.. పెట్రా క్విటోవాను ఢీకొననుంది. ఐదుసార్లు మెజర్ టోర్నీ విజేత షరపోవా 2017లో డ్రగ్స్ వాడిందన్న ఆరోపణలతో నిషేధాన్ని ఎదుర్కొని మళ్లీ బరిలోకి దిగిన తర్వాత ఆమెకు ఎదురైన పెద్ద ఓటమి ఇది. మూడో రౌండ్లో డిఫెండింగ్ చాంపియన్ కరోలినా వోజ్నియాంకిని ఓడించిన షరపోవా మునపటి ఫామ్‌ను అందిపుచ్చుకున్నట్లే కన్పించింది. తొలి సెట్లో విజయ సాధించిన షరపోవా రెండో సెట్లో వరుసగా తొమ్మిది గేమ్‌లను కోల్పోయింది. మూడో సెట్లో కొంచెం ప్రతిఘటించినట్లు కన్పించినప్పటికి.. చివరికి 6-4తో సెట్‌ను కోల్పోయి మ్యాచ్‌ను ఓడింది. 22 ఏళ్ల బార్టీ ఈ టోర్నీలో 15వ సీడెడ్‌గా బరిలోకి దిగింది. గత ఏడాది జుహాయ్‌లో టైటిల్ విజయం అందుకున్న తర్వాత.. ఈ ఏడాదిలో ఆడిన 8 మ్యాచుల్లో ఏడింట్లో విజయం సాధించింది.



క్విటోవా

క్వార్టర్ ఫైనల్లో క్విటోవా

చెక్ రిపబ్లిక్‌కు చెందిన పెట్రా క్విటోవా 6-2, 6-1 తేడాతో అమెరికాకు చెందిన అమండా అనిసిమోవాను ఓడించి క్వార్టర్స్‌లోకి చేరింది. మరో పోటీలో రష్యా క్రీడాకారిణి అనస్టాసియా పెవ్లుచెన్‌కొవా 6(3)-7(7), 6-3, 6-3 తేడాతో యూఎస్ క్రీడాకారిణి స్లొవానే స్టీఫెన్స్‌ను ఓడించి క్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించింది.

ఖేలో ఇండియా గేమ్స్ చాంపియన్ మహారాష్ట్ర



పుణె: ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌లో ఆతిథ్య మహారాష్ట్ర అత్యధిక పతకాలతో ట్రోఫీని సొంతం చేసుకుంది. ఆదివారం ముగిసిన ఈ క్రీడల్లో మహారాష్ట్ర మొత్తం 228 పతకాలను గెలుచుకుంది. ఇందులో 85 స్వర్ణాలు, 62 రజతాలు, 81 కాంస్యాలున్నాయి. అట్టహాసంగా జరిపిన ముగింపు వేడుకల్లో పాల్గొన్న కేంద్ర మంత్రి ప్రకాశ్ జవదేకర్, మహారాష్ట్ర క్రీడల మంత్రి వినోద్ తావ్‌డే చేతుల మీదుగా ట్రోఫీని మహారాష్ట్ర క్రీడాకారులు, అధికారులు కలిసి అందుకున్నారు. ఈమేరకు క్రీడల నిర్వాహక కమిటీ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ సందర్భంగా జవదేకర్ ప్రసంగిస్తూ.. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఖేలో ఇండియా క్రీడల నేపథ్యంలో పేర్కొన్న మరో ఐదు నిమిషాలు క్రీడలకోసం అన్న వ్యాఖ్యను ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నాడు. ప్రముఖ సెలబ్రెటీలు, క్రీడాకారులు, క్రీడల అభివృద్ధికోసం తమ బాల్యంలోని స్మృతులను పదిమందికి తెలియజేయాలని పిలుపునిచ్చాడు. దేశవ్యాప్తంగా ప్రతీ పాఠశాలలో తప్పనిసరిగా గంటపాటు క్రీడల పీరియడ్‌ను నిర్వహించాలన్న నిబంధన తెచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నాడు. తావ్‌డే మాట్లాడుతూ..యువ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఐదు నిమిషాలు కాదు 50 నిమిషాలు కేటాయించాలన్నాడు. పతకాల పట్టికలో రెండో స్థానంలో హర్యానా 178 పతకాలతో(62 స్వర్ణాలు, 56 రజతాలు, 60 కాంస్యాలు) నిలిచింది. మూడో స్థానంలో ఢిల్లీ 136 పతకాలతో(48 స్వర్ణాలు, 37 రజతాలు, 51 కాంస్యాలు) నిలిచింది. చివరి రోజు ఆదివారం హర్యానా అండర్ 21 బాలికల జట్టు ఫైనల్లో జార్ఖండ్‌ను 3-0తో ఓడించి పసిడిని అందుకుంది. అర్చెరీలో హర్యానా 7 పతకాలతో టాప్‌లో నిలిచింది. ఇందులో 2 స్వర్ణాలు, 2 రజతాలు, 3 కాంస్యాలున్నాయి.

Printed & Published by **MOOTHA GOUTAM** on behalf of Andhra Prabha Publications Ltd., and Printed at Andhra Prabha Publications Ltd., Part no 75, Opp: Time Hospital, Ashok Nagar, Vijayawada - 520010.
Editor: Mootha Goutam, Responsible for News selection under PRB ACT. RNI Regd No. 3464/59.